ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 167, పేజీలు : 12 వెల : 6.50


**మంత్రులతో వచ్చి పవార్‌ను కలిసిన అజిత్** 9లో

**లోక్‌సభ ఎన్నికలకు ఎన్డీయేలోకి జెడిఎస్**



## బెంగళూరు.. ఢిల్లీలో మెగా 'రాజకీయ' షో

### ఇటు విపక్షాలు, అటు అధికారపక్షం 'బలప్రదర్శన'కు సిద్ధం

### విపక్ష శిబిరంలో 24, అధికార పక్ష శిబిరంలో 30 పార్టీలు!

**న్యూఢిల్లీ, జులై 16:** సార్వత్రిక ఎన్నికలకోసం అధికారవిపక్షాలు ఇప్పటినుంచే తమ రాజకీయ విన్యాసాలను ప్రారంభించాయి. ప్రధానిమోడీ నేతృత్వంలోని ఎన్డీయే మిత్రపక్షాలకూటమి భారీ వ్యూహానికి శ్రీకారం చుడుతుంటే ఇప్పటికే తొలివిడత సమావేశం ముగించి రెండో విడత సమావేశానికి సిద్ధం అవుతోంది 24 విపక్షాల కూటమి. ఎన్డీయేకు ప్రధాని మోడీ నేతృత్వం వహిస్తుంటే విపక్షాలకూటమి మొన్నటివరకూ బీహార్ సీఎం నితీష్‌కుమార్ సారథ్యం వహించారు. ఇటీవలి కాలంలో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ ప్రకంపనలు చోటుచేసుకోవడం ఎన్సీపీ నిట్టనిలువనా చీలి అజిత్‌పవార్ ఆధ్వర్యంలో 39 మంది ఎమ్మెల్యేలు షిండేబిజెపి ప్రభుత్వంలో కలిసి పదువులు పొందడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ చెక్కుచెదరని విపక్షం తమకు 24 ప్రధాన రాజకీయ పార్టీలు హాజరవుతున్నాయని ప్రకటించింది. ఢిల్లీ అధికారుల బదలీలు, నియామకాలపై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడు ≫2

# మరింత మెరుగైన 'షాదీ తోఫా'

### ● ప్రయోజనకరమైన మార్పులు చేస్తున్నట్లు ప్రకటించిన సిఎం జగన్ ● నూర్‌బాషా, పింజరి, లద్దాప్ వర్గాల వారికి ముస్లిం మైనార్టీలకిచ్చే ప్రయోజనం ● అర్హత పరిశీలించాకే మంజూరు



**విజయవాడ,జూలై 16,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో షాదీ తోఫాలో మరింత ప్రయోజనకర్గ మార్పులను ప్రభుత్వం తీసుకుని వచ్చింది. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా కల్యాణ మస్తు షాదీతోఫాలను అందిస్తోంది.వీటి ద్వారా అన్ని వర్గాలకు పూర్తి స్థాయి ఉపయోగం కల్పించే దిశలో సిఎం జగన్ చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా ఆయన షాదీ తోఫా ద్వారా లబ్దిని ముస్లిం మైనార్టీల పరంగా మరింత ప్రయోజనకరంగా సిఎం జగన్ మార్పు చేసారు. రాష్ట్రంలోని ముస్లిములకు ఎపిప్రభుత్వం షాదీతోఫా కింద రూ.లక్షను అందజేస్తోంది. అయితే మైనార్టీల్లోనే ఇస్లాం మతాను సారంగా వ్యవహరించే నూర్‌బాషాలకు మాత్రం ఇది వర్తించడం లేదు. వీరు బిసి-బి కేటగిరి కింద పరిగణించబడుతున్నారు. అందువలన ఈ వర్గానికి చెందిన వారికి షాదీ తోఫా కింద రూ.50వేలు మాత్రమే వస్తున్నాయి.ఈ క్రమంలో, పింజరి, లద్దాప్ వర్గాల విషయంలోను ఇదే పరిస్థితి ఉంది. రాష్ట్రంలోని నూరబాషా, పింజరి, లద్దాప్ వర్గాల వారు సిఎం జగన్‌ను కలిసి తమకు షాదీతోఫా మొత్తం రూ.లక్ష వర్తింప చేయాలని అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో వారికి కుడా షాదీ తోఫా మొత్తం రూ.లక్షగా ఇస్తామని సిఎం జగన్ వారికి వాగ్దానం చేసారు. అన్నట్లుగా ఆయన వాగ్దానం నిలపుకున్నారు. ఈ వర్గాల వారికి షాదీతోఫా మొత్తాన్ని రూ.లక్షకు వర్తింపచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. షాదీ తోఫా విషయంలోనేగాక ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాల్లోను ఈ వర్గాల వారిని ముస్లింలుగా పరిగణించి లబ్దిని చేకూరే విధంగా చూడాలని సిఎం ఆదేశాల మేరకు జారీ చేసిన ఆదేశాల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. సిఎం జగన్ తాజాగా జారీ చేసిన ఉత్తర్వులతో పాటు షాదీ తోఫా కల్యాణ్‌మస్తుకు సంబంధించిన కీలకమైన కనీస విద్యార్హతను అమలు చేయాలన్నారు.ఈ పథ కాల ద్వారా నూతన వధువులకు అందించే ప్రభుత్వ చేయూతకు 10వ తరగతిని అర్హత తప్పని సరి చేసామన్న విషయాన్ని గుర్తించాల న్నారు. అర్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల విషయంలో తగిన పరిశీలన అవసరమన్నారు.చదువుల్లో మన ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపట్టిన కార్యక్రమాలు విప్లవాత్మక సంస్కరణలుగా అమలవుతున్నాయన్నారు.ఎస్సీ.ఎస్టీ,బీసీ,మైనార్టీ, దివ్యాంగులకు, భవననిర్మాణ కార్మిక కుటుంబాలకు చెందిన యువతకు వైఎస్సార్ కల్యాణమస్తు, ముస్లిము మైనార్టీ కుటుంబాలకు షాదీ తోఫాకింద పెళ్లికానుకను అందిస్తున్నామన్నారు.ఈ వర్గాలకు చెందిన ఆడపిల్లలకు ఈ కానుక లభిస్తుందన్నారు.గత ప్రభుత్వంతో పోల్చితే తమ ప్రభుత్వం రెట్టింపు మొత్తాలను వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ తోఫా కార్యక్రమాల కింద అందించిందన్నారు,గత ప్రభుత్వంలో అరకొరగా సాయం అందించే వారన్నారు.అది సకాలంలో అందరికి అందని పరిస్థితి ఉండేదన్నారు. సాయం కోసం కార్యాలయాల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగాల్సిన దైన్య పరిశ్రమలున్నాయన్నారు. అర్హులైన లబ్దిదారులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికి నెలల తరబడి జాప్యం చేసి 2018 అక్టోబరు నుంచి పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిన దుస్థితి ఉందన్నారు. 2018-19లో 17,709 లబ్దిదారులకు రూ.68. 68 కోట్ల వివాహ ప్రోత్సహకాలను చెల్లించకుండా ఎగొట్టారన్నారు.తమ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా అవినీతిలేకుండా పారదర్శకంగావైఎస్సార్ కల్యాణమస్తు,వైఎస్సార్ తోఫా ద్వారా సహాయం అందిసా _మన్నారు.వధువరులు ఖచ్చితంగా 10వ తరగతి కనీస ఉత్తీర్ణతను పెట్టామన్నారు. వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ తోఫాకార్యక్రమానికి చదువుకు లింక్.పెట్టడం వెనుక ≫2



నిరసన తెలుపుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్, నాయకులు

## ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

### కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్

**వెంకటగిరి, జులై 16, ప్రభాతవార్త:** నిత్యవసర సరుకుల ధరలు తగ్గించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్లు మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ తెలిపారు. నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని పోలేరమ్మ గుడి వద్ద నుండి ఆర్టీసీ బస్టాండు వరకు చింతా మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేసి నిరసన తెలిపారు. అన్ని రకాల కూరగాయలు, బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నట్లు ఆందోళన చెందారు. వెంకటగిరి - తిరుపతి మార్గం మధ్యలో రాజధాని పెడతారని వీర బ్రహ్మంగారు ఎప్పుడో చెప్పారని తెలిపారు. రాష్ట్రానికి రాజధాని అమరావతి, విశాఖపట్నం అవసరం లేదని, తిరుపతి, వెంకటగిరి మధ్యలో లక్ష ఎకరాల పైన ప్రభుత్వ భూములు ఉన్నాయని, ఇక్కడ పెట్టొచ్చు అని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విదేశాలకు తిరగడమే ఆయనకు పని అయిందని, దేశంలో ఏం జరుగుతుందో పట్టించుకోవడంలేదన్నారు.

వైఎస్సార్సీ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాల పేరుతో 5000 రూపాయలు ఇచ్చి ధరలు పెంచి అంతకుమించి వసూలు చేస్తున్నట్లు తెలిపారు. మన్నవరం వద్ద బిహెచ్ఎల్ ఫ్యాక్టరీ, దుగరాజపట్నం ఓడరేవు పనులను టిడిపి, వైఎస్సార్సీ ప్రభుత్వాలు నిలిపివేసినట్లు విమర్శించారు. కిలో 30 రూపాయలకు టమోటాలనుకేంద్ర ప్రభుత్వం పంపిణీ చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని తెలిపారు. వైఎస్సార్సీ ప్రభుత్వం 2024లో జరిగే ఎన్నికల్లో చిత్తుగా ఓడుతుందనితెలిపారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ఏమి వరగబెట్టలేదన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు కూడా తగ్గించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూఅన్ని రంగాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్లు తెలిపారు. నిరసన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇక అయిదారు నెలల్లో ఎన్నికలు

### 23 నుంచి ప్రాంతాల వారీగా ముఖ్యనేతలతో సమావేశాలు

### అన్ని స్థాయిల్లోని కమిటీలు పటిష్టం కావాలి : రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి



**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికలకు మరో అయిదారు నెలలు మాత్రమే గడువు ఉందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంద్రేశ్వరి సంచలన వ్యాఖ్యలు చేసారు.దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంపై పూర్తి విశ్వాసం వ్యక్తమవుతుందన్నారు. ప్రపంచ దేశాలను ఆయనను విశ్వగురుస్థానంఇచ్చి గౌరవిస్తోందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి సరిగ్గా లేదన్నారు.ఒక ఉపాధ్యాయుడిని రాజకీయ కారణాలతో పట్టపగలు చంపేయడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి ఇంటి వద్దనే బాలికపై అత్యాచారం జరిగిన న్యాయం జరగని పరిస్థితి ఉందన్నారు.దిశ యాప్ నొక్కితే పోలీసులు వచ్చిన బాలికలను,యువతులను రక్షిస్తారని సిఎం జగన్ చెబుతున్నారన్నారు. అదేక్కడ జరుగుతుందన్నారు. విజయవాడలో భారతీయ జనతాపార్టీ పదాదికారుల సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా దగ్గుపాటి పురంద్రేశ్వరి మాట్లాడుతూ బిజెపిని క్షేత్ర స్థాయి నుంచి పటిష్టం చేసుకోవాలన్నారు.ఈ దృష్టా అన్ని స్థాయిల కమిటీలను పదాధికారులు బలీయం చేయాల్సి వుందన్నారు. ఆ దిశలో చర్యలు, కార్యచరణ ఉండాలన్నారు. ఈ సందర్భంలో ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్నాయన్నారు. ఆరు నెలల్లోపే ఇవి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈలోగా పార్టీని బలీయం చేయాలన్నారు.

ఈ ఎన్నికలను తట్టుకునే దిశలో మనం పార్టీని బలో పేతంగా చేసుకునే దిశగా కసరత్తు చేయాలన్నారు.ఈ విషయంలో అధినాయ కత్వం మనకు కీలకాదేశాలు జారీచేసిందన్నారు.పార్టీని శక్తివంతం చేసుకోవడంతో పాటుగా, అన్ని స్థాయిల్లోని కమిటీలు పటిష్టంగా ఉండాలన్నారు. రాజకీయంగా మనం వేసే అడుగుల పైన మనం ఆలోచన చేయాల్సి వుందన్నారు. పొత్తులతో ఎన్నికల్లో పోటీ చేస్తామా? ఒంటిరిగా వెళ్తామా? అనేది పార్టీని పటిష్టం చేయ డాన్ని బట్టి ఉందన్నారు. ఎపిలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా మారిందన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు ఏమవుతున్నాయో అన్న విషయానికి జవాబురాదన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వం ఉందన్నారు.తమ పార్టీ ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిలదీస్తుందన్నారు.దేశంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రభంజనాన్ని ఎవ్వరు తట్టుకోలేదన్నారు.అంతర్జాతీయంగా మోడీ విధానాలకు మద్దతు లభిస్తుందన్నారు.ఆయనను శక్తివంతమైన నేతగా ప్రపంచం గుర్తించిందన్నారు.ఆస్ట్రేలియా ప్రధానిమోడీని బాస్ అన్నారన్నారు. పపువా న్యూగినియా ప్రధాని మన ప్రధాని కాళ్లకు మొక్కారన్నారు. ఒకప్పుడు మా దేశమే రావదన్న అమెరికా ఇప్పుడు నరేంద్రమోడీకి రెడ్ కార్పెట్ పరిచిందన్నారు.

## అన్ని అసెంబ్లీ సీట్లు వైఎస్సార్సీవే

### -సజ్జల రామకృష్ణా రెడ్డి



**విజయవాడ,జూలై16,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ అన్ని అసెంబ్లీ సీట్లు గెలుచుకునే పరిస్థితి స్పష్టంగా ఉందని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ప్రజలను మనపై పెట్టుకునే విశ్వాసానికి అనుగుణంగా ప్రతి నియోజకవర్గంలో నాయకులు,కార్యకర్తలు సంఘటితంగా పరిశ్రమించాలన్నారు. ఆదివారం వైకాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు ,పార్టీ పరిశీలకులతో ఈ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నారు. ఓటర్ల జాబితా సవరణలో పార్టీ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవ హరించాలన్నారు. దొంగఓట్ల తొలిగింపు, అర్హులైన వారిని ఓటర్లుగా చేర్చే విషయంలో చురుకుగా ఉండాలన్నారు. అసైన్డ్ భూములు,చుక్కల భూముల విషయంలో ప్రభుత్వం తీసుకున్న మేలు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలన్నారు.

9 నెలల్లో ఎన్నికలు రాబోతున్న తరుణంలో పార్టీకి ప్రతిరోజు కీలకమే అన్నారు. పార్టీ పరిశీలకులు, ఎంఎల్ఏలకు,కోఆర్డినేటర్లకు సంధానకర్తలుగా క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. వలంటీర్లను డీఫేమ్ చేయాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. వలంటీర్లపై ప్రతి పక్షాలు చేస్తున్న విద్వేష, విషపూరిత ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. విపక్షాల నాయకుల రెచ్చ గొట్టే ప్రసంగాల విషయంలో సమన్వయంతో వ్యవహరించాలన్నారు .వలంటీరు వ్యవస్థను అవమాన పరుస్తూ పవన్ కల్యాణ్ మాట్లాడుతున్నారన్నారు.



ఆదివారం వలేటివారిపాలెం యువగళం పాదయాత్రలో మాట్లాడుతున్న నారా లోకేష్

## వచ్చే ఎన్నికల్లో టిడిపికి అధికారం ఖాయం

### అధికారం రాగానే అన్ని వర్గాల ప్రజలకు మేలు

### వలేటివారిపాలెం యువగళం పాదయాత్రలో లోకేష్ ఉద్ఘాటన

**నెల్లూరు (వలేటివారిపాలెం)జూలై 16, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అధికారం ఖాయమని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ అన్నారు. అధికారం రాగానే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తామని ఆయన ఉద్ఘాటించారు. ఆదివారం వలేటివారిపాలెం బస్టాండు సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. కందుకూరు ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ వ్యతిరేక మోసపూరిత విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. సభకు హాజరైన జనసముదాయాన్ని ప్రశంసిస్తూ కందుకూరు కధం తొక్కిందన్నారు. రాజుల రాజధాని స్కందపురి,జనార్ధన స్వామి దేవాలయం, మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహం స్వామి గల పుణ్యభూమిలో పాదయాత్ర చేయడం తన అదృష్టంగా చెప్పుకొచ్చారు.

జగన్ పిటింగ్, కటింగ్ మాస్టర్ అన్నారు.జగన్‌కి ఒక బటన్‌నొక్కి నామమాత్రంగా సంక్షేమ పథకాల నిమిత్తం బ్యాంకు ఖాతాలకు ≫2

## 35 మందికి డిఆర్ఎం పదోన్నతులు

### మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాలదే ఆధిక్యం

**గుంతకల్లు రైల్వే, జులై 16 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖలో దేశవ్యాప్తంగా హైమర్, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ హోదాల్లో పని చేస్తున్న 35 మంది అధికారులకు అత్యంత కీలకమైన డివిజనల్ రైల్వే మేనేజర్ పదోన్నతులు వరించాయి. భారతీయ రైల్వేలోని వివిధ విభాగాల వారీగా పరిశీలిస్తే రైల్వే శాఖలో అత్యంత కీలకమైన మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన అధికారులే అధిక సంఖ్యలో డిఆర్ఎం పదోన్నతులను పొందారు. రైల్వే బోర్డుకు చెందిన అభిజ్ఞ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు..



ఐఆర్ఎస్ఈ (సివిల్ ఇంజినీరింగ్) క్యాడర్ విభాగానికి చెందిన.. భర్దేష్‌కుమార్ జైన్‌కు దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని సికింద్రాబాద్ డిఆర్ఎంగాను, సదరన్ రైల్వే చెన్నై డిఆర్ఎంగా ఈర్య భూక్యా విశ్వనాథ్‌ను, ఈశాన్య రైల్వే వారణాసి డీఆర్ఎంగా వినిత్‌కుమార్ శ్రీవాత్సవను, నార్దన్ రైల్వే ఫిరోజ్ పూర్ డిఆర్ఎంగా సంజయ్ సాహును, ఈస్ట్రన్ రైల్వే హౌరా డీఆర్ఎంగా సంజీవ్ కుమార్‌ను, తూర్పు మధ్య రైల్వే దాణాపూర్ డిఆర్ఎంగా జయంత్‌కుమార్ చౌదరిని, సదరన్ రైల్వే పాల్ఘట్ డిఆర్ఎంగా అరుణ్‌కుమార్‌చతుర్వేదిని, తూర్పు మధ్య రైల్వే సోన్ పూర్ డిఆర్ఎంగా వివేక్ భూషన్ సూధ్‌ను, పశ్చిమ రైల్వే రాజ్ కోట్ డిఆర్ఎంగా అశ్వని కుమార్‌తో కలిసి మొత్తం 09 మందిని డిఆర్ఎం లుగా పదోన్నతులు పొందారు. ఐఆర్ఎస్ఎంఈ (మెకానికల్ ఇంజినీరింగ్) క్యాడర్‌ను సంబంధించి తూర్పు తీర రైల్వే విశాఖపట్నం డిఆర్ఎంగా సౌరభ్ ప్రసాద్‌ను, నైరుతీ రైల్వే బెంగుళూరు డిఆర్ఎంగా యగేష్ మోహన్‌ను, తూర్పు మధ్య రైల్వే సమస్తీపూర్ డిఆర్ఎంగా వినయ్ శ్రీవాత్సవను, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్ఎంగా మనీష్ అగర్వాల్‌ను, నార్దన్ రైల్వే లకో ్న డిఆర్ఎంగా మనీష్ తప్లియాల్‌ను, పశ్చిమ మధ్య రైల్వే భోపాల్ డిఆర్ఎంగా దెవాశీష్ త్రిపాఠిని, ఆగ్నేయ రైల్వే ఆద్రా డార్ఎంగా సుమిత్ నరులను, రాంచి డిఆర్ఎంగా రాజేష్ మాలిక్‌ను, వాయువ్య రైల్వే జైపూర్ డిఆర్ఎంగా వకాస్ పూర్వార్‌లతో కలిసి మొత్తం మరో 09 మందికి డిఆర్ఎం పోస్టులకు ఎంపిక అయ్యారు.

ఐఆర్‌టిఎస్ క్యాడర్‌లో.. సెంట్రల్ రైల్వే భుసావల్ డార్ఎంగా ఇటీ పాండేను, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డార్ఎంగా నరేంద్ర ఆనందరావు పాటిల్‌ను, వాయువ్య రైల్వే బికనీర్ డిఆర్ఎంగా ఆశిష్‌కుమార్‌ను, తూర్పు తీర రైల్వే ఖుర్దారోడ్డుకి డిఆర్ఎంగా హెచ్ఎస్ బజ్వాను, పశ్చిమ రైల్వే భావ నగర్ డిఆర్ఎంగా అనుమణి త్రిపాఠిని, సదరన్ రైల్వే మధురై డిఆర్ఎంగా శరద్ శ్రీవాత్సవాలతో కలిసి మత్తం 06 మందికి డిఆర్ఎం పదోన్నతులు వరించాయి. ఐఆర్ఎస్ఇఇ (రైల్వే ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్) విభాగంలో.. నార్దన్ రైల్వే మురాదాబాద్ డిఆర్ఎంగా రాజ్‌కుమార్ సింగ్‌ను, డిల్లీడిఆర్ఎంగా సుఖ్వీందర్ సింగ్‌ను, ఈస్ట్రన్ రైల్వే అసన్ సోల్ డిఆర్ఎంగా చెట్నానంద్ సింగ్‌ను, ఉత్తర సరిహద్దు రైల్వే కతిహార్ డిఆర్ఎంగా సురేంద్రకుమార్‌లు డిఆర్ఎంలుగా ఎంపికయ్యారు. ఐఆర్ఎస్ఎస్ఈ (సిగ్నల్ఇంజినీరింగ్) క్యాడర్‌లో.. ఉత్తర మధ్య రైల్వే ఆగ్రా డిఆర్ఎంగా ≫2

## అమెరికాలో భారీ భూకంపం 9లో



ఆదివారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన కెనడా డిప్యూటీ ప్రధాని క్రిస్టియా ఫ్రీలాండ్

# తెలంగాణలో అడుగంటుతున్న జలాశయాలు!

## ఎగువన అక్రమ ప్రాజెక్టులతో నీటి ఎద్దడి

**హైదరాబాద్ జులై 16 ప్రభాతవార్త:** ఎగువన ఉన్న కర్నాటక మహారాష్ట్రా కృష్ణా,తుంగభద్ర,గోదావరి వాటి ఉపనదులపై అక్రమంగా ప్రాజెక్టుల నిర్మాణం చేయడంతో తెలంగాణ ప్రాజెక్టులకు నీటి ఎద్దడి ఏర్పడింది. ఎగువ ఉన్న మంచినీటి అవసరాలపేరుతో ప్రాజెక్టులు కడుతూ దొంగచాటుగా సాగునీటికి ఉపయోగిస్తుండటంతో ఈ పరిస్థితి ఏర్పడుతుంది. గోదావరి నదిపై గైక్వాడ్ ప్రాజెక్టు తరువాత ఎస్సారెస్పీ వరకు గతంలో ప్రాజెక్టులు వుండేవి కావు. గత ఇరువై ఏళ్లలో బాబ్లీ వరకు అనేక అక్రమ ప్రాజెక్టులు కట్టడంతో ఎస్సారెస్పీ ఎడి తాంబాలంగా మారింది. కృష్ణా నదిపై తుంగభద్రపై అక్రమ ప్రాజెక్టులు కట్టడంతో 2015లో అత్యంత తక్కువ వరద శ్రీశైలంలోకి వచ్చింది. 73.75 టిఎంసిల నీరు మాత్రమే 2015 నీటి సంవత్సరం శ్రీశైలంకు వచ్చిన నీరు. ఇపుడు ఋతుపవనాలు ముఖంచాటేయడంతో కృష్ణా, గోదావరి నదుల పరిధిలోని ప్రాజెక్టులు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. నైరుతి రుతుపవనాలు 14 రోజుల ఆలస్యంగా ప్రవేశించాయి. జూన్ 1నుంచి జులై 16 వరకు సాధారణ వర్షపాతం 237.5 కాగా వస్తువానికి 193.3 వర్షపాతం నమోదైంది.19శాతం తక్కువవర్షపాతం. గత సంవత్సరం ఇదే కాలం నాటికి 531 ఎం. ఎం వర్షపాతం నమోదైంది. గత ఏడాదితో పోల్చితే 64శాతం తక్కువ వర్షం కురిసింది. 21 జిల్లాలో సాధారణ సగటు వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. తెలంగాణలో 612 మండలాలు వుండగా 324మండలాలలో వర్షాభావ పరిస్థితి నెలకొంది. వరంగల్, భద్రాది, కొత్తగూడెం, ఆదిలాబాద్, నల్లగొండ, మేడ్చల్‌మల్కాజిగిరి, జగిత్యాల, జయశంకర్ ములుగు,యాదాద్రి, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, నాగర్‌కర్నూల్, హైదరాబాద్, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, సూర్యపేట,మహబూబాబాద్, వనపర్తి, హనుమకొండ, కరీంనగర్ ఖమ్మం జిల్లాలో లోటు వర్షపాతం నమోదైంది. ఇది ప్రధాన నదులు వాగులపై ప్రభావం చూపుతున్నది. ఎస్సారెస్పీకి ఆదివారం ఎగువ నుంచి 17496 క్యూసెక్కుల వరదనీరు వస్తున్నది. జులై రెండోవారం వరకు గోదావరి లో నీటి జాడలే కనపడలేదు. కష్టానికి ఆ మాత్రం కూడా నీటి వరద రావడంలేదు. ఇప్పటి వరకు కృష్ణానదికి వచ్చిన నీటి ప్రవాహాలను పరిగణలోకి తీసుకుంటే 2002, 2003, 2014 సంవత్సరాల నాటి దుర్భిక్ష పరిస్థితులు ఎదురవుతాయా అనే భయాందోళన వ్యక్తం అవుతోంది. కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు జీవనాధారం కృష్ణానది. నైరుతి ఋతుపవనాల సీజన్ ఆరంభమై నేటికి 48 రోజులులైంది. ఎగువన ఉన్న ఆల్మట్టికి కొద్దిపాటి వరద వచ్చింది.జులై పదివరకు క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి నీటి ప్రవాహాలు ఆల్మట్టి జలాశయంలోకి రాలేదు. 2014 జులై రెండో వారం వరకు ఆల్మట్టిలో 0.23 టిఎంసి నీరుమాత్రమే వచ్చిచేరింది. తరువాత 15రోజులకు ఆ సంవత్సరం 120 టిఎంసిల నీరు రావడంతో ఆగస్టులో దిగువకు నీరు విడుదలచేశారు. 2015 వర్షాకాలం నుంచి వరుస సంవత్సరాలలో ఆల్మట్టికి జులై రెండో వారం వరకు సగటున 27 టి ఎం సిల నీరు ఆల్మట్టి క్యాచ్‌మెంట్ ద్వారా నీరు వచ్చిచేరడం జరిగేది. కానీ ఈ ఏడు ఆ పరిస్థితి కనపడటంలేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కృష్ణా నది అత్యంత జీవనాధారమైది. శ్రీశైలం, నాగార్జున సాగర్ వంటి బహుళార్థక సాధక ప్రాజెక్టులతో పాటు నెట్టంపాడు, భీమా, కల్వకుర్తి, తెలుగుగంగా , గాలేరు-నగరి, హంద్రీ-నీవా తదితర ప్రాజెక్టుల పరిధిలో సాగునీరు తాగునీరు వసతి కల్పించడంలో కీలకమైనవి. శ్రీశైలం జూరాల నుంచి నెట్టంపాడు, భీమా, కల్వకుర్తి, తెలుగుగంగా, గాలేరు-నగరి, హంద్రీ-నీవా తదితర ప్రాజెక్టుల నీరు వచ్చిచేరుతుంది. బచావత్ ట్రైబ్యునల్ ప్రకారం 811 టిఎంసిలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు కేటాయించారు. ఇందులో 450 టిఎంసిల నీరు కర్నాటక ప్రాజెక్టులనుంచి రావాలి. తెలుగు రాష్ట్రాలలో కృష్ణానదిపై ఉన్న మొదటి ప్రాజెక్టు జూరాల ప్రాజెక్టుకు గత ఏడాది 40గేట్లు ఇదే సమయానికి వరద రావడంతో ఎత్తినారు. దీని సామర్థ్యం చాలా తక్కువ దిగువన ఉండే శ్రీశైలం 215 టిఎంసిల సామర్థ్యం కలిగి ఉంటది. దీనిలోకి 100 టిఎంసిలు వస్తే జలవిద్యుత్ ఉత్పత్తి చేస్తూ సాగునీటి అవసరాలు తీర్చుతూ నాగార్జున సాగర్ ఆయకట్టు రైతులకు భరోసా కలిగించే అవకాశం వుంటుంది. శ్రీశైలంకు గత 48రోజుల నుంచి 1.3 టి ఎంసి నీరు మాత్రమే వచ్చింది.శ్రీశైలంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైనా ఆల్మట్టిలో ఎంతో కొంత ప్రవాహం వుండేది. ఇపుడు నీరు అక్కడకు కూడా రాకపోవడంతో ఆందోళన తీవ్రమవుతున్నది.

# మరింత మెరుగైన 'షాదీ తోఫా'

ఉద్దేశం ప్రతి కుటుంబ భవిష్యత్తులో విద్యాపరంగా అభ్యున్నతిని సాధించడం అన్నారు.ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అన్నారు.తన ఆడబిడ్డలకు అందిస్తున్న ఈ సహకారం ఎంతో సంతృప్తికరంగా ఉందన్నారు.వివాహం నాటికి వధువు 18 ఏళ్ళు, వరుడు 21 ఏళ్ళ వయస్సు కల్గితంగా ఉండాలన్నారు.. వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ఎస్సీలకు రూ.లక్ష,ఎస్టీ వర్గానికి చెందిన కులాంతర వివాహం చేసుకుంటే 1.20లక్షలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ.లక్ష,ఈ వర్గాల్లో కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు అందిస్తున్నామన్నారు. బీసీకులాలకు చెందిన లబ్ధిదారులకు రూ.75వేలు, కులాంతర వివాహం చేసుకుంటే రూ.లక్ష,మైనార్టీలకు చెందిన లబ్ధిదారులకు రూ.లక్ష, విభిన్న ప్రతిభావంతుల లబ్ధిదారులకు రూ.1.50లక్షలు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు రూ.40వేలు అందిస్తున్నామన్నారు.పేదల ఇంట్లో పెళ్ళికూడా ఆనందాల అనుభూతులను మిగిల్చే విధంగా తమ ప్రభుత్వం సాయం అందిస్తోందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ, విద్యారంగంలో జగనన్న ప్రభుత్వం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.జగనన్న అమ్మఒడి కార్యక్రమం ద్వారా ఒకటి నుండి ఇంటర్ పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ.15,000లు అందిస్తున్నామన్నారు.ప్రాథమిక విద్యా స్థాయి నుండే ఇంగ్లీషు మీడియం విద్యను అందుబాటులోకి తెచ్చామన్నారు.ఈ సిలబస్ సీబీఎస్ఈ సిలబస్‌తో అనుసంధానం చేసామన్నారు. ప్రతి ఏటా 8వ తరగతి విద్యార్థులు,టీచర్లకు ఉచితంగా ట్యాబ్‌లు అందించామన్నారు.దీని వలన వారిలో బైజూస్ సిలబస్ ద్వారా విద్యాప్రమాణాలు పెరిగిందన్నారు.నాడు-నేడు ద్వారా ఇప్పటికే అభివృద్ధి చేసిన 15,715 స్కూళ్లకుగాను,5800 పాఠశాలల్లోని 6వ తరగతి విద్యార్థులకు ప్రతి క్లాస్‌రూమ్‌లో ఉండేలా 30,213 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్, 10,038 ఫౌండేషన్,ఫౌండేషన్ ప్లస్ స్కూళ్లలో స్మార్ట్ టీవీలు డిజిటల్ విద్య దిశగా అడుగులు వడుతున్నాయన్నారు.3వ తరగతినుంచి పాఠ్యాంశాల వారిగా టీచర్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తున్నామన్నారు. మన బడి నాడు,నేడు కింద 12 రకాల మౌలిక వసతుల కల్పనతో పాఠశాలలు రూపురేఖలు సమూలరీతిలో మార్పు తీసుకుని వచ్చినట్లు తెలిపారు.జగనన్న గోరుముద్ద కార్యక్రమం కింద జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో ప్రతి రోజు మెనూ మార్చి రుచికరమైన ఆరోగ్యకరమైన,మెరుగైన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామన్నారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమం కింద పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే అందిస్తున్నామన్నారు.జగనన్న వసతి దీవెన కార్యక్రమం ద్వారా భోజన, వసతి ఖర్చుల కోసం ఏటా రూ.20,000వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు.'స్వేచ్ఛ' కార్యక్రమం కింద 7వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థినీలకు ఉచితంగా శానిటరీ నాప్కిన్‌లు అందిస్తున్నట్లు తెలిపారు.జగనన్న విద్యాకానుక కింద స్కూళ్లు తెరిచిన తొలిరోజే 9 వస్తువులతో కూడిన జగనన్న విద్యాకానుక కిట్‌ను అందజేస్తున్నామన్నారు. పేదవిద్యార్థులకు సైతం విదేశాలో్ల నాణ్యమైన విద్యను అభ్యసించే వీలు కల్పిస్తూ వరల్డ్ క్యూఎస్ ర్యాంకింగ్ టైమ్స్ ర్యాంకులను అనుసరించి ఇంజినీరింగ్,మెడిసిన్ లా,జర్నలిజం మొదలైన 21 ఫ్యాకల్టీలకు సంబంధించి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.ఆయా ఫ్యాకల్టీల్లో టాప్-50 ర్యాంకులు సాధించిన కళాశాలల్లో ప్రవేశం పొందిన ఎస్సీ.ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులకు రూ.1.25కోట్లు వరకు,ఇతర విద్యార్థులకు రూ.కోటి వరకు పూర్తి ఫీజు రీఎంబర్సుమెంట్ కల్పిస్తున్నామన్నారు.ప్రతి పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.



దక్షిణ కొరియాలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టిన దృశ్యం

# అధికారం ఖాయం

నగదు బదిలీచేసి మరొక బటన్ విద్యుత్,ఆర్టీసీ,ఇంటిపన్ను,చెత్తపన్ను,పెట్రోలు,డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు, కూరగాయల ధరలు అధికంగా పెంచడం ద్వారా జనం సొమ్ము దోచుకుంటున్నారని ఆరోపించారు. అదేవిధంగా అన్నకాంటీన్ పండుగల కిట్స్ చంద్రన్న భీమా,ఫీజు రియింబర్స్‌మెంటు, 6లక్షల మందికి సామాజిక పించన్లు తోపాటు 100రకాల సంక్షేమ పథకాలను కట్‌చేసిన ఘనుడన్నారు.మహిళలకు 45ఏళ్లకే పించను ఇస్తామని మోసం చేశారన్నారు. పైగా అభయ హస్తం ద్వారా మహిళలు దాచుకున్న రూ.2500కోట్లు స్వాహా చేసారని తెలిపారు. ఇప్పటికే 2వేల కి.మీ పాదయాత్రద్వారా ప్రజల కష్టాలు తెలుసుకున్నానన్నారు. రానున్న కాలంలో తాము అధికారంలోకి రాగానే 18ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500లు చెల్లిస్తామని,తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునె ప్రతి చిన్నారికి ఏడాదికి 15వేలు, ఏడాదికి ఉచితంగా మూడు వంటగ్యాస్ సిలెండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని తెలిపారు.ఏటా జాబ్ క్యాలెండర ద్వారా పెండింగు ఉద్యోగులు భర్తీచేస్తామన్నారు. 5ఏళ్లలో 20లక్షలు ఉద్యోగాలు ఇస్తామన్నారు.రైతులకక ఏటా రూ.20వేలు ఇస్తామన్నారు.పోలీసులకు, ఉద్యోగులుకు రావల్సిన బకాయిలు చెల్లిస్తామన్నారు. దళితుల, బిసిలు, మైనారిటీలను ఆదుకుంటామన్నారు. ఉమ్మడి ప్రకాశంలో తమ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేని లాక్కొన్నట్లు ఆరోపించారు. ఆయనతోకలిసి 9ఎమ్మెల్యేలు ఉండి ప్రకాశం జిల్లాకు ఏంచేసారని ప్రశ్నించారు. కందుకూరును టిడిపి హయాంలోనే అభివృద్ధిచేసినట్లు తెలిపారు.అన్ని అభివృద్ధిపనులు చేసిన ప్రజలు మాత్రం పాలిచ్చే ఆవును కాదని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు.దీంతో అభివృద్ధి అడ్రస్ లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోగా రాగానే కందుకూరును ప్రకాశం జిల్లాలో కలుపుతామన్నారు. కందుకూరును మోడల్ టౌన్‌గా రూపొందిస్తామన్నారు. పేపరుపరిశ్రమ, రామాయపట్నం, పనులు పూర్తిచేస్తామన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభంలో ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 30ఏళ్లగా ఇక్కడి ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని గెలిపిస్తున్నారని ఆయనచేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు. కందుకూరు టౌన్‌లో కనీస డ్రైనేజి, సీసీ రోడ్లు తదితర వసతులు సైతం నోచుకోలేద న్నారు. ఈ సారైనా ప్రజలు ఆలోచించి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దివి శివరామ్, దివి సౌబాగ్యమ్మ, ఇంటూరి రాజేష్, కంచర్ల శ్రీకాంత్, కోటపాటి జనార్ధనరావు, ఎం.ఎం కొండయ్య,దామచర్ల జనార్ధన్, నూకసాని బాలాజి,మాలకొండ దేవస్ధానం మాజీ ఛైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి,మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం, టిడిపి సీనియర్ నేతలు తాటికొండ వెంకటరమణయ్య, గట్టమనేని చెంచునాయుడు, కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్, చెరువుపల్లి సాంబయ్య, తదితరులు ఉన్నారు.

# రైతుల పేరుతో రాజకీయమా? తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్

**హైదరాబాద్ జులై 16 ప్రభాతవార్త :** రైతు వేదికలపై రాజకీయాలు చేసేందుకు సిద్ధమైన బిఆర్ఎస్ సర్కార్‌ను నిలదీయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రుణమాఫీ అమలు కాలేదని, ధాన్యం అమ్మిన డబ్బుల బకాయిలు చెల్లించలేదని ఆయన ఆరోపించారు. పోడు భూముల పట్టాల వంటి రైతు సమస్యలు పరిష్కరించుడో....! బిఆర్ఎస్ బొందపెట్టుడో తేల్చుకొందాం...అంటూ ఆయన రైతులకు ఆదివారంనాడు బహిరంగ లేఖ రాశారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులు ఎక్కడికక్కడ ప్రశ్నించాలని, రాబోయే ఎన్నికకలలో గద్దె దింపాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు ఈ మేరకు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాస్తూ రుణమాఫీ, కెసిఆర్ రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాల కార్యాచరణకు పిలుపునిచ్చారు.

| SINGAM KUIL BLUE SUNDAY DrawDate on:16/07/23 | | ROSA DEAR SILVER SUNDAY DrawDate on:16/07/23 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:195 | DAY - KUIL SERIES Dr No:195 | DAY - ROSA SERIES Dr No:195 | DAY - DEAR SERIES Dr No:195 |
| 1st Prize Rs.100000/- 176375 | 1st Prize Rs.100000/- 839991 | 1st Prize Rs.100000/- 574632 | 1st Prize Rs.100000/- 437486 |
| 2nd Prize Rs.7000/- 24732 | 2nd Prize Rs.7000/- 30980 | 2nd Prize Rs.7000/- 77317 | 2nd Prize Rs.7000/- 36478 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 24044 27450 40371 58287 58831 | 00794 05042 35739 41329 53640 | 11058 36947 46057 53570 62957 | 03391 08270 14120 26469 26749 |
| 59523 80400 80961 86670 89558 | 62175 79500 89735 93209 93629 | 74956 77633 80719 81926 93056 | 36218 48201 58107 69232 84149 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1616 2967 3897 4487 5713 6463 6928 | 0304 1126 2162 3812 4774 4925 5408 | 0717 2580 2714 6263 7027 7358 7510 | 0812 0875 1360 1658 4778 7465 8629 |
| 8157 9515 9963 | 5951 6894 7921 | 7530 7554 8672 | 8736 8834 9008 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1161 1670 2219 2393 2844 4948 6251 | 0057 2551 4630 5014 5150 7574 7594 | 0110 0242 4620 5327 5369 5599 7168 | 1929 1945 3644 3745 4526 4758 5362 |
| 6376 8041 8210 | 8633 9565 9756 | 7279 8543 8608 | 6209 6241 8634 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 1427 3719 5410 6806 8223 9355 | 0078 1564 2643 4509 5642 6913 8915 | 0172 1419 2745 4340 6192 7780 9166 | 0119 1468 2880 3858 6292 7481 9200 |
| 0086 1461 3799 5515 6865 8236 9444 | 0136 1627 2664 4608 5706 6914 8939 | 0446 1449 2754 4351 6375 7805 9235 | 0133 1574 3031 3877 6427 7535 9239 |
| 0293 1603 3818 5691 6964 8339 9589 | 0277 1631 2810 4633 5794 7007 9015 | 0547 1522 2773 4401 6387 7949 9354 | 0283 1617 3052 4036 6462 7569 9264 |
| 0545 1633 4008 5705 7085 8544 9597 | 0506 1648 2956 4779 5869 7060 9352 | 0569 1976 3240 4504 6431 8101 9395 | 0351 1642 3074 4378 6654 7587 9266 |
| 0583 2300 4214 6021 7261 8549 9653 | 0714 1825 2995 4899 5915 7147 9422 | 0670 1992 3340 4539 6774 8270 9397 | 0399 1770 3110 4380 6692 7633 9306 |
| 0637 2461 4431 6101 7276 8653 9682 | 0825 1940 3016 4902 5989 7288 9582 | 0693 2080 3359 4705 6883 8293 9520 | 0448 1824 3256 4636 6755 7782 9355 |
| 0651 2467 4489 6209 7313 8671 9819 | 0937 1961 3319 4954 6025 7381 9657 | 0778 2111 3378 4831 7067 8305 9698 | 0450 1862 3406 4907 6757 8133 9528 |
| 0703 2593 4877 6344 7326 8744 9886 | 0942 1968 3404 5020 6048 7511 9678 | 0901 2168 3562 4910 7098 8330 9730 | 0687 2156 3460 5035 6772 8177 9577 |
| 0963 2989 4879 6439 7483 8781 9911 | 0950 2066 3570 5290 6063 7563 9837 | 0915 2174 3572 5059 7107 8351 9751 | 0862 2234 3521 5102 6929 8403 9793 |
| 0965 2993 4934 6459 7612 8844 9940 | 0974 2218 3725 5358 6269 7932 9865 | 0960 2200 3661 5112 7172 8549 9836 | 0896 2243 3535 5133 6976 8823 9825 |
| 0979 3300 5007 6579 7738 9010 | 1169 2265 4021 5495 6346 7978 | 1106 2275 3861 5266 7301 8579 | 1001 2259 3638 5205 7014 8852 |
| 1176 3318 5019 6606 7757 9023 | 1227 2354 4061 5500 6384 8134 | 1131 2286 3875 5699 7502 8661 | 1101 2269 3660 5484 7150 9004 |
| 1207 3520 5192 6620 7976 9212 | 1333 2423 4079 5572 6422 8195 | 1178 2416 3891 5744 7571 8724 | 1163 2445 3766 5575 7151 9062 |
| 1247 3558 5215 6737 7979 9218 | 1403 2573 4280 5589 6612 8610 | 1270 2597 3979 5965 7590 8871 | 1309 2506 3826 5597 7225 9101 |
| 1398 3694 5366 6759 8103 9312 | 1485 2578 4287 5598 6704 8809 | 1290 2717 4334 6010 7603 9030 | 1414 2556 3848 6061 7336 9139 |

| THANGAM VAIRAM EFFORT SUNDAY DrawDate on:16/07/23 | | NALLANERAM MANI EFFORT SUNDAY DrawDate on:16/07/23 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:195 | DAY - VAIRAM SERIES Dr No:54 | DAY - NALLANERAM SERIES Dr No:195 | DAY - MANI SERIES Dr No:54 |
| 1st Prize Rs.100000/- 298954 | 1st Prize Rs.50000/- 528397 | 1st Prize Rs.50000/- 766747 | 1st Prize Rs.50000/- 252659 |
| 2nd Prize Rs.7000/- 71639 | 2nd Prize Rs.7000/- 00464 | 2nd Prize Rs.7000/- 33553 | 2nd Prize Rs.7000/- 76237 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04033 04401 19313 35451 46990 | 04749 16949 19275 35706 39046 | 14574 25144 38168 40150 59939 | 00497 15461 17510 40653 48175 |
| 86524 88459 90402 93385 94871 | 50591 53923 71003 72741 77594 | 77893 78296 79541 87756 97175 | 62480 71284 74474 89518 91867 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0415 0994 1477 1532 2205 5929 6368 | 0480 1577 1846 1910 2804 2999 3391 | 1393 1596 2014 2755 6858 6907 8441 | 0618 3012 5033 5254 6393 6462 7286 |
| 7027 9574 9983 | 5126 5289 5923 | 9498 9607 9867 | 7698 8023 9651 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0345 0647 0788 0829 2179 4171 5219 | 0532 1335 1442 1740 5057 7287 7490 | 0145 0804 2693 3200 4059 4408 6520 | 3267 3967 4045 5977 7561 7719 8374 |
| 5710 7177 9737 | 7571 7614 9536 | 7636 8960 9438 | 8894 9840 9856 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 0871 2846 4117 5518 6899 8730 | 0016 1678 3083 4325 5332 6632 8783 | 0341 2437 4335 5900 7184 8350 9137 | 0160 1487 2674 4502 6725 8240 9494 |
| 0192 0957 3034 4299 5653 6975 8760 | 0110 1788 3185 4410 5412 6757 8987 | 0371 2458 4412 5922 7186 8380 9157 | 0216 1855 2822 4545 6812 8370 9507 |
| 0211 1458 3124 4324 5663 7272 9073 | 0384 1806 3315 4466 5595 6865 9062 | 0413 2584 4440 5934 7209 8451 9393 | 0243 1889 2847 4634 7057 8417 9596 |
| 0260 1562 3216 4370 5696 7327 9215 | 0386 2089 3318 4574 5713 7099 9067 | 0454 2605 4646 6052 7276 8568 9424 | 0311 1919 3596 4752 7125 8475 9598 |
| 0292 1582 3252 4383 5755 7402 9234 | 0670 2244 3326 4682 5932 7102 9232 | 0559 2635 4669 6112 7329 8668 9432 | 0371 1921 3764 4823 7148 8733 9602 |
| 0333 1778 3311 4384 5773 7699 9437 | 0780 2246 3699 4702 5994 7390 9353 | 0636 2906 4689 6177 7589 8697 9710 | 0373 1979 3856 4893 7203 8761 9605 |
| 0457 1787 3373 4529 5866 7890 9465 | 0838 2380 3722 4736 6021 7543 9633 | 0837 2940 4705 6184 7639 8722 9714 | 0503 2048 3871 5069 7438 8821 9690 |
| 0498 1838 3375 4562 5923 7913 9667 | 0888 2632 3788 4820 6085 7622 9690 | 0876 2992 4723 6204 7656 8757 9838 | 0541 2051 3952 5169 7496 8856 9707 |
| 0534 2085 3429 4884 6015 7934 9698 | 0973 2668 3896 4841 6312 7720 9878 | 1337 3315 4901 6247 7674 8759 9970 | 0560 2116 4015 5297 7712 8940 9801 |
| 0574 2098 3489 4916 6249 7948 9892 | 1126 2673 3907 4854 6334 7777 9884 | 1389 3379 5121 6471 7696 8847 9989 | 0707 2169 4133 5465 7775 9108 9817 |
| 0646 2121 3509 4991 6341 8076 | 1228 2714 3994 5072 6528 7942 | 1511 3426 5209 6670 7881 8923 | 0811 2227 4165 5652 7835 9148 |
| 0665 2374 3855 5111 6408 8145 | 1253 2823 4001 5075 6568 8198 | 1615 3492 5389 6892 8011 8995 | 0823 2511 4217 6205 7900 9201 |
| 0673 2407 3972 5355 6514 8338 | 1372 2928 4007 5225 6577 8331 | 1807 3524 5422 6918 8199 9003 | 1041 2520 4290 6292 7980 9302 |
| 0795 2635 4027 5374 6584 8363 | 1631 2953 4131 5226 6581 8343 | 2159 3609 5428 6960 8226 9007 | 1082 2556 4325 6326 8090 9341 |
| 0860 2763 4059 5434 6724 8621 | 1645 3011 4268 5296 6614 8534 | 2187 3713 5751 6982 8345 9086 | 1349 2611 4445 6426 8113 9343 |

| KUMARAN VISHNU THUNDER SUNDAY DrawDate on:16/07/23 | | SWARNALAXMI LION RUBY SUNDAY DrawDate on:16/07/23 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:195 | DAY - VISHNU SERIES Dr No:195 | SWARNALAXMI SERIES Dr No:195 | DAY - LION SERIES Dr No:54 |
| 1st Prize Rs.50000/- 434618 | 1st Prize Rs.50000/- 335685 | 1st Prize Rs.50000/- 948828 | 1st Prize Rs.50000/- 725339 |
| 2nd Prize Rs.7000/- 53822 | 2nd Prize Rs.7000/- 47743 | 2nd Prize Rs.7000/- 59691 | 2nd Prize Rs.7000/- 47134 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09727 14112 29687 32766 39140 | 00826 07704 24426 43043 46314 | 15780 26832 37934 48171 59346 | 14737 25835 36694 47510 58792 |
| 55101 55319 65267 77381 85198 | 47145 61951 74452 77652 89588 | 61214 61439 72623 83736 94808 | 69317 69943 71755 82439 93302 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1506 2054 2799 3650 5868 6503 6711 | 1834 1940 4441 4451 4959 6031 6404 | 0706 1943 2099 2232 2733 3192 5897 | 0817 0828 1213 1384 3459 3802 5285 |
| 7672 8933 9784 | 7066 7749 8141 | 5920 7274 9181 | 7702 8737 9948 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0934 1255 1432 2345 3273 4068 4375 | 0154 0281 2098 3197 5038 5151 6530 | 0490 1448 1986 2078 2795 2934 5614 | 0535 1620 3113 3222 4781 4914 4966 |
| 6560 7407 7615 | 7135 7837 9462 | 6643 7945 9365 | 8294 8464 9475 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0279 1646 2996 4606 6660 7726 9334 | 0098 1661 2842 4711 6226 7470 9194 | 0199 1637 3349 4432 5297 6602 9075 | 0103 2003 2921 4486 6476 7985 9301 |
| 0297 1719 3082 4681 6765 7752 9361 | 0156 1713 2977 4739 6228 7479 9330 | 0276 1762 3491 4444 5386 6655 9086 | 0330 2029 2986 4578 6728 8037 9400 |
| 0375 1756 3091 4788 6806 7763 9379 | 0426 1742 3178 4806 6413 7643 9347 | 0360 2150 3546 4458 5413 6729 9261 | 0422 2058 2996 4912 6763 8074 9486 |
| 0405 1776 3472 4798 6948 7873 9403 | 0532 1814 3350 4919 6707 8175 9438 | 0550 2181 3584 4464 5664 7071 9291 | 0461 2092 3127 4946 6838 8078 9508 |
| 0612 1842 3548 4882 6960 8316 9424 | 0556 1847 3526 5152 6768 8233 9441 | 0551 2186 3601 4473 5721 7256 9331 | 0999 2161 3263 4947 7036 8215 9614 |
| 0732 1875 3737 5213 6993 8378 9623 | 0679 1878 3589 5179 6934 8306 9573 | 0594 2429 3698 4476 5758 7313 9355 | 1175 2167 3284 5044 7072 8400 9619 |
| 0885 1976 3774 5231 7006 8603 9635 | 0810 1953 3825 5338 6978 8341 9624 | 0697 2465 3737 4679 5831 7595 9453 | 1421 2235 3337 5127 7079 8655 9642 |
| 1068 2052 3940 5433 7067 8721 9695 | 0841 1971 3834 5347 7058 8422 9730 | 0701 2480 3742 4746 5886 7883 9533 | 1510 2263 3377 5186 7110 8710 9740 |
| 1111 2126 3945 5716 7302 8772 9815 | 1165 2212 3838 5553 7064 8607 9865 | 0826 2569 3933 4766 5922 8101 9758 | 1556 2305 3544 5490 7119 8772 9804 |
| 1178 2175 3947 5805 7452 8820 9826 | 1213 2283 3863 5636 7172 8758 9937 | 0930 2621 3936 4888 6030 8111 9934 | 1604 2341 3916 5498 7122 8807 9908 |
| 1181 2448 4220 5988 7544 9014 | 1252 2551 3871 5642 7209 8868 | 0957 2688 4066 4924 6054 8119 | 1697 2480 3948 5618 7262 8842 |
| 1245 2576 4352 6092 7573 9018 | 1350 2639 4339 5759 7271 8938 | 1028 2797 4190 5032 6104 8459 | 1703 2556 3957 5628 7317 8912 |
| 1263 2658 4437 6243 7575 9081 | 1409 2733 4387 5875 7287 9008 | 1339 2822 4201 5176 6108 8866 | 1850 2586 3966 5779 7328 8981 |
| 1309 2677 4454 6264 7623 9159 | 1444 2754 4434 5912 7358 9117 | 1503 2962 4320 5191 6330 9015 | 1910 2798 4184 6109 7604 9174 |
| 1310 2820 4550 6603 7646 9319 | 1621 2830 4542 6180 7451 9165 | 1612 3020 4422 5288 6391 9060 | 1988 2875 4337 6446 7756 9237 |

# డిఆర్ఎం పదోన్నతులు

తేజ్ ప్రకాశ్ అగర్వాల్‌ను, దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డిఆర్ఎంగా లోకేష్ వైష్ణోయిని, ఉత్తర మధ్య రైల్వే ఝూన్సీ డిఆర్ఎంగా దీపక్‌కుమార్ సిన్హాను, ఉత్తర సరిహద్దు రైల్వే రంగియా డిఆర్ఎంగా నీరజ్ దుప్తాలను కలిపి మొత్తం నలుగురికి, ఐఆర్ఎస్ఎస్ (రైల్వే స్టోర్స్ సర్వీస్)క్యాడర్‌కు చెదిన ఎంఎస్ అన్బాలగన్‌ను సదరన్ రైల్వే తిరుచిరాపల్లి డిఆర్ఎంగాను, సుధీర్‌కుమార్ శర్మను అలాగే పశ్చిమ రైల్వే అహ్మదాబాద్ డిఆర్ఎంను, ఐఆర్ఎఎస్ రైల్వే (అకౌంట్‌సర్వీస్) క్యాడర్‌కు చెందిన అమర్‌జీత్ గౌతంను ఉత్తర సరిహద్దు రైల్వే అలీపూర్ ద్వార్ డార్ఎంలుగా పదోన్నతులు పొందారు. భారతీయ రైల్వేలోని ఏడు క్యాడర్‌లలో పని చేస్తున్న మొత్తం 35మంది సమర్థులైన ఉన్నతాధికారులను డివిజనల్ రైల్వే మెనేజర్‌లుగా పదోన్నతులు కల్పించారు.

# మెగా 'రాజకీయ' షో

తున్న ఆర్డినెన్స్‌కు మద్దతిచ్చే ప్రశ్నేలేదని కాంగ్రెస్ పార్టీ తేల్చిచెప్పడంతో విపక్ష కూటమి సమావేశాల్లో పాల్గొంటామని ఆమ్ ఆద్మీపార్టీకూడా వత్తాసుపలికింది. దీనితో విపక్షాలకు 24 పార్టీలు కూటమిగా వస్తే, ఎన్డీయే కూటమిలో ఇపుడు 30 పార్టీలు ఉంటాయని బిజెపి గర్వంగా పేర్కొంటున్నది. ఈనెల 17వ తేదీ విపక్షాలు బెంగళూరులో సమావేశం కానుండగా ఎన్‌డిఎ మిత్ర పక్షాలు మొత్తం ఢిల్లీలోని అశోకా హోటల్‌లో 18వ తేదీ సమావేశం అవుతున్నాయి. ఎన్డీయేపరిధిలోని పార్టీలకే కాకుండా తమతో కలిసి వస్తాయనుకుంటున్న పార్టీలకు సైతం ఎన్డీయేలు ఆహ్వానం పలికింది. వీటిలో రామ్‌విలాస్‌పాశ్వాన్ స్థాపించిన ఎల్జేపీ పార్టీ అధినేత చిరాగ్‌పాశ్వాన్, ఎస్‌బిఎస్‌పి పార్టీ అధినేత రాజ్‌భర్‌లకు కూడా ఆహ్వానాలు అందాయి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కూడా సమావేశానికి రావాలని ఆహ్వానాలు పంపించారు. అంతేకాకుండా ప్రధానిమోడీతో భేటీ అయ్యేందుకు వీలుగా పవన్ తన పర్యటనను కూడా ఏర్పాటుచేసుకుంటున్నట్లు సమాచారం. ఇక సోమవారం నిర్వహించే విపక్ష కూటమి సమావేశంలో పార్టీలమధ్య ఉన్న అభిప్రాయభేదాలను చర్చించి పరిష్కరించుకోవడం ఒక ఎత్తు కాగా సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా ఈ పార్టీలు ఒక్కటవుతున్నాయి. అయితే అందుకు ధీటుగా ఎన్డీయే కూడా భారీ సమావేశం ఏర్పాటుచేసింది. బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి ప్రధాని మోడీ ఇతర కూటమి మిత్రులు హాజరవుతారు. కొత్త మిత్రులనను కూడా ఈసమావేశానికి ఆహ్వానించింది. ఎన్డీయేలో ఉన్న అన్ని పార్టీలు కూడా పార్లమెంటులోప్రాతినిధ్యం వహించడంలేదు. బీహార్‌నుంచి నలుగురునేతలు వస్తున్నారు. ఎల్జేపినుంచి చిరాగ్‌పాశ్వాన్, హిందూస్థాన్ ఆవామ్‌మోర్చానుంచి జితన్‌రామ్ మాంఝీ, రాష్ట్రీయ లోక్‌సమతాపార్టీ అధ్యక్షుడు ఉపేంద్రసింగ్ కుష్వాహా, వికాశ్‌శీల్‌ఇన్‌సాన్‌పార్టీ అధ్యక్షుడు ముకేష్ సహానిలు హాజరవుతామని ప్రకటించారు. ఈపార్టీలను కూడా ఎన్డీయేలో కలుపుకుంటామని బిజెపి ఇప్పటికే ప్రకటించింది. మాజీ సిఎం అఖిలేష్ యాదవ్ మిత్రపక్షం ఓంప్రకాష్ రాజ్‌భర్‌కూడా వస్తున్నారు.యుపిలోని మావు జిల్లాలోని ఘోసపి ఎమ్మెల్యే సమాజ్‌వాదిపార్టీ ప్రతినిధి దారాసింగ్ చైహాన్ ఇప్పటికే పార్టీకి అసెంబ్లీకి రాజీనామాచేసి బిజెపిలోచేరారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీ, బాదల్‌కుటుంబం ఆధ్వర్యంలోని శిరోమణి అకాలిదళ్ పార్టీలు ఈసారి ఎన్డీయేలో భాగస్వాములు కావడం కష్టమేనని తెలుస్తోంది. ఈపార్టీలతో బిజెపి కలవకూడదని నిర్ణయించినట్లు సమాచారం. పంజాబ్‌లో ఒంటరి పోరుకు సిద్ధం అవుతోంది,ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేనపార్టీతో కలిసి వెళ్లేందుకు నిర్ణయించింది. ప్రస్తుతం ఎన్డీయేలో 24 పార్టీలున్నాయి. బిజెపి,ఎఐఎడిఎంకె,శివసేన షిండే, ఎన్‌పిపి, ఎనడిపిఆపి, ఎస్‌కెఎం, జెజెపి, ఐఎంకెఎంకె, అజ్‌సూ, ఆర్పీఐ, ఎంఎన్‌ఎఫ్, టిఎంసి, ఐపిఎఫ్‌టిత్రిపుర, బిపిపి బోడోపీపుల్స్ పార్టీ, పిఎంకె, ఎంజిపి గోవా, అప్నాదళ్, అసాం గణ పరిషద్, రాష్ట్రీయ లోక్‌జనశక్తిపార్టీ, నిషాద్‌పార్టీ, ఉపిపిఎల్, ఐఎఆర్ఎన్‌సిరంగస్వామి పుదుచ్చేరి కాంగ్రెస్‌పార్టీ, ధిండ్సానేతృత్వంలోని శిరోమణి అకాలిదళ్ సంయుక్త పార్టీ, పవన్‌కళ్యాణ్ జనసేన లున్నాయి. ఇపుడు కొత్తగా నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఎన్సీపీ అజిత్‌పవార్ వర్గం, లోక్‌జనశక్తిపార్టీ, మాంఝీ హిందూస్థానీ ఆవామి మోర్చా, రాష్ట్రీయ లోక్‌సమతాపార్టీ, విఐపి, ఎస్‌బిఎస్‌పిలుకొత్తగా ఎన్డీయేలో వచ్చిచేరుతున్నాయి. పెరుగుతున్న నిత్యాసవరాలు, నిరుద్యోగం వంటి సమస్యలపైనే కాకుండా ప్రతిపక్ష రాజకీయపార్టీలపైనా, విపక్ష నేతలపైనా కక్షపూరిత వైఖరితో కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగంచేయడంపై విపక్షాలు ఇపుడు గొంతెత్తుతున్నాయి. అలాగే ఉమ్మడిపౌరశిక్షాస్మృతిని కూడా తీవ్రంగా వ్యతిరేకించేందుకు సిద్ధం అవుతున్నాయి. విపక్ష కూటమిలో ఇపుడు శరద్ పవార్, బీహార్‌సిఎంల రాకపైనే ఉత్కంఠ రేపుతోంది.

అలాగే ఆర్జెడీనేత తేజస్వియాదవ్, జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ఫరూక్ అబ్దుల్లా, ఓమర్ అబ్దుల్లా, మహబూబాబా ముఫ్తిలు ఇప్పటికే మద్దతు పలికారు. అలాగే డిఎంకె, పశ్చిమబెంగాల్‌నుంచి టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ, జార్ఖండ్‌నుంచి హేమంత్‌సోరెన్, ఛత్తీస్‌ఘర్ సిఎం భూపేష్ భాగెల్, ఇపుడు కొత్తగా ఆమ్ ఆద్మీపార్టీలు విపక్ష కూటమితోనే కొనసాగుతు న్నాయి. రానున్న సార్వత్రిక ఎన్నికలకోసం విప క్షాలు ఇప్పటినుంచే తమతమ కసరత్తులు ప్రారంభించినట్లు ఈ మెగా షో స్పష్టంచేస్తోంది. ఈ మెగా షోకు బిఆర్ఎస్ ఎటు వైపు మొగ్గుచూపుతుం దన్నది అర్థం కావడంలేదు.

## వారం - వర్జ్యం

**17-7-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు
అమావాస్య రా.10-18; పునర్వసు తె.04-25
వర్జ్యం సా.03-23 ల 05-07
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక రుణాలు తీర్చి ఊరట పొందుతారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** ఆరోగ్యం బాగుంటుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కర్కాటకం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** పనుల్లో ఆటంకాలుంటాయి. సామాన్య ధన లాభం.

**కన్య:** పేరు ప్రతిష్టలు లభిస్తాయి. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఆర్థికంగా బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**వృశ్చికం:** గృహ లాభం. ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. సహనంతో వ్యవహరించడం మంచిది.

**కుంభం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు శ్రీవాణి నిధులు



## ● యుపిఐ విధానంలో కాషన్‌డిపాజిట్ రిఫండ్ సకాలంలోనే చెల్లింపు ● వేదవిశ్వవిద్యాలయంలో అతీంద్రియ విజ్ఞానం ● 'డయల్ యువర్ ఇఒ'లో ధర్మారెడ్డి

**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ,పునరుద్ధరణకు నిబంధనల ప్రకారం శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా ఆర్థిక సాయం అందిస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పష్టం చేశారు. దాదాపు 9లక్షల మంది భక్తులు ఇప్పటివరకు శ్రీవాణి ట్రస్ట్‌కు దాదాపు 880కోట్ల రూపాయలు విరాళాలిచ్చినట్లు చెప్పారు. ఈ నిధులతో దాదాపు 2,500 ఆలయాల నిర్మాణానికి ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకోసం ప్రతినెలా 5వేల రూపాయలు అందిస్తున్నట్లు ఇఒ వివరించారు. శ్రీవాణి ట్రస్టు నిధులు దుర్వినియోగమయ్యాయని ఇటీవల కొంతమంది దుష్ప్రచారం చేశారని, ఇలాంటి ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తిరుపతిలోని మంచినీళ్ల గుంటను అభివృద్ధిచేసి గోవిందరాజస్వామి విగ్రహాన్ని ప్రజలు చూసే అవకాశం కల్పిస్తామన్నారు. ఆదివారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవనంలో 'టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు,పిఆర్ఒ డాక్టర్‌తలారి రవితో కలసి డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం అనంతరం పలు అంశాలపై మీడియాప్రతినిధులతో ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని పంచబేరాలను పరిరక్షించడమే మొదటి ప్రాధాన్యత అని ఆగమపండితులు సలహా ఇచ్చారన్నారు పంచబేరాలలో ఏదేని విగ్రహాలు భిన్నమైతే తిరిగివాటినే కరిగించి విగ్రహాలుగా మలచాలని సూచించారు. ఇందులో భాగంగానే ఉత్సవవిగ్రహాలను పరిరక్షించాలని జీయంగార్లు, అర్చకులు, ఆగమపండితులు సూచించడంతో నిత్యం నిర్వహించే అభిషేక సేవలను రద్దుచేశామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా ఆలయ నిర్మాణాలు కొంతమంది కాంట్రాక్టర్లకు మాత్రమే ఇస్తున్నామని అసంబద్ధమైన ఆరోపణలు చేశారని ఇఒ అసహనం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణాలు నాలుగువిధానాలలో నిర్వహిస్తున్నామని, ఒకటి దేవాదాయశాఖ, రెండవది టిటిడి, మూడవది ఆలయ కమిటీలు,నాలుగు సమరసత స్వచ్ఛంద సంస్థ ద్వారా మాత్రమే ఆలయాల నిర్మాణాలు చేస్తున్నామన్నారు. తిరుమలలో పార్వేట మండపం శిథిలావస్థకు చేరుకోవడంతోనే జీర్ణోద్ధరణ చేస్తున్నామన్నారు. టిటిడి చేపట్టిన పారాయణయజ్ఞంలో జులై 3వతేదిన తిరుమల నాదనీరాజన వేదికపై వ్యాసమహర్షి విరచిత శ్రీమద్‌భాగవతం ప్రవచనం ప్రారంభమైందన్నారు.

రోజూ సాయంత్రం 6గంటలనుండి 7గంటల మధ్య జరిగే ఈ కార్యక్రమాన్ని ఎస్వీబిసి ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని ఇఒ తెలిపారు. తిరుమలకు వచ్చిన భక్తులు గదులు తీసుకునే సమయంలో యుపిఐ విధానంలో కాషన్‌డిపాజిట్ చెల్లింపులు చేస్తే గదులు ఖాళీచేసిన వెంటనే కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ జరుగుతుందన్నారు. మరో విధానంలో డ్రెబిట్,క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లింపులుచేసి గదులు పొందిన భక్తులకు 3నుంచి 7రోజుల లోపు వారిఖాతాలకు కాషన్‌డిపాజిట్ మొత్తం జమచేయడం జరుగుతుందన్నారు. ఈసమాచారం ధృవీకరించకోకుండా కొందరు భక్తులు కాల్‌సెంటర్‌లకు ఫోన్‌చేస్తున్నారన్నారు. భక్తులు తమ ఖాతాలను పరిశీలించుకుని కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ కాకపోతేనే సంప్రదించాలని ఇఒ కోరారు. నడక మార్గాల్లో భక్తులు గుంపులుగా వచ్చేలా భద్రతా సిబ్బందిని నియమించామన్నారు. తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో 100కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. జన్మ,మృత్యు రహస్యాలు, మానవశరీరాన్ని నడిపించే శక్తికి సంబంధించిన అతీంద్రియ విజ్ఞానంపై ఎస్వీవేదవిశ్వవిద్యాలయంలో ప్రత్యేకంగా ఒకవిభాగాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు.

ఇది ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఇఒ తెలిపారు. సోమవారం ఉదయం తిరుమలలో ఆలయంలో ఆణివార ఆస్థానం వేడుకగా జరగనుందని, సాయంత్రం స్వామివారి పుష్పపల్లకి సేవ జరుగుతుందన్నారు. జూన్‌నెలలో 23లక్షలమంది భక్తులు తిరుమలేశుని దర్శించుకున్నారు. కానుకల హుండీ ఆదాయం 116.14కోట్లు రూపాయలు లభించింది, భక్తులకు 1.06కోట్లు లడ్డూలు విక్రయించగా, 10.80లక్షల మంది తలనీలాలు సమర్పించారు.



## తెలుగు ప్రజలకు శ్రీవారి ఆశీస్సులు కలగాలి

### సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సుఖసంతోషాలతో ఉండలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. స్వామివారి దయతో అంతా మంచిజరగాలని ఆకాంక్షించారు. ఆదివారం వేకువజామున శ్రీవారి దర్శనార్థమ్ ఆలయం వద్దకు చేరుకున్న డాక్టర్ జవహర్‌రెడ్డికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్ స్వాగతం పలికారు. వేకువజామున స్వామివారి సుప్రభాతసేవ సమయంలో ఆలయంలోనికి చేరుకున్న సిఎస్ తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మళ్లీ మొదటిఘాట్‌లో కారు ప్రమాదం

**తిరుమల, జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని దర్శనానంతరం ఆదివారం మధ్యాహ్నం తిరుమలనుండి తిరుపతికి మొదటిఘాట్‌లో ప్రయాణిస్తుండగా ఓ కారు అదుపుతప్పి ఘాట్‌లో పక్కనే కాలువలోకి ఒరిగిపోయింది. అలిపిరికి కొంత ముందుఈ ప్రమాదం జరిగింది. చివర మలుపు దాటిన తరువాత కారును వేగనియంత్రించలేక కాల్వలోకి దూసుకెళ్ళింది. శ్రీకాకుళంకు చెందిన పద్మ భక్తురాలు క్షతగాత్రులైంది.

# లగేజి డిపాజిట్ తిరిగి తీసుకోవడం సులభతరం చేయండి



## బంగారువాకిలి వద్ద భక్తులను లాగేస్తున్నారు

## కర్నూలులో లడ్డూప్రసాదం పొందే అవకాశం కల్పించండి

## 'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు

**తిరుమల, జులై 16ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం సుదూరప్రాంతాల నుండి వస్తున్న భక్తులు కాలినడకన తిరుమలకు చేరుకునే ముందు నడకమార్గాల్లో డిపాజిట్ చేస్తున్న లగేజీలను తిరుమలలో తిరిగి తీసుకునేందుకు మార్గం సులభతరం చేయాలని వనపర్తినుండి రాజు కోరారు. కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన సమయంలో శ్రీవారిమెట్టుమార్గంలో లగేజీను డిపాజిట్ చేసి నడచివచ్చామని, తిరుమలలో తిరిగి తీసుకోవడం ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఈ ప్రశ్నకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానమిస్తూ లగేజీ కలెక్షన్, డెలివరీ విధానం పేరుతో నూతనవ్యవస్థను ఏర్పాటుచేస్తున్నాము. ఈ వ్యవస్థలో క్యూఆర్‌కోడ్ స్లిప్ జారీచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా లగేజీ అందజేసేందుకు చూస్తున్నామన్నారు. ఆదివారం ఉదయం తిరుమలలోని అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. మొత్తం 23మంది భక్తులు తమతమ సమస్యలు, సూచనలు,సలహాలు చేశారు. కర్నూలునుంచి రామిరెడ్డి మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాలను పొందే అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై ఇఒ సమాధానంగా హైదరాబాద్‌కు లడ్డూలు తీసుకెళ్ళే టిటిడి వాహనంద్వారా కర్నూలులో ప్రయోగాత్మకంగా వెయ్యిలడ్డూలతో ఈ సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. నంద్యాలనుంచి సుహాసిని మాట్లాడుతూ ఆలయంలో బంగారువాకిలివద్ద టిటిడి సిబ్బంది భక్తులను లాగేస్తున్నారని, దీనివల్ల స్వామివారిని సరిగా వీక్షించలేకపోతున్నామని తెలిపారు. దీనిపై స్పందించిన ఇఒ సామాన్యభక్తులు సంఖ్య తిరుమలలో విపరీతంగా ఉందని, భక్తులు సంతృప్తికరంగా శ్రీవారిని దర్శనం చేసుకునేలా మహాద్వారం నుండి గర్భాలయం వరకు ఒకే వరుస విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌నుంచి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ మూడునెలల ముందుగా 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు విడుదల చేస్తున్నారని, మహిళలకు ఇబ్బందిగా ఉంటుందన్నారు. నెల ముందు విడుదల చేయాలని కోరారు. ఇందుకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా ఎక్కువమంది భక్తుల కోరిక మేరకు మూడునెలల ముందు 300 రూపాయలు టిక్కెట్లువిడుదల చేస్తున్నామన్నారు. ఆగస్టు,సెప్టెంబర్ నెలలకు సంబంధించి అదనంగా రోజుకు 4వేల టిక్కెట్లు 300 రూపాయలవి విడుదల చేస్తామని తెలిపారు.

# గ్రామంలో ఆధిపత్యం కోసమే కృష్ణ మాష్టరు హత్య



## జిల్లా ఎస్పీ ఎం దీపిక

**విజయనగరం:జులై 16ప్రభాతవార్త:** గ్రామంలో ఆధిపత్యం కోసం,ఆర్థికంగా నష్టపరిచాడన్న కారణంగా ఏగిరెడ్డి కృష్ణను నిందుతులు హత్యచేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎం దీపికా, జిల్లాపోలీస్ కార్యలయంలో వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ రాజాంలో జరిగిన కృష్ణ(58)హత్యకేసులో ప్రధాన నిందితులులైన ఎ1 మరడాన మోహనరావు,ఎ2 రెడ్డిరాము,ఎ3మరడాన వెంకటనాయుడు, ఎ4 మరడాన రామస్వామిలను అరెస్టచేసి రిమాండుకు తరలించామని అన్నారు. ఈకేసులో పరారిలో ఉన్న మరడాన గణపతిని(ఎ5)కూడా అదుపులోకి తీసు కొంటామని ఎస్పీవెల్లడించారు. హత్యజరిగిన ఏగిరెడ్డికృష్ణ తెర్లాం మండలం ఉద్దవోలు గ్రామంలో క్రియాశీలకంగా వ్యవహారించాడు,గతకొన్ని ఏళ్ళక్రితం ఆదేగ్రామనికి చెందిన మరడాన వెంకటనాయుడు కుటుంబంతో కృష్ణకు గొడవలు ఉన్నాయి.గ్రామంలో కొన్ని భవనాలు నిర్మించే యందుకు నిందితుడు వెంకటనాయుడు కాంట్రాక్టుపనులు చేయగా బిల్లు అవ్వకుండా కృష్ణఅడ్డుపడుతున్నాడని 2 కోట్లురూపాయులు ఆర్థిక నష్టం వాటిల్లిందని కృష్ణపై వెంకటనాయుడు కక్షపెంచుకొని హత్యకు ప్లాన్ వేసుకొన్నాడు.కృష్ణ రాజాం నుండి కాలంరాజు పేటకు ఉదయం మోటారు వాహనపై వెల్లుచుండం గమనించి కృష్ణ ఇంటి వద్ద వెంకటనాయుడు మాటువేసి అతను బయలుదేరిన సమాచారాన్ని అతనిసోదరుడు మరడాన మోహనరావుకు అందజేసాడు, ఆయనతోపాటు రెడ్డిరాము కలసి బోలోరా వాహనంలో ఏగిరెడి కృష్ణను వెంబడిం చారు. ఏగిరెడ్డి కృష్ణరాజాం మండలం కొత్తపేటవద్దకు చేరే సరికి మోహన అతివేంగా బోలోరా వాహనం నడుపుతూ ఉద్దేశపూర్వంగా కృష్ణ వాహనం డీకొట్టారు. మరల వాహనం దిగి కృష్ణ మరణించలేదని తెలిసి రాడ్డుతో విశిక్షణరహితంగా కొట్టిచంపారు. నిందితులు బోలోరా వాహనం ఘటణా స్థలంలో విడిచిపెట్టి పరారుఅయ్యారు.రాజాం పోలీసులు కేను ధర్యాప్తుచేసి నిందితులను 24గంల వ్యవదిలో అరెస్టు చేసారని ఆమె తెలియజేసారు. గ్రామంలో ఉద్రిక్త వాతావరణం ఉండంతో పోలీసుల పికిటింగు నిర్వహిస్తూన్నామన్నారు.

# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

## సమాచార లోపం: భక్తులకు సంకటం

**శ్రీకాళహస్తి,జులై 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. శనివారం త్రయోదశి, ఆదివారం రాహుకాల సమయంలో పూజలు, సోమవారం అమావాస్య కావటంతో భక్తుల తాకిడి అధికంగా ఉంటుందనే అంచనాలతో భక్తులకు ఏర్పాట్లు చేపట్టారు.సోమవారం అమావాస్య కావటంతో ఆదివారమే లాడ్జిల యజమానులు గదుల రేట్లు పెంచేసారు.ఒక్క శనివారం 35వేల మందిభక్తులు దర్శనం చేసుకోగా 6వేల కుపైగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఆదివారం అలాగే జరిగాయి.ఇక సోమవారం పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంటుంది.

**బస సదుపాయం ఓ సమస్య:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. అయితే శనివారం రాత్రినుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకారద్దీపెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్లలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**తండోపతండాలుగా భక్తులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. ముఖ్యంగా శని,ఆదివారం రాత్రి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఇక్కడి లాడ్జి యజమానులు రేట్లు ఖరారుచేస్తున్నారు. సింగిల్‌గదికూడా రూ.2500లు వసూలు చేసుకుంటున్నారంటే ఇక్కడి లాడ్జిల యజమానుల దోపిడి అర్థమౌతుంది. ఇక్కడి లాడ్జిలకు ఎక్కడా పార్కింగ్ సదుపాయం లేదు. రోడ్ల మీదనే వాహనాలు పార్కింగ్ చేస్తారు.అయినా పోలీసులు పట్టించుకోరు.కారణం వారికి గదుల కేటాయింపు, మామూళ్లను అందజేస్తారుకాబట్టి ఏవీఅడ్డంఉండవు.

**సామన్య భక్తుల తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోడ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది. లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం,ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. శనివారం రాత్రి భక్తులు పోలో మని వచ్చారు. వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లులో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు. కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.

**పార్కింగ్ కోసం తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం.



అంతరిక్షంలో 62 కిలోమీటర్ల దూరంలో విడిపోయిన ఎస్200 మోటార్లు

# నింగి.. నేలా నీళ్లు.. ప్రతి చోటా కెమెరాల కళ్లు

## చంద్రయాన్-3 ప్రయోగాన్ని చుట్టేసిన ఉత్సాహవంతులు

**శ్రీహరికోట (తడ), జులై 16 ప్రభాతవార్త:** టెక్నాలజీ పెరగడంతో ప్రతి ఒక్క అద్భుత ఘట్టం కూడా కోట్ల మందికి చేరువవుతోంది. ఇందుకు రాకెట్ ప్రయోగమే ఒక ఉదాహరణ. అందులోనూ చారిత్రాత్మక చంద్రయాన్-3 ప్రయోగాన్ని వేలు దాటి లక్షల కెమెరాలు క్లిక్‌మనిపించాయి. వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్నాయి. ఇవన్నీ ఒక్కచోట తీసినవి కావు. గతంలో రాకెట్ ప్రయోగమంటే కేవలం షార్ వారు మాత్రమే తీసిన ఒకే ఒక్క ఫొటోను మీడియాకు, అనంతరం మీడియా వారితో కెమెరా మెన్లను కూడా రాకెట్ ప్రయోగ సమయాన షార్ లోపలికి అనుమతించడం ప్రారంభమైంది. ఆతర్వాత సెల్ ఫోన్ యుగం వచ్చింది. వాటి ద్వారా కొంతదూరం నుంచి కూడా వీక్షకులు వీడియోలు, ఫొటోలు తీసుకునేవారు. ఇప్పుడు సెల్‌ఫోన్ కాదు. సామాజిక విప్లవమే వచ్చింది. చంద్రయాన్-3 ప్రయోగం శుక్రవారం మధ్యాహ్నం మన తెలుగు నేల శ్రీహరి కోట నుంచి ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా జరిగింది. ప్రస్తుతానికి ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలో భూభ్రమణం చేస్తోంది. ఆ దృశ్యాలను శాస్త్రవేత్తలు మాత్రమే తీయగలరు. అయితే రాకెట్ ప్రయోగాన్ని నింగి నేల నీళ్ల తేడా లేకుండా ఎంతో మంది ఔత్సాహికులు వీడియో, ఫొటోలు తీశారు. ప్రయోగం జరిగిన 127 సెకన్లలో 62 కిలోమీటర్ల ఎత్తున ఈ భారీ బాహుబలి రాకెట్‌లోని రెండు ఘన ఇంధన బూస్టర్లు విడిపోయాయి. ఈ విడిపోయిన దృశ్యాలు రాకెట్‌లోని ఆన్‌బోర్డు కెమెరా అందంగా చిత్రీకరించింది. గతంలో ఈ కెమెరా శాటిలైట్ అంతరిక్ష కక్ష్యలో చేరేటప్పుడు మాత్రమే చిత్రించిన ఫొటోలు బయటకు వచ్చాయి. ఈ సారి శాటిలైట్ దిగిన ఫొటోతో పాటు అంతకుముందు ప్రధానమైన దశ బూస్టర్లు విడిపోయిన దృశ్యం కెమెరా కంటికి చిక్కింది. అది అంతరిక్షంలో వెళ్లే రాకెట్ ఒక భాగమైన కెమెరా తీసిన ఫొటోలు. అదే క్రమంలో రెండు పెద్ద బూస్టర్లు కిందికి.. అంటే సముద్రంలోకి జారిపడి దృశ్యాలు కూడా ఉన్నాయి. స్ట్రాపాన్ బూస్టర్లు విడిపోయాక మిగిలిన దశలతో రాకెట్ వెళుతున్న దృశ్యం కూడా ఇంకో ఫొటోలో ఉంది. కేవలం గ్రాఫిక్స్‌తో మాత్రమే ఇటువంటి దృశ్యాలు గతంలో చూపెట్టే వారు. ఈ సారి నేరుగా ఫొటోలు తీసి అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది.

**ఫ్లైట్ నుంచి.. షిప్ నుంచి నుంచి..**

చంద్రయాన్-3 ప్రయోగాన్ని చిత్రీకరించడానికి ఈ సారి విమాన ప్రయాణికులు, ఓడలో వెళ్లే సిబ్బంది కూడా ఉత్సాహంచూపించారు. చెన్నై నుంచి బంగ్లాదేశ్‌లోని ఢాకాకువెళ్లే విమానం తిరుపతి సమీపానికి వచ్చేసరికి చంద్రయాన్-3 ప్రయోగ సమయం వచ్చింది. ఈ విమానం నడుపుతున్న పైలెట్ మీకు ఎడమవైపున రాకెట్ ఎగురుతోంది అని చెప్పడంతో అద్దాలమాటునుంచే కొందరు వీడియోలు, ఫొటోలు తీశారు. అందులో నుంచి రాకెట్ ఫొటోతో పాటు సముద్ర తీరప్రాంతం దృశ్యాలుకూడా కనిపించాయి. ఇక బంగాళాఖాతంలో శ్రీహరికోటకు 150 కిలోమీటర్ల దూరాన షిప్‌లో పహారా కాస్తున్న కోస్ట్‌గార్డ్ వారు ఈ రాకెట్ ప్రయాణాన్ని చిత్రీకరించారు. అతిపెద్ద రాకెట్ కావడం, పట్టపగలు ప్రయోగం జరగడంతో షిప్‌ల నుంచి తీసిన ఫొటోలు, వీడియోలలో కూడా ఇప్పుడు స్పష్టంగా రాకెట్ గమనం కనిపిస్తోంది. శ్రీహరికోటకు కొంత దగ్గంలోనే ఉన్న జాతీయ రహదారిపై వాహనాలను ఎక్కడికక్కడే నిలిపేసి వీడియోలు, ఫొటోలు తీసుకున్న వారి సంఖ్య తక్కువేమీ కాదు. బస్సుల్లో వెళ్లే ప్రయాణికులు సైతం డ్రైవర్లకు చెప్పి కొన్నిచోట్ల నిలిపివేశారు. ఈ విధంగా ఎన్నో దృశ్యాలు, ఎన్నో విధాలుగా తీసిన వీడియోలు చంద్రయాన్-3 ప్రాముఖ్యతను పెంచాయి.

## కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్య సేవా జాతీయ పురస్కారం ప్రదానం



**విజయవాడ,జులై16,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు,తెలుగునాట తొలితరం సామాజిక ఉద్యమ కవి కుసుమ ధర్మన్న సాహిత్య సేవా జాతీయ పురస్కారం ప్రఖ్యాత పాత్రికేయుడు, రచయిత కలిమికొండ సాంబశివరావు (కలిమిశ్రీ)కి ప్రధానం చేసారు.ఆదివారం విజయవాడ ఠాగూర్ లైబ్రరీ సభా ప్రాంగణంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ కమిటీ పూర్వాధ్యక్షులు వేముల హజరత్తయ్య అధ్యక్షతన పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది.కుసుమ ధర్మన్న కళాపీఠం వ్యవస్థాపకురాలు డాక్టర్ రాధా కుసుమ. ప్రఖ్యాత చలనచిత్ర గీత రచయిత,దర్శకుడు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ,గాంధీ దేశం సోషల్ వేల్ఫేర్ ట్రస్టు (విజయవాడ) వ్యవస్థాపకులు ఆర్‌ఆర్‌గాంధీ నాగరాజన్ (నేటిగాంధీ),మానసిక వైద్యనిపుణులు ఇండ్ల రామసుబ్బారెడ్డి..నవభారత్ నిర్మాణ్ సంఘం వ్యవస్థాపకులు సూరేపల్లి రవికుమార్‌లు కలిమిశ్రీకి అవార్డును అందజేసారు.రూ.11,116ల నగదు, జ్ఞాపిక,ప్రశాంసా పత్రాన్ని కలిమిశ్రీకి అందజేసారు. మల్లెతీగ సాంస్కృతిక, సాహిత్యసేవా సంస్థ ద్వారా కలిమిశ్రీ పలు సామాజిక ప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.మల్లెతీగ సాహిత్య పత్రికను నిర్వహిస్తున్నారు.రాష్ట్రీయ,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో 72గంటల పాటు కవి సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఏపీ ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు.ఈ అవార్డు ప్రధానోత్సవం సందర్భంగా తెలుగు,సంస్కృత అరాడమీ చైర్మన్ డాక్టర్ లక్ష్మీపార్వతి నందమూరి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరేటి వెంకన్నలు ప్రత్యేకంగా శుభాకాంక్షల సందేశాలు పంపారు. ఎపీడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆంజనేయులు, ఏపీ మేధావుల ఫోరం అధ్యక్షుడు జి.విజయకుమార్,ఏపీ అధికార భాషా కమిషన్ సభ్యులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, కవి డాక్టర్ సి.నారాయణస్వామి, కుసుమ ధర్మన్న కళాపీఠం ప్రధాన కార్యదర్శి బడేసాబ్ పింజారిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

### ప్రభుత్వ సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని ఆకాశగంగ ప్రాంతంలో జరుగుతున్న బాల ఆంజనేయస్వామి అంజనాదేవి ఆలయాల అభివృద్ధితోబాటు తరిగొండ వెంగమాంబ ధ్యాన మందిరం పనులను సకాలంలో పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి టిటిడి అధికారులకు ఆదేశించారు. ఈ పనులు జరుగుతున్న తీరును ఆదివారం ఉదయం ఆయన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, టిటిడి ఇంజనీరింగ్ సాంకేతిక సలహాదారుడు రామచంద్రారెడ్డితో కలసి పరిశీలించారు. వెంగమాంబధ్యానమందిరం పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. నిర్ధీన వ్యవధిలోగా పనులు పూర్తిచేసేలా దాతలు, వారు నియమించిన కాంట్రాక్టర్లుతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.


**భారత ప్రభుత్వం**
**రైల్వేల యొక్క మంత్రిత్వ శాఖ**
**పత్రికా ప్రకటన**

PUB/0779

గుంటూరు డివిజన్ గుంటూరు-పగిడిపల్లి యొక్క బొమ్మాయిపల్లి మరియు పగిడిపల్లి స్టేషన్‌ల మధ్య 07.07.2023న 11.30 గం.ల వద్ద రైలు నం.12703 హౌరా-సికింద్రాబాద్ ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో అగ్ని ప్రమాదానికి సంబంధించిన ఉన్నత స్థాయి విచారణ చురుకుగా నిర్వహించబడుతోంది.

ఆ ప్రమాద సంఘటన రోజున ఆ రైలులో ప్రయాణం చేసిన ప్రయాణీకులు, 17.07.2023 నుండి 21.07.2023 (ఉ.9.30 గం. నుండి సా.06.00 గం. మధ్య) సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం, 2వ అంతస్తు వద్ద PCSO యొక్క కార్యాలయంలో విచారణకు హాజరు కావలసినదిగా లేదా వారికి తెలిసి అందుబాటులో ఉన్న ఏవైనా సమాచారాన్ని ఇ-మెయిల్ (csoscr@ymail.com)/వాట్సాప్ (9701370736 / 9701370745) ద్వారా పంపవలసినదిగా అభ్యర్థిస్తున్నాము. విశ్వసనీయ సమాచారానికి తగినంతగా అవార్డు ఇవ్వబడుతుంది.

A1090 CPRO, దక్షిణ మధ్య రైల్వేచే జారీ చేయబడినది

వార్త


మంచి మాటలకు అధిక యోగ్యత, స్వల్ప వ్యయం ఉంటుంది.

-జార్జి హెర్బర్ట్

# పేదరిక నిర్మూలన సర్వేలతోనే సరి!


ప్రపంచ వ్యాప్తంగా గడచిన ఐదేళ్లలో విపరీత పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కొవిడ్ మహమ్మారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అతలాకుతలంచేసింది. ఇప్పటికీ కొన్ని దేశాలు ఆ మహమ్మారి ప్రభావం నుంచి బయట పడలేకపోతున్నాయి. నిత్యావసర వస్తువులుసైతం కొనుగోలుచేయలేనిస్థితిలో ఉన్నాయి. రుణ చెల్లింపులు చేయలేని స్థితికి మరికొన్ని దేశాలుంటే మరికొన్ని దేశాలు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలవైపు ఆశగా ఎదురు చూస్తున్నాయి. ఆ సంస్థలు విడుదలచేసే బెయిలౌట్ ప్యాకేజీలపైనే ఎక్కువ ఆశతో ఉన్నాయి. శ్రీలంక, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ వంటి దేశాలు ఈపరిస్థితుల్లో ముందుంటున్నాయి. అన్నింటికంటే ముఖ్య విషయం ఏమంటే ఐక్యరాజ్యసమితి విడుదలచేసిన నివేదికలు ఇపుడుప్రపంచ ఆర్థిక ముఖచిత్రాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. ప్రపంచ జనాభాలో సగానికిపైగా ప్రజలుఅంటే 330 కోట్లమంది రుణభారంతో సతమతం అవుతున్నారు.తీసుకున్న అప్పులకు వడ్డీలుసైతం చెల్లించలేని స్థితిలోఉన్నారు. మరోపక్క ప్రపంచ జనాభాలో 165 మిలియన్ల మందివరకూదుర్భర దారిద్ర్యంలోకి వెళ్లిపోయారని అంచనావేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి 500 రోజులు అయింది. ఈ యుద్ధం ప్రభావం చిన్న, మధ్యతరహా దేశాలపై ఎంతో చూపించింది. ఎగుమతి దిగుమతులపై ఆంక్షలు వెల్లువెత్తడంతో సరఫరా నిలిచిపోయి తీవ్రస్థాయి కొరత ఎదురైంది. ఫలితంగా నిత్యావసరాలను కొనుగోలు చేయలేక ప్రజలు అల్లాడిపోయారు. ఈపరిస్థితితో పాటే కరోనా మహమ్మారి ప్రభావం ఇంకా కొన్ని దేశాలను పట్టిపీడిస్తోంది. సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థలు నిర్వహించిన సర్వేల్లోనే ఈ వాస్తవాలు వెల్లడి అయ్యాయంటే ప్రపంచంలో పేదరికం ఇంకా పోలేదన్నది రుజువవుతోంది. కొన్నిదేశాల్లో అయితే దినసరి సంపాదన 2.15 డాలర్లకంటే తక్కువగానే ఉంటున్నది. మరికొన్ని దేశాల్లో అయితే చాలీచాలని సంపాదన వస్తున్నది అంటే రోజుకు 3.65 డాలర్లు మాత్రమే సంపాదించుకో గలుగుతున్నారు. ఆఫ్రికాఖండంలోని చిన్న దేశాల్లో అయితే ప్రజలు వలసకూలీలుగా మారిపోతున్నారు. అలాగే ఉగ్ర మూలాలు అధికంగా ఉన్న దేశాల్లోనూ ఇదే వ్యవస్థ కొనసాగుతోంది. ఈపరిస్థితిని అధిగమించాలంటే ఆర్థికవ్యవస్థల్లోనే సమగ్ర ప్రక్షాళన జరగాలని ఐక్యరాజ్యసమితి విశ్లేషిస్తోంది.అరకొర సంపాదనలతో రుణభారం పెరుగుతోంది. తీసుకున్న రుణాలపై వడ్డీచెల్లింపులకే సగం ఖర్చవుతోంది. దీంతో మళ్లీ దుర్భర దారిద్ర్యంలోకి ప్రజలు నెట్టివేయబడుతున్నట్లు తెలుస్తోంది. ఉపాధిని సృష్టించే అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థలు రూపొందాలని, ప్రస్తుతం ఉన్న వ్యవస్థల్లో ప్రాచీన కాలం నాటివే ఎక్కువ కొనసాగుతున్నట్లు సమితి విశ్లేషించింది. అంకుర వ్యవస్థను ప్రోత్సహించడంతోపాటు ప్రజలకు రుణభారం లేని వ్యవస్థలను సృష్టించుకోవాలని సూచించింది. ప్రపంచంలోని సగానికి పైగా దేశాలు రుణభారంతోనే సతమతం అవుతున్నట్లు వెల్లడించిన సమితి నివేదికలు వీటి నుంచి అధిగమించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను మాత్రంసూచించలేదు. ఏదేశానికి ఆదేశం ప్రజలకు ఉన్నతమైన సేవలందించేందుకే కృషిచేస్తాయి.అవినీతి,ఆశ్రితపక్షపాతం వంటివి చోటు చేసుకుంటున్నా ప్రజల్లో వస్తున్న తిరుగుబాట్లు పాలకులకు తమ బాధ్యతలను గుర్తుచేస్తున్నాయి. అంతర్జాతీయంగా మార్పులురావాలంటే ముందు అభివృద్ధి బ్యాంకుల బిజినెస్ మోడల్‌లో మార్పులురావాలి. అభివృద్ధిచెందిన దేశాలు ఈ గురుతర బాధ్యతను ముందు స్వీకరించాల్సిన అవసరం ఎంతో ఉంది. కేవలం మూడేళ్లలోనే 165 మిలియన్ల మంది మళ్లీ పేదరికంలోనికి వెళ్లారంటే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజానీకం జీవనశైలిలో మార్పులు రాలేదనే అర్థం స్ఫురిస్తోంది. పేదరిక నిర్మూలనకు సమగ్ర కార్యాచరణ అమలుచేయాలని, జీవనశైలిలో మార్పులతో వారికి తగిన ఉపాధిని అందిస్తే పేదరికం దానంతట అదే తగ్గుతుందని సిద్ధాంతాలు వల్లెవేసే పాలకులు ముందు ఆ కార్యాచరణను అమలుచేసిచూపించాలి. భారత్ లాంటి దేశాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకాలు వంటివి కొంతమేర నిరుపేద కుటుంబాలకు బాసటగా ఉంటున్నాయి. అయితే పేదరిక నిర్మూలనలో ఈ ఒక్కటే చాలదు. సామాజిక భద్రత, సంక్షేమం కూడా ముఖ్యమే. రుణభారం లేని జీవన శైలిని ప్రజలు అనుసరిస్తే పాలక ప్రభుత్వాలకు భారం తగ్గుతుంది. నిత్యావసరాలుసైతం అందుబాటులోకి వచ్చే అవకాశాలు పెరుగుతాయి. ఎగుమతులను ప్రోత్సహించడం, దిగుమతులపై ఆధారపడటం తగ్గిస్తే ఆదేశాల్లో జీవన వ్యయ సూచీ సమతుల్యత దెబ్బతినకుండా స్థిరంగా ఉంటుందని నిపుణులు చేస్తున్న సూచనలను పాలక ప్రభుత్వాల పెద్దలు ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. భారత్ అధ్యక్షతన జరిగే జి20 దేశాల సదస్సుల్లో ఇలాంటి కీలకఅంశాలపై సమగ్ర చర్చలు జరిగితే ఆదాయవనరులు అంతంత మాత్రంగా ఉన్న దేశాలకు ఎంతో మేలుచేసినట్లవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కూడా జి20దేశాల్లో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలపై చర్చలుజరగాలని ఆకాంక్షించారు.కాలం చెల్లిన వ్యవస్థలస్థానంలో అధునాతన వ్యవస్థలు ముందుకురావాలని, చిన్న,మధ్యతరహా దేశాల ఆర్థికవృద్ధికి దోహదం చేసే ప్రణాళికలకు అంకురార్పణ జరగాలని సూచించారు. పెరుగుతున్న రుణభారం అనేది సామాన్య మధ్యతరగతి కుటుంబాలనే వేధిస్తోంది. పేదరికనిర్మూలనే మా లక్ష్యం, ఆర్థికఅసమానతలను రూపుమాపుతాం, పనికితగిన వేతనం,సమాజంలో అంతరాలను రూపు మాపుతాం అంటూ హామీలు గుమ్మరించే ప్రభుత్వాలు ప్రస్తుతం ఈదిశగా ముందు సంస్కరణలు ప్రారంభిస్తే పేదరిక నిర్మూలనలో తమ గురుతర బాధ్యతలను నెరవేర్చినవారవుతారు.

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాల మీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.



బాల్జాక్

ప్రపంచంలో మంచి మాటలకు కొరత ఎక్కువ. కనుక వాటిని దారుణంగా వృథా చేయకు.



షేక్స్పియర్

## ప్రజావాక్కు



### నేతిబీర మిత్రత్వం?

జనసేన మా మిత్రపక్షమే అంటూ తాజాగారాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవినిచేపట్టిన పురందేశ్వరి సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. నాలుగుసంవత్సరాల నాడే జనసేన అధినేత వామపక్షాలతో తెగతెంపులు చేసుకొని తన పార్టీ బిజెపికి మిత్రపక్షం అని బిజెపి ఢిల్లీ పెద్దలను కలిసిన తర్వాత ప్రకటించారు. అయితే ఈ రెండు పార్టీలు ఎక్కడా ఏ సందర్భంలోనూ కలిసి పని చేసిన దాఖలాలు లేవు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కానీ, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కానీ కనీసం మద్దతు కోసమైనా కలిసింది లేదు. పాలకపక్షం వైఫల్యాలపై ఉమ్మడి పోరాటం లేదు.అటుఢిల్లీపెద్దలు కూడా ఇంట్లో ఇల్లాలువంటింట్లో ప్రియురాలు మాదిరిగా వెకిలి రాజకీయం చేస్తున్నారు.రాష్ట్రంలో అధికార వైకాపాకు అన్నివిధాలా సహకరిస్తున్నారు. రాష్ట్రాన్నిఅన్నివిధాలా భ్రష్టు పట్టించిన బిజెపికి ఈ రాష్ట్ర ప్రజల మద్దతు లేదు. కనీసం ఒకశాతం ఓటు బ్యాంకులేని వారితో పొత్తు జనసేన ఉనికికేప్రమాదం.సైద్ధాంతిక నిబద్ధతలేని ఇలాంటి అవకాశవాదపొత్తులవల్ల ప్రజల్లో విశ్వసనీయతకోల్పోవడం ఖాయం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అమలు చేయలేని హామీలెందుకు?

అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టి ఇన్నాళ్లయిన తర్వాత అమలు చేయలేమని చేతులెత్తేసి జిపిఎస్ అమలుకు పూనుకోవడం, గతంలో జిల్లా కేంద్రాల్లో ఇరవై శాతం ఉన్న ఇంటి అద్దె పదహారు శాతానికి కుదించడం, ఏడు డిఏలు బకాయి ఉండగా ఒకటి మాత్రమే ప్రకటించడం, పదకొండవ వేతన సవరణ బకాయిలన్నీ పూర్తిగా చెల్లించకుం డా పన్నెండో వేతనసవరణ కమిటీ వేస్తామనడం చేతికి పైసా చెల్లించకుండా అరచేతిలో స్వర్గం చూపేదిగా ఉంది ప్రభుత్వ పాలన.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

### కేసుల పరిష్కారం ఆలస్యం

తెలంగాణలో ఉపాధ్యాయుల బదలీలపై హైకోర్టులో కేసుల పరిష్కారంఅయ్యేసూచనలు ఉన్నందున పదోన్నతులు, నియామకాల ప్రక్రియను ప్రారంభించాలి. వేలాది ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్‌పోస్టులు ఏళ్లతరబడి ఖాళీగా ఉండడంతో సబ్జెక్టుటీచర్లు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, వేసవికి ముందే పూర్తి కావాల్సిన బదలీలు కోర్టు స్టే కారణంగా నిలిచిపోయాయని, విద్యాసంవత్సరం ప్రారంభమైనా బదలీల వివాదం పరిష్కారం కాలేదు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### వలంటీర్ల వ్యవస్థ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నడుస్తున్న వలంటీర్ వ్యవస్థ ఒక సవ్యమైన ఆలోచనకు,సవ్యమైన కార్యాచరణ. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థ గత మూడేళ్లుగా ఎన్నో సామాజిక విజయాలద్వారా సమర్థవంతమైనదని నిరూపించుకుంది. మన దేశంలో సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులుపట్టాలు తప్పడానికి ముఖ్య కారణం క్షేత్రస్థాయిలో అమలుపై పర్యవేక్షణ కొరవడడం,సరిపడా యంత్రాంగం లేకపోవడం,పేపర్‌పై అద్భుతంగా ఉన్నవి సామాన్యుడి గడప దాకా చేరకపోవడం, చేరకపోయినా ఎవరిని అడగాలో ఆబలహీనుడైన పౌరుడికి తెలియకపోవడం,అడిగినా చెప్పే నాథుడు లేకపోవడం వీటన్నింటి వెనుకా అవినీతి, పక్షపాత ధోరణి, అలసత్వం ప్రధాన కారణాలు. కారణం ఏదైనా నష్టం మాత్రం ప్రజలది. పథకాల వైఫల్యం నిధుల దుర్వినియోగం వల్ల పెరిగిన పేదరికం వెక్కిరిస్తూనే ఉంది. వీటిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ విజయవంతం అయింది.

-డా.డి.వి.జి శంకరరావు, పార్వతీపురం

### రాజకీయ నాయకుల ఉచ్చులో పడొద్దు!

కమిషన్‌కు ఆశపడి తప్పు చేశాననినోట్ల మార్పిడి కేసులో పట్టుబడిన పోలీసుఇన్‌స్పెక్టర్ స్వర్ణలత వాపోతున్నారు.గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఐ.ఎ.ఎస్ అధికారుల నుంచి వార్డు వలంటీర్ వరకు నేతల ప్రలోభాలకు, పాలకుల ప్రాపకానికి ఆశపడి చట్టవిరుద్ధ కార్యక్రమాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడటం యధేచ్ఛగా కొనసాగుతుంది.అయితే వీరంతా తమ తప్పులకుఈ రోజుకాకపోతే ఏదోఒక రోజు మూల్యం చెల్లించకోక తప్పదు.స్వర్ణలత వ్యవహారం ఒక మచ్చుతునక మాత్రమే. రేపు ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడం ఖాయం. తప్పుడు పనులు చేసిన అధికారులు, ఉద్యోగులు జీవితకాలం క్షోభకు గురి కావడం తథ్యం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### దొందూ దొందే!

రెండు తెలుగు రాష్ట్రాల మంత్రులు తమతమ వైఫల్యాలపై పరస్పర విమర్శలు చేసుకోవడం వారి చేతకానితనానికి అద్దం పడుతున్నది. మరలవీరంతా తెరచాటున పరస్పర అవగాహనతో చేసే అక్రమాలు మాత్రం ప్రజలకు తెలియనివ్వరు. ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్ఎస్ శాఖ, తెలంగాణలో షర్మిల పార్టీ రెండూ అధికారపార్టీలప్రయోజనాల కోసంఏర్పాటు చేసుకున్నవే. ప్రజల దృష్టి మళ్లించడానికి అప్పుడప్పుడు ఇలాంటి విన్యాసాలు తెరమీదకు వస్తాయి.

-గడ్డిపాటి శ్రీహరి, పోతునూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అన్ని ప్రభుత్వ పాఠశాలలది కన్నీటి పర్యంతమే

**ఇటీవల ప్రభుత్వం చేపట్టిన మన ఊరు, మనబడి అభివృద్ధి కార్యక్రమం, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం అందించడం, విద్యార్థులకు పుస్తకాలతోపాటు నోటుపుస్తకాలు అందించడం,ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడంలాంటి అభివృద్ధికరమైన కార్యక్రమాలు ఉన్నను, క్షేత్రస్థాయిలో విద్యపట్ల పాఠశాలల అభివృద్ధిపట్ల ఇంకను ఎంతోశ్రద్ధ చూపవలసిన అవసరంఉన్నది.కనుక ప్రభుత్వంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో చదివి జీవితంలో ఉన్నతశిఖరాలను చేరుకొని ఆర్థికంగా బలపడినవారు చిన్నారి స్ఫూర్తిగా పాఠశాల అభివృద్ధికి మౌలికవసతుల కల్పనకు నడుంబిగించాల్సిన అవసరం ఉంది.**

తండ సదానందం

దేశ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమైనది, ప్రధానమైనది విద్య. ఏ దేశమైనా రాష్ట్రమైన ప్రగతి పథంలోకి నడవాలంటే అవి అనుసరించే విద్యావిధానాల పైనే ఆధారపడి ఉంటాయి. కనుక అన్ని అగ్రరాజ్యాలలో పెట్టుబడిదారీ విధానాలు కలిగినటువంటి దేశాలలో కూడా విద్య ప్రభుత్వ నిర్వహణలోనే ఉంది.మనదేశంలో మాత్రం విద్య ఎక్కువభాగం ప్రైవేట్ పరమైంది. పరాయి పాలన నుండి పాలకవర్గాలు విద్యపై శ్రద్ధ చూపలేదు కానీ పాలకవర్గాలకు అనుకూలంగా విద్యావిధానాలను అమలుపరుస్తూ, విద్యఅభివృద్ధి కోసం అనేక కమిషన్లు వేసినను, అవి సూచించిన సూచనలను అమలుపరిచిన దాఖలాలు లేవు. రాజ్యాంగం ప్రకారం విద్యమొదట రాష్ట్రజాబితాలో ఉన్నను,ఆర్టికల్ 42 ప్రకారం ఉమ్మడి జాబితాలో చేర్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ అతి జోక్యం వలన రాష్ట్రాలలో విద్యాభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. 1966లో కొఠారి కమిషన్ సూచించినట్లు దేశ స్థూల జాతీయోత్పత్తిలో ఆరుశాతం నిధులు రాష్ట్రప్రభుత్వాలు 30 శాతం నిధులను విద్యకు కేటాయించాల్సిందిగా సూచించనను ఇంతవరకు కేటాయించిన సందర్భం లేదు. వాళ్లకంటే నేటి ప్రభుత్వాలు యేడాదికియేడాది విద్యకు నిధులు తగ్గిస్తూ వస్తున్నాయి. దీంతో పాఠశాలల అభివృద్ధి, భౌతికవసతులు సరిగ్గా లేక పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా విద్యాభివృద్ధికి సీమాంధ్ర పాలకవర్గాలు శీతకన్ను వేశారని కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో అవే ఇబ్బందులు పడుతుండటం విచారకరం. కేజీ నుండి పిజి వరకు చిరుఉద్యోగి నుండి కలెక్టర్ వరకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించేలా అంతరాలులేని సమాన అవకాశాలతో కూడిన విద్యను అందిస్తామని తెలంగాణ ఏర్పాటు ఆవిర్భావంలో పాలక పెద్దలు ప్రకటించిన విషయాన్ని ఇంతవరకు అమలులోకి తీసుకురాకపోవడంతో గతంలో ఉన్నపారిశుద్ధ్య సిబ్బందిని తొలగించడం, ఖాళీగా ఉన్నపోస్టులలో విద్యాబోధన చేస్తున్న 12వేల మంది విద్యావలంటీర్లను తొలగించడం, భౌతిక, మౌలిక వసతులకు నిధులు సరిపోయేంతగా సకాలంలో అందించకపోవడంతో పాఠశాలలన్నీ కనీస సౌకర్యాలు లేకుండా అపరిశుభ్రమైన వాతావరణంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ దుస్థితిని ఎదుర్కొంటున్న గౌలిదొడ్డిలోని కేశవనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ముఖ్యమంత్రి గారి మనవడు యంగ్ అండ్ డైనమిక్ మంత్రి గారి కుమారుడు కల్వకుంట్ల హిమాన్షు దత్తత తీసుకొని అన్ని అత్యాధునిక సౌకర్యాలతో కూడిన పాఠశాలగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరిగింది. తనపుట్టిన రోజున పలు సౌకర్యాలను ప్రారంభోత్సవం చేస్తూ ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ మొదటిసారి ఈ బడిని చూసినప్పుడు కన్నీళ్లు వచ్చాయని కనీసం వసతులైన మరుగుదొడ్ల పరిసరాలు సరిగా లేకపోవడం, బడిలో మెట్లు కూడా సరిగాలేకపోవడం, ప్రత్యేకంగా హెడ్మాస్టర్ గది కూడా లేకపోవడంతో చలించిపోయిన దయార్ద్ర హృదయుడు హిమాన్షు ఆ పాఠశాల అభివృద్ధికి కంకణం కట్టుకొని నిధులు సేకరించి ఆధునీకరించడం అభినందనీయం. అన్ని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి కన్నీటి పర్యంతమే. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న పాఠశాలలోనే కనీస అవసరాల లేమితో ఉంటే అత్యంత మారుమూల ఆదివాసి గూడాలలో పల్లెల్లో గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాల పరిస్థితి ఎంత దయనీయంగా అధ్వానంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి, మనబస్తి మనబడి కార్యక్రమాలలో భాగంగా పాఠశాలల అభివృద్ధికోసం నిర్మాణాత్మక పనులు చేపట్టినా అవి పూర్తి కాలేదు.



నిధుల లేమితో అసంపూర్తిగా ఆగిపోయాయి. గతంలో ఉన్న కొద్దిపాటి వసతులు కూడా నూతన నిర్మాణాల పేరిట తొలగించడంతో మూత్రశాలలు మరుగుదొడ్లు లేక బాలికలు,ఉపాధ్యాయినిలు శారీరక, మానసిక వేదనలకు గురవుతున్నారు. అంతేకాకుండా అనారోగ్యం పాలవుతున్నారు కూడా. రాష్ట్రంలో సుమారుగా 26వేల ప్రభుత్వ బడులు ఉండగా, వాటిలో 25లక్షల మందిపైగా చదువుకుంటున్నారు. బడిబాటలో మరో లక్ష మంది పాఠశాలలో చేరడం జరిగింది.దీంతో స్కూల్‌టీచర్ల కొరత తీవ్రమైంది. గత విద్యాసంవత్సరంలో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఆంగ్ల మీడియం ప్రవేశపెట్టింది. ఈ విద్యాసంవత్సరం నుండి 9వ తంగతి ఆంగ్ల మాధ్యమంలో బోధించాల్సింది. ఆపాఠశాలలో ఇంగ్లీష్ మీడియం చదివే విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయుల సర్దుబాటు లేదు. తాత్కాలికంగా ఏడువేల మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. కానీ పాఠశాల విద్యాభాగంలో చదువు చెప్పే టీచర్‌నుంచి పాఠశాలలను పర్యవేక్షించే వరకు అన్నిపోస్టులు ఖాళీగానే ఉన్నాయి.దాంతో సరైన పర్యవేక్షణలేక చదువు కుంటుపడుతుందని విద్యావేత్తలు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా, ఏడుగురు మాత్రమే రెగ్యులర్ డిఈవోలు ఉన్నారు. పెరిగిన జిల్లాల సంఖ్య కనుగుణంగా జిల్లా విద్యాశాఖ అధికారుల పోస్టులు మంజూరు చేయబడలేదు.డిప్యూటీ డిఇఓ పోస్టులు 66 ఉండగా 60పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. కేవలం ఆరుగురు మాత్రమే పనిచేస్తున్నారు. మండల విద్యాధికారుల పోస్టుల్లోకూడా 95శాతం మంది ఇన్చార్జిలే కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 607మండలాలు ఉండగా, మంజూరైన మండల విద్యాధికారుల పోస్టులు 488 కానీ 17 మంది మాత్రమే రెగ్యులర్ ఎంఈఓలు ఉన్నారు. ప్రధానోపాధ్యాయుల పోస్టులు 4252 ఉండగా 2270 మంది మాత్రమే చేస్తున్నారు. 10 డైట్ కాలేజీల ప్రిన్సిపాల్ పోస్టులు ఆరు ఖాళీగాఉన్నాయి.70 సీనియర్ లెక్చరర్ పోస్టులన్నీ ఖాళీగానే ఉన్నాయి.దీంతో నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం లేదని విమర్శలు కూడా ఉన్నాయి.ముఖ్యంగా ప్రధానోపాధ్యాయుల విద్యాధికారుల పోస్టు ఖాళీగా ఉండడంతో విద్యార్థులకు తీవ్రనష్టం జరుగుతుందని వాదనలు కూడా ఉన్నాయి. పాఠశాలలు సక్రమంగా నడవాలన్నా, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందాలన్నా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ వ్యవస్థ కీలకం. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, అన్ని విషయాలకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు ఈ విద్యాసంవత్సరం నేటివరకు చేరలేదు. పుస్తకాలు రెండు భాషలలో ముద్రించడం మూలంగా పార్ట్‌వన్, పార్ట్2గా విడదీయడం జరిగింది. పోయిన విద్యాసంవత్సరంలో పార్ట్‌వన్ పుస్తకాలే పూర్తిస్థాయిలో అందినాయి. ఈ సంవత్సరం పాఠశాల ప్రారంభమై రెండో నెల పూర్తికావస్తున్నా పాఠ్యపుస్తకాలు, పిల్లలకు అందించే ఏకరూప దుస్తులు నేటివరకు కూడా అందలేదు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు బదలీలు పదోన్నతులు నిర్వహించకపోవడం వలన,సంవత్సరాల తరబడి ఒకేపాఠశాలలో పని చేస్తూ నియామకం పొందిన దగ్గర నుంచి ఒకే క్యాడర్లో పనిచేస్తూ 317 జీవో ద్వారా నాన్‌లోకల్ పేరుతో ఇతర జిల్లాలకు విసిరి వేయడంతో కుటుంబాలకు దూరమై, ఆర్థికఅవసరాలకోసం దాచుకున్న జిపిఎఫ్ నుండి పార్ట్‌ఫైనల్స్,లోన్ల కోసం దరఖాస్తు చేసినా వాటి చెల్లింపులు లేక, సంపాదిత సెలవుల నగదు చెల్లింపు లేక డిఎలు ఇవ్వకుండా చివరికి వేతనాలు కూడా సకాలంలో చెల్లించక పోవడంతో బ్యాంకులోన్లకు సంబంధించిన వాయిదాలుచెల్లించలేక, రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసరాల ధరలను, కూరగాయల ధరలను భరించలేక, కుటుంబ అవసరాలు తీర్చలేక తీవ్రమైన మానసిక ఆందోళనతో అభద్రత భావంతో ఉపాధ్యాయులు బిక్కుబిక్కుమంటూ పనిచేస్తున్నారు. పెరిగిన ధరలు నెలవారీగా వెంటనే మధ్యాహ్నభోజన బిల్లులు అందకపోవడంవలన వారికి ఇస్తామన్న మూడువేల గౌరవవేతనంఅమలు చేయకపోవడం వలన మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులపాలై నాణ్యమైన భోజనాన్ని అందించడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన మన ఊరు, మనబడి అభివృద్ధి కార్యక్రమం, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం అందించడం, విద్యార్థులకు పుస్తకాలతోపాటు నోటుపుస్తకాలు అందించడం,ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం లాంటి అభివృద్ధికరమైన కార్యక్రమాలు ఉన్నను, క్షేత్రస్థాయిలో విద్యపట్ల పాఠశాలల అభివృద్ధిపట్ల ఇంకను ఎంతోశ్రద్ధ చూపవలసిన అవసరం ఉన్నది. కనుక ప్రభుత్వంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో చదివిజీవితంలో ఉన్నత శిఖరాలనుచేరుకొని ఆర్థికంగా బలపడిన వారు చిన్నారి స్ఫూర్తిగా పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు నడుంబిగించాల్సిన అవసరం ఉంది. ●

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రపంచవ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకుపడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నాయి. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్రనష్టం కలిగించే ప్రకృతిపరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు.విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది.పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. ప్రాణాలను రక్షించడానికి పర్యావరణాన్ని కాపాడటానికి అవసరమయ్యే అత్యవసర పరిణామమే విపత్తు.భూమి కంపించడంవలన జరిగే వైపరీత్యాలు, జలవైపరీత్యాలు, వడగాలి, అగ్ని,మహమ్మారులు, అంతరిక్షం, ప్రభావాల సంఘటనలు, సౌరజ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది.అలాగే ప్రపంచ యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం, అణుబాంబులు లాంటివి మానవ కారక విపత్తులు. విపత్తుల వల్ల వరదలు 30శాతం, తుఫానులు 21శాతం, కరవు 19శాతం, మహమ్మారి వ్యాధులు 15శాతం, భూకంపాలు సునామీలు8శాతం, భూతాపాలు 4శాతం, హిమపాతాలు 11 శాతం, అగ్నిపర్వతాలు 1శాతం, కీటకదాడులు 1శాతం నష్టాలు సంభవిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం భారతదేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో యేటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్ రిపోర్టు ప్రకారం భారత్‌లో గతమూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలుకోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటి వరకు భారతదేశంలో ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక కుండబద్ధలు కొట్టింది.20 యేళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950కోట్ల డాలర్లు (సుమారు రూ. 5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తులు పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు 20 యేళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్టపోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్‌లోయేటా 10 బిలియన్ డాలర్ల నష్టం జరుగుతోంది.మనదేశంలో భూమి వరదలకు 12 శాతం (8 శాతం) గురవుతోంది. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్రపాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవుతున్నాయి. దేశంలోని తీర ప్రాంతం విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవన వైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టిలో విశేషమైనపాత్ర పోషిస్తున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ) ఆంధ్రప్రదేశ్ (7 కి.మీ) రాష్ట్రాల్లో అధికంగా తీర ప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు,ఉప్పు నీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవవైవిధ్యం తీర ప్రాంతాల్లోఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్ఫైకోట్లమేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమతుల్యత లోపించడం వాతావరణంలో పెనుమార్పులు విపత్తులకు మూల కారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణతీరంలోని జీవవైవిధ్యానికి చేటుతెస్తూ సమస్యకు ఆజ్యంపోస్తున్నాయి. ప్రకృతివైపరీత్యాలైన తుఫానులు, వరదల్లో మృతిచెందేవారికి ప్రభుత్వం నష్టపరిహారాన్నిఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమారంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తుంది.ఈరంగం కొన్నినష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయసహకారాలను అందిస్తుంది.హరికేన్లు,దావాలనాలు,ఇతర విపత్తులు సంభవించినప్పుడు ఈ బీమారంగంసాయం అందిస్తున్నది.వైపరీత్యాలకు దారితీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరంచేయాలి.క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వవ్యవస్థ స్పందన బట్టిబాధిత ప్రజలకు భవిష్యత్తులోవిపత్తులను ఎదుర్కోగలమనే ధైర్యంకలిగించాలి.●

# ఆర్థికాభివృద్ధిలో అవినీతి పాత్ర ఎంత!


డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

అవినీతితో కూడుకున్న ఆర్థికవృద్ధి ఆర్థికాభివృద్ధి కాదు. మనదేశంలో జరుగుతున్నది అవినీతితో కూడుకున్న ఆర్థికవృద్ధి. అందుకే ప్రజలందరూ ఈవృద్ధిలో పాలుపంచుకోలేక పోతున్నారు. వృద్ధి ప్రక్రియలో సమ్మిళితం కాలేకపోతున్నారు. ఈ ఆర్థికవృద్ధి ప్రక్రియలో ప్రజలు భాగస్వామి కాలేక పెరుగుతున్న జాతీయ ఆదాయాలు తమకు దక్కకపోగా కనీస జీవనప్రమాణాలు పొందలేని స్థితిలో ఉన్నారు. అలా కాకుండా ఆర్థికాభివృద్ధి జరిగితే వృద్ధి ఫలాలు అందరికీ అందుతాయి.అప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుంది, దీనినే ఆర్థికాభివృద్ధి అనాలి. స్పష్టంగా చెప్పాలంటే ఆర్థికవృద్ధిలో స్థూల జాతీయోత్పత్తిలో లెక్కించి అదిపెరిగినట్లయితే ఆర్థికవృద్ధి జరిగిందని వీటిని ఆధారంగా చేసుకుని మనపాలకులు కూడా మన దేశం నాలుగోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థని అంటున్నారు. అయితే ఆర్థికవృద్ధిలో ప్రజల ఆయు ప్రమాణం పెరిగిందా? అక్షరాస్యత రేటు పెరిగిందా? పేదరికపు స్థాయి తగ్గిందా మొదలైన సామాజిక అంశాలు లెక్కించరు. వీటిని లెక్కించితే మనదేశం అభివృద్ధి రీత్యా నాలుగువ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ లేదా 190 దేశాలలో మన స్థానం ఏదో తెలుస్తుంది. జిడిపి రీత్యా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నదని దేశం మెరిసిపోతున్నదని ఉత్తర ప్రగల్భాలు పలికే పాలకులకు పెరుగుతున్న జిడిపి అందరికీ అందలేదు అనే విషయం బాగా తెలుసు. ఈ జిడిపిలో కొందరేవారు రకరకాల అవినీతితో దేశ జిడిపిని నొక్కేస్తున్నారని తెలిసినా జిడిపిని జనాభాతో భాగించి తలసరి కట్టేస్తే ప్రజలందరికీ తలా కొంచెం సమానంగా రాదనికూడా తెలుసు.జిడిపిఅనేది వస్తుసేవలు ఉత్పత్తిలో పెరుగుదల మాత్రమే ఇది పరిమాణాత్మకమైనది. జిడిపి ఇది గుణాత్మకమైన రీతిలో పరిశీలిస్తే లేదా లెక్కిస్తే ప్రజల జీవన సంబంధంలేనిదిగా ఉన్నందున పెరిగే జిడిపి అందరూ పొందలేక కొందరికే ఇది పోతున్నవిధానం అవినీతి మయంతో కూడుకున్నది. ఇదిదేశ సమగ్రతకు సుస్థిరతకు ఆర్థిక అభివృద్ధికి ఒక జటిలమైన సమస్య.ప్రపంచ బ్యాంకు ప్రకారం ప్రభుత్వ ఆస్తులను ఆదాయాలను ప్రైవేట్‌పరం చేయడం,అవినీతి ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వరంగ బ్యాంకులను మూతపడేదిగా చేసి ప్రైవేట్‌పరం చేస్తున్నారు. ధనికుల నుంచి వచ్చే పన్నులను తగ్గించి రాయితీకిలిచ్చి అందువలన ప్రభుత్వ ఆదాయాలు తగ్గిప్రజాసేవలు తగ్గేదిగా చేయడం కూడా అవినీతే. ఇటు ఆర్థిక అభివృద్ధిలో నిరుపేదల మమేకం కాలేక అటువంటి వనరులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం వలన ఆదాయఅసమానతలు పెరిగి పేదలు నిరుపేదలుగా మారుతున్న ముఖచిత్రమే అవినీతి.ఇక్కడ అవినీతిలో ఇచ్చేవాడు తీసుకునేవాడు ఇద్దరూ బాగుపడుతున్నారు. చెడిపోయేది పేదోడే. ఈ దోపిడీయే ఆర్థిక అభివృద్ధికి పెద్ద అవరోధంగా ఉన్నది.అవినీతితో ఆర్థిక వృద్ధి ఉంటుంది కానీ ఆర్థికాభివృద్ధి ఉండదు. ప్రజలందరికీ ఆ వృద్ధి ఫలాలు అందవు. ముఖ్యంగా పెట్టుబడుల విషయంలో అవినీతి ఒకఅవరోధంగా ఉంది. ఉత్పత్తి కార్యక్రమాలు తగ్గిపోతున్నాయి. ధనవంతులు రాజకీయాలు నిర్ణయించడమే కాకుండా బ్యాంకులను నియంత్రించడం ఉత్పత్తి కార్యక్రమాలను నియంత్రించడం వలన డెమోక్రసీ ప్లూటోక్రసీగా మారి ప్రజలు నిరుపేదలుగా ఉంటున్నారు. అవినీతి అంటే అధికారంలో నిజాయితీ లేనితనం. అవినీతి అవగాహన సూచిక 2021లో180దేశాల్లో మనదేశం 85వ స్థానంలో ఉందంటే ఆశ్చర్యమేస్తుంది. దీనివలన ప్రజల అభివృద్ధిపనుల్లో మమేకం కాలేక ఉచితాల కోసం ఎగబడుతున్నారు. అవినీతికి పేదరికానికి అవినాభావ సంబంధంఉందని ఆర్థిక నిపుణుల అభిప్రాయం. ఆర్థిక అభివృద్ధి జరిగి పేదరికం తొలగిపోయే సమయంలో అవినీతి అడ్డంగా ఉండటంతో వృద్ధిఫలాలు పేదలకు అందకుండా పోతున్నాయి.ప్రజల సొమ్ము అవినీతిసొమ్ముగా మారిపోతున్నది. ఈ అక్రమ సంపాదనతో ఆదాయఅసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అభివృద్ధి మార్గాలు మూసుకుపోతున్నాయి. వనరుల ఉపయోగంలో అసమర్థత ఏర్పడుతుంది. నైపుణ్యం తగ్గి మార్కెట్లో నిర్వీర్యం అవుతున్నాయి. ఫలితంగా జాతీయ భద్రతకే ముప్పు ఏర్పడుతున్నది. పన్ను ఎగవేతల వలన లక్షల కోట్లు ధనికులు స్వాహా చేస్తున్నారు. ప్రాజెక్టుల నిర్మాణం జాప్యం వలన కోట్లకొలదిరూపాయల ప్రభుత్వానికి నష్టం జరుగుతున్నది. విద్యుత్ శక్తి రంగంలో 50శాతం ఆదాయం అవినీతితో రాకుండాపోతున్నది.మనదేశంలో ప్రజలకు అందవలసిన సదుపాయాలలో 15శాతం అవినీతి రూపేణా దోచబడుతున్నాయని ప్రపంచబ్యాంకు అంచనా. అవినీతికి పేదరికానికి అవినాభావ సంబంధంఉన్నదని అందువలన యువత అక్రమ మార్గాలే మంచివిగా భావించి డబ్బు సంపాదనకు ఎగబడి చేయరాని పనులు చేస్తూ సమాజాన్ని అధోగతిపాలు చేస్తున్నారు. మినిస్టర్స్ బ్యూరోక్రాట్స్ అనేకస్కాముల్లో ఇరుక్కొని వేల కోట్లు ప్రజాధనాన్ని వనరులను చేజిక్కించుకొని రాత్రికిరాత్రే కుబేరుల జాబితాలో చేరుతున్నారు.నూతన ఆర్థిక విధానాలు 1991లో చేపట్టినతర్వాత ఈ ప్రక్రియ వేగం పుంజుకున్నది. సంక్షేమ రాజ్య స్థాపన లక్ష్యానికి విరుద్ధంగా దేశపాలకులు 1991లో సంస్కరణల పత్రాలపై సంతకాలు చేయడం వలన విదేశీ దాస్యం ప్రత్యక్షంగా దేశంలోకి చొరబడింది. ఫలితంగా 1995లో ఇద్దరే ఇద్దరు బిలియనీర్లు ఉన్న మనదేశంలో నేడు 169కి పెరిగారు.మీరేమన్న దేశంలో ఉద్యోగాలు కల్పించి, ప్రజల ఆదాయాలు పెంచి, పేదరికం తొలగించి తద్వారా జిడిపినిపెంచి ప్రపంచ జిడిపిలో మనదేశం వాటాను పెంచుకొని ప్రపంచ కుబేరుల సరసన నిలిచారా? 1991లో కేవలం ఒకే ఒక శాతం ప్రపంచ జిడిపిలో మన వాటా ఉండగా నేడు నాలుగు లేదా ఐదు శాతానికి మాత్రమే ఉంది. ఈ పెరిగిన జిడిపి ఎవరి జేబుల్లోకి పోయింది. ప్రపంచ పేదల్లో 1/4 వంతు పేదలు మనదేశంలోనే ఉన్నారు. అవినీతిపరులైన భారతీయులు కొందరు స్విస్ బ్యాంకుల్లో డబ్బు దాచుకున్నారని 2015-16లో ఆ బ్యాంక్ అధికారులు ఒప్పుకోవడం జరిగింది. మన ప్రధాన మంత్రి కూడా ప్రతి భారతీయుని అకౌంట్లో 15లక్షల మేర డిపాజిట్ చేస్తానని కూడా వాగ్దానం చేశారు. జూన్2021 నాటికి దేశ విదేశాలలో మన అవినీతిపరుల ఆస్తులవిలువ 30,500 కోట్లకు పైగా ఉన్నదని ప్రతిపక్షాలు కూడా వాదించాయి. ప్రతిరూపాయిని వెనక్కి తెస్తానని ఆనాడు మోడీ అన్నారు. ఇది తెచ్చి దేశాభివృద్ధికి ఉపయోగించి ఉంటే అభివృద్ధి రీత్యా మన దేశం ఎంతో అభివృద్ధి చెందేది. 1991 మునుపు ఈ దేశంలో మనవారు ప్రపంచ కుబేరులలో ఉన్నారు.ఇప్పుడు ఎంతమందికి పెరిగారు అంచనా వేస్తే ఈ అవినీతి జాడ్యం తెలుస్తుంది. ●

## గుంటూరులో సినీ ఫక్కీలో దోపిడి

**--బ్యాంకు బయటే బురిడి కొట్టించారు**

**--రూ.10లక్షలు ఎత్తుకెళ్ళిన గుర్తు తెలియని దుండగులు**



**గుంటూరు క్రైమ్, జూలై 16, ప్రభాతవార్త :** గుంటూరు పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం హెచ్‌డి ఎఫ్‌సీ బ్యాంకు దగ్గర సిని ఫక్కీలో బ్యాంకు దోపిడి జరిగింది.పట్టాభిపురం సీఐ రాజశేఖర్‌రెడ్డి అక్కడ సిసి పుటేజ్‌ను పరిశీలించి దొంగతనం జరిగిన తీరును చూసి అవాక్కయ్యారు .రూ.20ల కోసం కక్కుర్తిపడి రూ.10లక్షలు పోగోట్టుకున్నాడో వ్యక్తి.బ్యాంకులో డబ్బులు డ్రా చేసి బయటకు రాగానే చిన్న ట్రిక్‌తో దొంగలు డబ్బులు దోచుకెళ్ళారు. పాతుగుంటూరు బాలాజీ నగర్‌కు చెందిన కోసూరి హరిబాబు ఎంఎన్ ఎక్స్‌పోర్టు కంపెనీలో మూడేళ్ళుగా గుమస్తా గా పనిచేస్తున్నారు. శుక్రవారం ఉదయం ఆయన లక్ష్మీపురంలోని హెడ్‌డిఎఫ్‌సి బ్యాంకులో రూ.10లక్షలు డ్రా చేశారు.బ్యాంకు నుంచి బయటకు వచ్చి డబ్బులున్న బ్యాగ్‌ను బైక్ హ్యాండిల్‌కు తగిలించారు. స్టాండ్ తీసి బైక్ ఎక్కి అక్కడి నుండి బయల్దేరబోయాడు. ఇంతలో ఒక వ్యక్తి వెనుక నుండి వచ్చాడు. డబ్బులు కిందపడిపోయాయని చెప్పాడు.ఆయన కిందున్న రూ.20లు తీసుకునేందుకు బైక్ పైనుంచి కిందకు అలా ఒంగాడు.ఇంతలో మరో వ్యక్తి బైక్ హ్యాండిల్‌కు ఉంచిన డబ్బుల సంచిని ఎత్తుకెళ్ళాడు.అప్పటికే మరొక వ్యక్తి వాహనం స్టార్ట్‌చేసి సిద్దంగా ఉన్నాడు.ముగ్గురు కలసి అక్కడి నుండి పరారయ్యారు.వెంటనే బాధితుడు పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు.వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సీసీ పుటేజీ పరిశీలించారు.దొంగలు మాస్కులు పెట్టుకొని ఉన్నట్లు పోలీసులు తెలిపారు.అలాగే పుటేజ్ ఆధారంగా బ్యాంకులోనికి కూడా ఒక దొంగ ముందుగా వచ్చి ఎంత నగదు డ్రా చేసింది రెక్కీ నిర్వహించినట్లు గుర్తించారు పోలీసులు,ముగ్గురు వ్యక్తులు ముందుగానే ప్లాన్ చేసుకొని బ్యాంక్ దగ్గర రెక్కీ చేశారు.ఓ వ్యక్తి బ్యాంకులోనికి వెళ్ళి హరిబాబు డబ్బులుడ్రా చేస్తున్న విషయాన్ని గమనించాడు.అతడు డబ్బులు డ్రా చేసి బయటకు రాగానే ప్లాన్ అమలు చేశారు.గతంలో కూడా ఇదే తరహాలో దోపిడీ జరిగినట్లు చెబుతున్నారు .తమిళనాడుకు చెందిన గ్యాంగ్ ఈ తరహాలో చోరీలు చేస్తున్నట్లు చెబుతున్నారు.బాధితుని మేరకు కేసును నమోదు చేసిన పట్టాభిపురం సిఐ రాజశేఖర్‌రెడ్డి,పోలీసులు బృందం నిందితుల కోసం గాలిస్తున్నారు.పాత నేరస్థుల గురించి ఆరా తీస్తున్నారు.

## వైసీపీ నేతలకు దోచుకోవడంలో ఉన్నశ్రద్ధ అభివృద్ధిపై లేదు

**గుంటూరు, జూలై 16, ప్రభాతవార్త :** ప్రజలు తమకు అధికారం ఇచ్చింది దోచుకోవడానికే అన్నట్లుగా అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా ప్రజాధనాన్ని ఇసుక,మట్టి వంటి సహజ వనరులను దోచుకోవటంలో వైసీపీ నేతలు తలమునకలై ఉన్నారని గుంటూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ విమర్శించాడు.సమస్యలపై జనసేన సమరభేరి కార్యక్రమంలో భాగంగా ఆదివారం 44వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు.డివిజన్ అధ్యక్షులు పవన్ వెంకీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేరేళ్ళ స్థానిక ప్రజల్ని కలుసుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నేరేళ్ళ మాట్లాడుతూ సంక్షేమం పేరుతో అభివృద్ధిని అటకెక్కించడం శోచనీయమన్నారు.ఒక్కచాన్స్ పేరుతో జగన్‌రెడ్డి చేసిన మోసాన్ని ప్రజలు తెలుసుకున్నారని,వైసీపీకి ఎందుకు ఓటు వేశామా అన్న అపరాధ భావన ప్రజల్లో నెలకొందన్నారు.వైసీపీ అధికారంలోనికి వచ్చాక విధ్వంసమైన వ్యవస్థలన్నింటిని జనసేన అధికారంలోకి రాగానే పునర్మిస్తామని తెలిపారు.కార్యక్రమంలో పెనాన్ రీజనల్ కోఆర్డినేటర్ పార్వతి నాయుడు,జిల్లా ఉపాధ్యక్షురాలు బిట్రగుంట మల్లికా,జనసేన పార్టీ వీర మహిళా నాయకులు పాకనాటి



రమాదేవి,గుంటూరు నగర ఉపాధ్యక్షులు చింత రేణుకా రాజు,నగర ప్రధన కార్యదర్శులు ఎడ్ల నాగమల్లేశ్వంరావు,44వ డివిజన్ యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.కిరణ్, సతీష్,నవీన్,సర్దార్, సైదాబాబు ,చందు హరికిరణ్, రాధాకృష్ణ, శివమణి,నాగలక్ష్మి, రూప్‌చంద్ ,కళ్యాణ్,బెంజిమన్,వంశీ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

## వైకాపా ఓటమి భయం పట్టుకుంది

**గుంటూరు క్రైమ్, జూలై 16, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో తమపార్టీకి చెందిన సానుభూతిపరులు,కార్యకర్తల ఓట్లు తొలగిస్తున్నారని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆరోపించారు.ఆదివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజాస్వామ్యానికి దిక్సూచి అయిన ఓటుహక్కును తొలగిస్తూ జగన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు.ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో రాష్ట్రంలో లక్షల సంఖ్యలో టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారన్నారు.ఇటీవల ఎన్నికల సంఘం విడుదల చేసిన జాబితా ప్రకారం రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు పది లక్షల ఓట్లు తొలగించినట్లు పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే జగన్‌రెడ్డి ప్రతిపక్షాల ఓట్లను ప్రత్యేకించి తెలుగుదేశం పార్టీకిచెందిన సానుభూతిపరులు,కార్యకర్తల ఓట్లను తొలగిస్తున్నారని మండిపడ్డారు.ఓటర్లకు కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా వాలంటీర్ల ద్వారా ఇష్టానుసారంగా ఓట్లు తొలగిస్తున్నారని మండిపడ్డారు.నిజాయితీగా ప్రజాక్షేత్రంలో గెలిచే దమ్ములేక జగన్‌రెడ్డి ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు.అధికార పార్టీకి అనుకూలంగా ఉంటే ఓట్లు మాత్రం ఎక్కడా కూడా తొలగించడం లేదని పేర్కొన్నారు.కొంతమంది బూత్ స్థాయి అధికారులు వైకాపా నాయకులతో కుమ్మక్కై వాలంటీర్ల సహకారంతో పెద్దఎత్తున ఓట్లు తొలగిస్తున్నారన్నారు.దొంగ ఓట్ల నమోదు,ప్రతిపక్షాల ఓట్లు తీసివేతలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ను ఇటీవల కేంద్ర ఎన్నికల కమీషన్ ఢిల్లీకి పిలిచి చివాట్లు పెట్టారంటే సమస్య తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు వజ్రాయుధమైన ఓటు హక్కును పౌరులకు లేకుండా చేస్తున్న దోషులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.జగన్‌రెడ్డికి ప్రజాస్వామ్యంపై ఏమాత్రం గౌరవం ఉన్నా ఇలా దొంగ మార్గంలో గెలవాలన్న ఆలోచనలు విడిచిపెట్టి పారదర్శకంగా ఎన్నికలకు సిద్ద పడాలని సూచించారు.



## వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే.. తప్పదు జరిమానా..

**ఎ కొండూరు, జులై 16, ప్రభాత'వార్త :** ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ (సిపి) కాంతిరాణా టాటా (విజయవాడ) ఆదేశాల మేరకు తిరువూరు విజయవాడ జాతీయ రహదారి-30పై ఎ కొండూరు మండలం చీమలపాడు జంక్షన్‌లో ఆదివారం సాయంత్రం ఎస్సై రాజులపాటి అంకారావు వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులు కెపాసిటికి మించి ప్రయాణీకులను ఎక్కించవద్దని అలాగే ఓవర్‌స్పీడ్, లైసెన్స్, ఇంకా ఇతర పత్రాలు, సీటుబెల్ట్ కలిగి ఉండాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షిస్తామని ఎస్సై అంకారావు చీమలపాడు జంక్షన్‌లో వాహన చోదకులకు, డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి ఎం.ప్రభుకుమార్, పిసిలు ప్రేమ్‌కుమార్, తిరుపతిరావు పాల్గొన్నారు.

### అమరేశ్వరస్వామి ఆలయంలో

## వైభవంగా లక్ష బిళ్వార్చన

**అమరావతి, జూలై 16 ప్రభాతవార్త :** పంచారామాలలో ప్రసిద్ధిగాంచిన అమరావతిలోని బాల చాముండిక సమేత శ్రీ అమరేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం



అత్యంత వైభవంగా లక్ష బిళ్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాకినాడకు చెందిన తణికెళ్ళ బుచ్చి వెంకటశాస్త్రి - నాగమణి దంపతులు లక్ష బిళ్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలను అర్చకులు నిర్వహించారు. దేవస్థానం సుమారు 300 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేసింది. దేవస్థాన కార్య నిర్వహణ అధికారి వేమూరి గోపి ఆధ్వర్యంలో ఉప ప్రధాన అర్చకస్వామి కైతేపల్లి సుధీర్ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అన్నదానానికి పలువురు భక్తులు విరాళాలు అందజేశారు. మొత్తం రూ.22,519లు విరాళాలు వచ్చినట్లు వేమూరి గోపి తెలియజేశారు.

## రౌడి షీటర్లు,పాత నేరస్తులు సత్ప్రవర్తనతో మెలగాలి

**-అసాంఘీక కార్యక్రమాల్లో పాల్గొంటే జిల్లా బహిష్కరణ తప్పదు**

**-ఎస్పీ అదేశాలతో పలు స్టేషన్‌లలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్**

**బాపట్ల. జులై16,ప్రభాతవార్త :**

రౌడిషీటర్స్,పాత నేరస్దులు చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యక్రమాల్లో పాల్గొంటే జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనకాడేది లేదని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్ధానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో అదివారం సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ అదేశాలమేరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్‌ల పరిదిలో ని రౌడిషీటర్లకు,పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ గతంలో క్షణికావేశంలో,స్వలాభం కోసం నేరాలకు పాల్పడిన వారు చేసిన తప్పులను తెలుసుకుని తిరిగి అటువంటి నేరాలు మరళా పునరావృతం కాకుండా సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. పోలీస్ అధికారుల సూచనలు పెడచెవిన పెట్టి చట్ట వ్యతిరేక,అసాంఘీక కార్యకలాపాలలో పాల్గొంటే వారి పై పిడి చట్టం అమలు పరిచి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనకాడబోమన్నారు. పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిదిలో నివాసం ఉండే పాత నేరస్తులు,రౌడీషటర్లు పై నిరంతర నిఘా ఉంచాలన్నారు.వారు సమాజంలో గౌరవంగా జీవించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని అధికారులను అదేశించారు. జిల్లా ఎస్పీ అదేశాల మేరకు జిల్లా పోలీస్ అదికారులు వారివారి పోలీస్ స్టేషన్ పరిదిలో నివాసం వుంటున్న రౌడీషీటర్లు,పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ప్రస్తుత జీవన విధానం,వారు చేస్తున్న వృత్తి ఇతర ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకుని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా సత్ప్రవర్తనతో మెలగాలని,సమాజంలో గౌరవ ప్రదంగా జీవించాలని తెలియజేసారు.



**సమావేశంలో మాట్లాడుతున్న బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

## నరసరావుపేటలో తీవ్ర ఉద్రిక్తత

**నరసరావుపేట, జూలై 16 ప్రభాతవార్త :**

నరసరావుపేట పట్టణంలో ఆదివారం రాత్రి టిడిపి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ శ్రేణుల మధ్య ఘర్షణ జరిగింది. వాగ్వివాదంతో ప్రారంభమై తోపులాటలు, కర్రలతో దాడులు, రాళ్ల రువ్వుకోవడం, వాహనాలు ధ్వంసం కావడం, పోలీసుల లాఠీఛార్జి తదితర ఉద్రిక్తత సంఘటనలకు దారి తీసింది. కోటప్పకొండ రోడ్డులో ఓ అపార్ట్‌మెంట్‌లోని ఇంటికి సంబంధించి వివాదం ప్రారంభమైంది. రెండు రోజుల క్రితం ఇదే అంశంపై ఇరు పార్టీల మధ్య ఆరోపణలు,

**- వైకాపా - టిడిపి మధ్య ఘర్షణ**
**- పలు వాహనాలు ధ్వంసం**
**- రాళ్ళు రువ్వుకున్న ఇరువర్గాలు**
**- డిఎస్పీ ఆధ్వర్యంలో లాఠీఛార్జి...**
**- ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు**

ప్రత్యారోపణలు, విమర్శలు జరిగాయి. టిడిపి వర్గీయులు ఒక వైపు, వైకాపా శ్రేణులు మరో వైపు అక్కడకు చేరుకోవడంతో వాతావరణం పూర్తిగా వేడెక్కింది. పరస్పరదాడులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అక్కడక చేరుకొని పార్టీ శ్రేణులతోనూ, పోలీస్ అధికారులతోనూ జరిగిన సంఘటనపై మాట్లాడారు. అదే విధంగా రెండవ వైపు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పార్టీ శ్రేణులకు మద్దతు తెలిపారు. డిఎస్పీ కె.వి.మహేష్, సి.ఐ. భక్తవత్సలరెడ్డి, గ్రామీణ పోలీసులు అక్కడకు చేరుకొని ఇరువర్గాలపై లాఠీఛార్జి చేసి చెదరగొట్టారు. రెండు వైపుల వారు సవాళ్ళు..ప్రతి సవాళ్ళు చేసుకుంటూ కొన్ని గంటల పాటు సంఘటన స్థలంలో ఉన్నారు. ఇరుపార్టీలకు చెందినటువంటి వాహనాలు ధ్వంసం కాగా రెండు పార్టీలకు చెందిన వారికి రాళ్ల దెబ్బలు తగిలాయి. జరిగిన సంఘటనపై న్యాయం చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు.

**దాడులను సహించబోం : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

టిడిపి పార్టీకి చెందిన ఒకరు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి అందరికీ చెందాల్సిన ఇంటిని ఒక్కడే స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించి దాడులకు తెగపడ్డారని, ఇటువంటి వారిని సహించబోమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. తను వీరుడునని నిరూపించుకునేందుకు కర్ర తీసుకొని మహిళలపై ఆపార్టీ ఇన్‌ఛార్జి దాడికి దిగడం సిగ్గుచేటన్నారు. పెద్ద మనిషిగా ఉండాల్సిందిపోయి అమాయకులపై కర్రలతో దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. గతంలో ఈ గొడవకు కారణమైన టిడిపి నాయకుడిని వారి పార్టీ హయాంలోనే స్టేషన్ స్టేషన్ తిప్పి కొట్టించారని, అటువంటి వ్యక్తి గురించి అతని దుర్మార్గాలకు వత్తాసు పలుకుతూ టిడిపి నాయకులు



రావడం విడ్డూరంగా ఉందన్నారు. అమాయకులపై దాడి చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. గొంతులు కోస్తామని పెట్రోల్ పోసినట్లు బాధితులు తనకు తెలియజేశారని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణాన్ని ప్రతిపక్ష నాయకులు ఈ విధంగా నాశనం చేస్తున్నారని పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

**పోలీసులు న్యాయం చేయాలి : డాక్టర్ అరవింద్‌బాబు, జి.వి.ఆంజనేయులు**

తెలుగుదేశం పార్టీ నాయకులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, క్షతగాత్రులకు తగిన న్యాయం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు డిమాండ్ చేశారు. తమ పార్టీ నాయకుని ఇంటిపై అధికారపార్టీకి చెందిన వారు దాడి చేశారని తెలిపారు. అదే విధంగా కారు డ్రైవర్‌పై రాళ్ళు రువ్వడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. ఈ దాడిలో తమ వాహనాలు సైతం ధ్వంసమయ్యాయని తెలిపారు.



పోలీస్ అధికారులు అధికారపార్టీకి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. వైకాపా నాయకులు చేస్తున్న అన్యాయాలు, అవినీతిని ప్రశ్నిస్తే దాడులు చేసి భయపెడతారా అని ప్రశ్నించారు. దీనిపై ఇప్పటికే జిల్లా ఎస్పీతోనూ, పోలీస్ ఉన్నతాధికారులతోనూ మాట్లాడటం జరిగిందన్నారు. దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు డిమాండ్ చేశారు.

## ప్రత్తి పంటలో కలుపు నివారణా చర్యలు

**యడ్లపాడు, జులై 16, ప్రభాతవార్త :** కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే మొలకెత్తిన పత్తిపంటలో కలుపివిపరీతంగా రావటంతో రైతులు అందోళనకు గురవుతున్నారు. వ్యవసాయం చేయాలంటే భూమిలో ఉన్న ఒక మోస్తరు నెమ్ము కారణంగా వీలు పడే పరిస్థితులు కానరావటంలేదు. ఇటువంటి పరిస్తితులలో కలుపు నివారణకు అధికారులు, శాస్త్రవేత్తలు అందజేస్తున్న సలహాలను పాటించవల్సిందిగా వారు కోరుతున్నారు. వేసవిలో దుక్కి దున్నిన తరువాత జల్లులు పడిన తరువాత తుంగ మరియు గరిక వచ్చే నేలల్లో ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని, వాటిని నిర్మూలించు టకుగాను గ్లైఫోసెట్ అనే రసాయనాన్ని 10మిల్లీలీటర్ల చొప్పున 1లీటరు నీటిలో కలిపి గడ్డి మొక్కలు బాగా తడిసేటట్లు పిచికారి చేయాలని, అయితే దీనితోపాటు 10లీటర్ల ట్యాంకుకు 150గ్రాముల అమ్మోనియం సల్ఫేట్ కూడా కలిపి పిచికారి చేసిన తర్వాత దాదాపుగా 15రోజులపాటు భూమిని దున్నకూడదని, ఈ విధముగా చేసిన తర్వాత చక్కగా కలుపు లేకుండా దుక్కి తయరు చేసుకొని విత్తనాన్ని విత్తుకోవాలని, పెండి మిథాలిన్ అనే



**కలుపుతో నిండిన ప్రత్తిపంట**

రసాయనాన్ని ఎకరానికి 1లీ చొప్పున బిటి ప్రత్తిని నాటిన 24గంటల లోపుగా భూమిపై పిచికారి చేయాలన్నారు. దీనితో చాలి వెడల్పు అకులు కలిగిన కలుపు మొక్కలు నివారించవచ్చునని, పై రెండు పద్దతులు అనివార్యకారణాల వలన అవలంభించనప్పుడు ఫ్యారాక్వాట్ రసాయనాన్ని ఎకరాకు 1-1.5లీటర్ల చొప్పున నాటిన 25నుండి 30 రోజులకు మరియు 45నుండి60 రోజులకు రెండు దఫాలుగా పంపు నాజిల్ పై పడగ వంటి పరికరాన్ని అమర్చి సాళ్ళ మధ్య ఉన్న కలుపు మొక్కలపై మాత్రమే పడేటట్లుగా జాగ్రత్త వహించి పిచికారి చేసేకోవాలన్నారు. ఈ విధముగా రసాయనిక కలుపుమందును బిటి ప్రత్తి సాగులో వాడిన ఎడల కలుపును తక్కువ ఖర్చుతో చాలా వరకు నిర్మూలించవచ్చు అని అంటున్నారు.

## ఆటోనగర్ నిర్మాణమే ఏకైక లక్ష్యం

**పొన్నూరు,జూలై 16,ప్రభాతవార్త:** ఆటో నగర్ ఏర్పాటు చేయడమై ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక ఆటోనగర్ యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను 2019 ఎన్నికల సందర్భంలో నాలుగు హామీలు ఇచ్చానని, వాటిని పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. అందులో ఒకటి పెదకాకాని మండలంలో ఉప్పలపాడు, వెంకటకృష్ణాపురం తదితర గ్రామాలకు తాగునీటిని అందించడం, అది ఇటీవల పూర్తి చేశామన్నారు. రెండోది జీబిసి రోడ్డుపై చేబ్రోలు వద్ద కొమ్మమూరు కెనాల్‌పై నూతన బ్రిడ్జి నిర్మాణం, ఇప్పటికే టెండర్లు పిలవడం, అందుకు సంబంధించిన పేపర్ వర్క్ మొత్తం పూర్తయిందన్నారు. ఈ నెలాఖరులోపు శంఖుస్థాపన చేస్తామన్నారు. మూడోది ఆటోనగర్ దానికి కూడా త్వరలో శంఖుస్థాపన చేసి ఆటోయూనియన్ కార్మికుల చిరకాల వాంఛను తీరుస్తామన్నారు. ఇక పోతే నాలుగోది రోడ్డు విస్తరణ దానికి కూడా త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. 25సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ వీటిని గాలికొదిలేసి, ప్రస్తుతం తాను చేస్తున్నందు వల్ల తన పేరు మరుగున పడుతుందని నరేంద్ర మోకాలడ్డుతున్నారన్నారు. చిత్తశుద్ధి లేని నరేంద్రకుమార్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనక్కు తగ్గకుండా ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తానన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక జగన్మోహనరెడ్డి దేవాదాయభూములు, వక్ఫ్‌భూములను, చర్చిలకు సంబంధించిన భూములను అన్యాక్రాంతం కానివ్వమని సుప్రీంకోర్టుకే తెలిపారన్నారు. దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, ఎమ్మెల్యే కిలారి దోచుకొంటున్నారని నరేంద్రకుమార్ ఆరోపించడంలో వాస్తవం లేదన్నారు. నరేంద్రకుమార్ వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారన్నారు. నరేంద్ర అధికాలరంలో వున్నప్పుడు ఈ పనులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. తాను 2019లో నామినేషన్ వేసేటప్పుడు నామినేషన్ పత్రాలను సాక్షి శ్రీ భావనారాయణస్వామి పాద పద్మముల చెంత ఉంచి ఆయన ఆశీస్సులతో ప్రజల మన్ననలతో గెలవడం జరిగిందన్నారు. తనకున్న అమితమైన విశ్వాసంతో దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టానన్నారు. నరేంద్రకుమార్ హయాంలో దేవాలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయకలేకపోయారన్నారు. ఆటోనగర్‌కు దేవాలయం పొలాలను కేటాయించే విషయంలో కూడా నరేంద్రకుమార్ అనువంశిక ధర్మకర్తతో మోకాలడ్డే విధంగా చేశారన్నారు. తాను కానీ, తన భార్య కాని దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకే కట్టుబడి ఉన్నామన్నారు. రోడ్ల విస్తరణ, ఆటోనగర్ పూర్తి అయితే పొన్నూరు పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలోకి వెళ్తుందన్నారు.రాష్ట్రం మొత్తం రోడ్ల విస్తరణ జరుగుతుంది. ఎక్కడా డబ్బులు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. బాపట్ల, రేపల్లె, ఇటీవల ఎక్కడ రోడ్ల విస్తరణ జరిగినా, ఎక్కడా డబ్బులు ఇవ్వలేదని, నాలుగు రెట్లు టిడిఆర్ బాండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రెండు రెట్లు మాత్రమే ఇచ్చేవారని, జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యాక రెండు రెట్లను నాలుగు రెట్లకు పెంచి బాండ్లను ఇస్తున్నారన్నారు. ప్రజలకు ఏదిమంచో అది చేయాలన్నదే తమ అభిమతమన్నారు. ఆటోనగర్‌కు కూడా భావదేవుని పేరే పెడతామన్నారు. నరేంద్రకుమార్‌లాగా వారి తండ్రి, తమ్ముడు పేర్లను పెట్టబోమని స్పష్టం చేశారు. నరేంద్రకు రాజకీయం ముఖ్యమే కానీ పట్టణం అభివృద్ధి ముఖ్యం కాదని ఆయన



**సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితరులు**

చేస్తున్న ఆందోళనలు, ఆక్రందనల ద్వారా తెలుస్తుందన్నారు.ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా నరేంద్రకుమార్ చేస్తున్నారన్నారు. నరేంద్రకుమార్ తన హయాంలో చేయలేకపోయాను కాబట్టి ఎవరూ చేయకూడదనే దురుద్దేశంతోనే కోర్టుల్లో కేసులు వేయించడం, కాగితాలు అడ్డుపెట్టి ఆపడం వంటివి చేస్తున్నారు. ప్రజాభిమానం కోల్పోతున్న నరేంద్రకుమార్ ఉనికి కాపాడుకునేందుకు ధర్నాలు, కార్యాలయాల ముట్టడులు వంటివి చేస్తున్నారన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకుడు ఉస్మాన్, షేక్ మహ్మద్(మాము), నన్నపనేని సాంబశివరావు, నన్నపనేని మల్లేశ్వరరావు, షేక్ రఫీ తదితరులున్నారు.

# పోతుల సునీత దిష్టిబొమ్మ దహనం



**బాపట్ల, జులై16, ప్రభాతవార్త :** ఉమ్మడి అంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపి విభజిత రాష్ట్రానికి ముఖ్యమ ంత్రిగా చేసిన నారా చంద్రబాబు నాయుడు ను విమర్శించే స్థాయి అర్హత పోతుల సునీతకు లేదని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు అన్నారు. స్థానిక అంబేద్కర్ వి గ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం నాయకుల అద్వర్యంలో అధివారం ఎమ్మెల్సీ పోతుల సునీత దిష్టి బోమ్మను దహానం చేసారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వాఖ్యలు చేస్తూ ఆయన దిష్టిబోమ్మను దహానం చేసిన వైసిపి మహిళా అధ్యక్షురాలు పోతుల సునీత చర్యలను నిరసిసూ_త అమె దిష్టి బోమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహిళా విభాగం నాయకులు మాట్లాడుతూ ఎక్కడో తెలంగాణాలో మారుమూల ప్రాంతంలో ఉన్న నీకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఒడిపోయినా ఎమ్మెల్సీ రాష్ట్ర తెలుగు మహిళ పదవి ఇచ్చి రాజకీయ బిక్ష పెట్టిన వ్యక్తి చంద్రబాబు నాయుడుఅని అన్నారు. ఈ రోజు మీరు అనుభవిస్తున్న ఈ పదవులు, ఈ హోదా అన్ని ఆయన పెట్టిన బిక్ష నే కాని నేడు అ విశ్వాసం కూడా లేకుండా గతం మరిచి ఆయననే విమర్శించటం సిగ్గుచేటన్నారు. మహిళలకు చంద్రబాబు నాయుడు ఎటువంటి ప్రాధాన్యత ఇస్తారో వారి సంక్షేమం కోసం ఎంతగా కృషి చేశారో రాష్ట్రంలో ఉన్న మహిళలుఅ ందరికి తెలుసునన్నారు. రానున్న రోజుల్లో అధికారంలోకి రాగానే మహిళశక్తి పేరుతో మహిళల కో సం ప్రవేశపెట్టబోయే సంక్షేమ పధకాలు చూసి మీకు వెన్నులో వణుకు పుట్టి ఇలా అసత్య ప్రచారాలు చేస్తూ మహిళలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. మీ నాయకుడి వద్ద మెప్పు కోసం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల జోలికి వచ్చిన మరోసారి ఆయన గురించి పిచ్చి వాగుడు వాగిన తగిన బుద్ధి చెబుతామని తెలుగు మహిళలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకులు పల్లం సరోజిని, హైమావతి, కాగిత నాగభూషణమ్మ, గ్లోరిలట్ సౌపాటి, రుక్మిణి, రమాదేవి, నవనీతం, పద్మ, మహాలక్ష్మి, తదితరలు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షలో అద్భుతమైన పనితీరు కనపర్చిన తుమ్మలపల్లి సచివాలయం

**కర్లపాలెం, జులై16, ప్రభాతవార్త :** జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా తుమ్మలపల్లి సచివాలయం పరిదిలో ఈ నెల 17వ తేది ఉదయం 10 గంటలకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. తుమ్మలపల్లి సచివాలయం పరిదిలో తుమ్మలపల్లి, పేరలిపాడు, నర్రావారిపాలెం మొత్తం మూడు పంచాయితీలు ఉన్నాయి. ఈ సచివాలయ పరిదిలో మొత్తం 1562 కుటుంబాలు ఉండగా 1266 వివిధ రకాలైన ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేశారు. తుమ్మలప్లి సచివాలయం రికార్డు స్థాయిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఉపయోగించుకున్నారు. తుమ్మలపల్లి పంచాయితిలో మొత్తం 700 కుటుంబాలు ఉండగా 263 కుల, అదాయ, సర్టిఫి కెట్‌లు మంజూరు చేశారు. పేరలిపాడు పంచాయితి పరిదిలో మొత్తం 410 కుటుంబాలు ఉండగా 400 కుల అదాయ సర్టిఫికెట్‌లు మంజూరు చేయడం జరిగింది. నర్రావారిపాలెం పంచాయితిలో 452 కుటుంబాలు ఉండగా 550 సర్టిఫికెట్‌లు మంజూరు చేశారు. వీటన్నింటిని జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేయనున్నారు. మొత్_తం మీద రికార్డు స్థాయిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నర్రావారిపాలెం పంచాయితీ ప్రజలు ఉపయోగించుకున్నారు.

# క్రీడాకారుల ప్రతిభకు వేదికగా ఎఎస్ఎన్ ఇండోర్ స్టేడియం

## ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, జులై 16, ప్రభాత వార్త :** క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవడానికి ఒక వేదికగా ఎఎస్ఎన్ ఇండోర్ స్టేడియం ద్వారా రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాట్‌మెంటెన్ పోటీలను ప్రారంభించుకోవడం ఓ శుభపరిణామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.



ఆదివారం అమరావతి ప్లాట్స్‌లోని అన్నాబత్తుని సత్యనారాయణ ఇండోర్ స్టేడియంలో ఆంధ్రాఫ్యారీస్ తెనాలి స్పోర్ట్స్ డవల్‌పెంట్ కమిటీ ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాట్‌మెంటన్ పోటీలను ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ మునగాల శ్యామ్ క్రీడలకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అభినందించారు. తెనాలిలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే క్రీడాకారులు వారి ప్రతిభను చాటుకోవడానికి ఎఎస్ఎన్ ఇండోర్ స్టేడియం చక్కని వేదికగా తోడ్పడుతుందన్నారు. డబుల్ హార్ట్స్ అధినేత, స్పోర్ట్స్ కమిటీ ఛైర్మన్ మునగాల శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిభా వంతులైన క్రీడాకారులను గుర్తించడమే కాకుండా వారిలోని ప్రతిభను వెలుగులోకి తీసుకురావడానికి క్రీడా పోటీలు దోహదపడతాయన్నారు. అదే విధంగా రాష్ట్రంలో తెనాలికి క్రీడా రంగంలో కూడా ఒక విశిష్టమైన గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం క్రీడాకారులపైనే ఉందన్నారు. డిఎస్పీ బి.జనార్ధనరావు మాట్లాడుతూ యువతలో ఉత్సాహాన్ని నింపే క్రీడా పోటీల్లో పాల్గొనే అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, గుంటూరు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ బి.వెంకటేశ్వరరావు, హ్యాండ్‌బాల్ కోచ్ కె.నాగరాజు, డబుల్ హార్ట్స్ జనరల్ మేనేజర్ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే పిఎ సునీల్, అచ్యుత సాంబశివరావు, షటిల్ టోర్నమెంట్స్ మెంబర్స్ నాగరాజు, రాము, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడమాస ప్రాధాన్యత క్రమంలో దుర్గమ్మకు సారె సమర్పణ



**తెనాలి, జులై 16, ప్రభాత వార్త :** స్థానిక బాలాజీరావుపేట శివారులోని అయ్యప్పపురంలో ఆషాడమాస ముగింపు క్రమంలో అష్టభుజదుర్గాదేవి అమ్మవారికి సారె పంపిణీ శోభాయాత్ర కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన అయ్యప్ప దేవాలయం వ్యవస్థాపకులు దుర్భాహరిబాబు శాస్త్రి అర్చక నేపథ్యంలో దుర్గమ్మతల్లి అమ్మవారికి మహిళా భక్తులు సారెను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయం నుండి అమ్మవారిని పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. మహిళా భక్తులు విశేష సంఖ్యలో ఈ శోభాయాత్రలో పాల్గొని అమ్మవారి సేవలో తరించారు. శోభాయాత్రకు ప్రధాన ఆకర్షణగా కనకతప్పెట్లు, రాజస్థాన్ బ్యాండ్, కోలాట భజనలు ఆకర్షణగా నిలిచాయి. విశేషంగా నిర్వహించిన అమ్మవారికి ఆషాడ సారెను సమర్పించే కార్యక్రమంలో అశేషంగా మహిళా భక్తులు పాల్గొన్నారు.

# రచయిత ఆళ్ళకు కవిసత్కారం

**తెనాలి, జులై 16, ప్రభాత వార్త :** తెనాలి పట్టణానికి చెందిన కవి, రచయిత వృత్తిరీత్యా ఆర్టీసి కండెక్టర్ ఆళ్ళ నాగేశ్వరరావు విజయవాడలోని ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో ఆదివారం జరిగిన కవిసమ్మేళనంలోఆళ్ళ నాగేశ్వరరావు రచించి చదివిన శ్రీకారం చుట్టాలి అనే స్వీయ కవిత ప్రముఖుల ప్రశంసలు పొందింది. ప్రముఖ సినీ గేయరచయిత వడ్డేపల్లి కృష్ణ కుసుమ ధర్మన్న స్మారక సాహితీ సేవా కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు రాధాకుసుమలు ఆళ్ళను ఘనంగా సత్కరించారు. ఈ సాహిత్య సభలో నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు మల్లెతీగ మాస పత్రిక సంపాదకులు కలిమిశ్రీకి కుసుమధర్మన్న సాహితీ పురస్కారం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలోపలువురు సాహితీ వేత్తలు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.



# 300 మందికి వైద్య పరీక్షలు

**దుర్గి, జులై 17, ప్రభాతవార్త :** దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం జరిగింది. మాచర్ల శ్రీకృష్ణ జనరల్ హాస్పటల్ వైద్యులు డాక్టర్ గుర్రం రాజశేఖరరెడ్డి, డాక్టర్ బొమ్మిరెడ్డి స్వాతిలు వివిధ రకాల జబ్బులకు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. రాజశేఖరరెడ్డి జనరల్ మెడిసన్ విభాగంలోను, స్వాతి చిన్న పిల్లల విభాగంలో వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యశిబిరాన్ని మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్ ప్రారంభించారు. వైద్యశిబిరంలో వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ప్రస్తుతం సీజనల్ సంక్రమిస్తున్న వ్యాధులు వాటి నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర భ్ంగా ఛైర్మన్ గోపాల్ మాట్లాడుతూ వెనుకబడ్డ పల్నాడు ప్రాంతంలో ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ యస్‌యంసి ఛైర్మన్ తోటకూర వెంకటేశ్వర్లు, కటకం శ్రీనివాసరావు, సమ్రిన్ క్లీనిక్ వైద్యులు నాగూర్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య



**పొన్నూరు, జూలై 16, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక రైతు బజారులో తక్కువ ధరకు బిపిటి రకం బియ్యాన్ని విక్రయించే కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పేదలకు బిపిటి రకం బియ్యం దూరం కాకూడదనే ఉద్దేశంతోనే రైతు బజారులో షాపును ప్రారంభించి ప్రతి కుటుంబానికి 20కిలోల చొప్పున అందజేస్తున్నట్లు చెప్పారు. బహిరంగ మార్కెట్ కంటే రైతు బజారులో తక్కువ ధరకు విక్రయించడంతోపాటు నాణ్యమైన బియ్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బండ్లమూడి వీరయ్యచౌదరి ఏర్పాటు చేసిన నూతన బియ్యం దుకాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము), కొల్లేరు శ్రీనివాసరావు షేక్ అల్లాభక్షు, గోపిశెట్టి వాసు, అమిరినేని సాంబశివరావు, బొద్దులూరి రంగారావు, ఆకుల సాంబశివరావు తదితరులున్నారు.

# మండేకు ఆత్మీయ సత్కారం



**పొన్నూరు, జూలై 16, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మండే సుబ్రహ్మణ్యంకు ఆత్మీయ సాహితీ పురస్కారం లభించింది. విజయవాడలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఆదివారం జరిగిన కుసుమ ధర్మన్న సాహితీ సాహిత్య పురస్కార ప్రధానోత్సవ కవి సమ్మేళనంలో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. శ్ర జీవన రీతి అనే కవితను ఆలపించారు. కవితను ఆలపించిన సుబ్రహ్మణ్యంకు కుసుమ ధర్మన్న సాహిత్య పీఠాధిపతి కుసుమ రాధ, సినీ గేయరచయిత వడ్డేపల్లి కృష్ణ చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యంను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ బాష, ఉపాధ్యాయులు అభినందించారు.

# మహనీయుల ఆశయాలు స్పూర్తిదాయకం

## - వైకాపా జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్

**పొన్నూరు, జూలై 16, ప్రభాతవార్త:** సమాజాభ్యుదయానికి, సంఘ సంస్కరణకు కంకణం కట్టుకొని పనిచేసిన నాయకులను చరిత్ర మరవదని, అలాంటి కోవకు చెందిన వారే స్వర్గీయ బాబూ జగ్జీవన్‌రామ్, వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్క మాణిక్యవరప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని కొండముది గ్రామంలో ఆదివారం బాబూ జగ్జీవన్‌రామ్, వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ సమాజానికి ఏది మంచో, ప్రజలు ప్రభుత్వాల నుండి ఏమి కోరుకొంటున్నారో పసిగట్టి వాటిని వారికి చెందే విధంగా చేసి ప్రజల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకొన్న మహనీయులు బాబూజగ్జీవన్‌రామ్, వైఎస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు.



బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్ మాట్లాడుతూ బాబూజగ్జీవన్‌రామ్, డాక్టర్ వైఎస్ రాజశేఖరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సుపరిపాలన అందిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు పొందారన్నారు. ప్రజా సంక్షేమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని చెప్పారు. గ్రామంలో ఈ మహనీయులు విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం చాలా స్పూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించే మహద్భాగ్యం తనకు కలిగినందుకు సంతోషిస్తున్నానన్నారు. సమాజ నిర్దేశకులు, సమాజ హితులు అయిన వారిని స్మరించుకోవడం స్పూర్తిదాయకమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సముచిత స్థానం కల్పించి మహనీయుల ఆశయాలను కొనసాగిస్తున్నారన్నారు. గత టిడిపి పాలకులు ఈ వర్గాలకు ఎలాంటి స్థానాన్ని కల్పించకపోవడం వారి కుటిలత్వానికి నిదర్శనమన్నారు. ఆయా వర్గాలకు ఓటు బ్యాంకుగా వాడుకొన్నారే కానీ వారికి ప్రాధాన్యత కల్పించకపోవడం చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భవనం పద్మలీల, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, నాయకులు అంబటి వెంకటేశ్వరరావు, గూడవల్లి గంగాధరరావు, యందేటి వెంకట సుబ్బయ్య, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తొలుత అతిథులను పొన్నూరు పార్టీ కార్యాలయం నుంచి మోటర్‌బైక్ ర్యాలీతో బాణా సంచా కాలుస్తూ తీన్‌మార్ డబ్బులు వాయిస్తూ ఘన స్వాగతం పలికారు.

# ఆర్యవైశ్య సంఘాల సమాజ సేవలు శ్లాఘనీయం

**తెనాలి, జులై 16, ప్రభాత వార్త :** ఆర్యవైశ్య సంఘాలు సమాజానికి వివిధ రూపాల్లో అందిస్తున్న సేవా కార్యక్రమాల్లో ప్రధానంగా వైద్య సేవలకు తగు ప్రాదాన్యం కల్పిస్తూ ఎంతో మందికి వైద్య సేవలు ఉచితంగా అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి సత్రం కమిటీ ప్రాంగణంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో, శ్రీచక్ర సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్య నిపుణల సహకారంతో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘాలు ఇప్పటి వరకు వైద్య సేవలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తూ సమాజంలోని ముఖ్యంగా వైశ్య సామాజిక వర్గంలోని పేద, మధ్య తరగతి వర్గాలకు వైద్య సేవల ద్వారా తోడ్పాటును అందించాయని వారి సేవలను సమర్ధిస్తూ అవసరమైన సమయంలో తన వంతుగా కూడా ముఖ్యమంత్రి సహాయ నిది నుండి వైద్య సేవలకు తగు సహకారాన్ని అందించడం జరిగిందన్నారు. ఆర్యవైశ్య సంఘాల సమన్వయకర్త మద్దాలి శేషాచలం మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాలు సమన్వంతో పని చేసి ఇప్పటి వరకు నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో 15వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా పేద వర్గాలకు తోడ్పాటును అందించామన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆర్యవైశ్య సంఘాలు చేపట్టే సేవా కార్యక్రమాలకు ఎంతో మంది తమ వంతు సహకారం అందించారని, స్దానిక శాసన సభ్యులు శివకుమార్ తాము చేపట్టే కార్యక్రమాలకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నారని అన్నారు. యువజన సంఘం నాయకులు కొల్లా గురునాధగుప్తా, అనుబంధ సంఘాల ప్రతినిధులు వైద్య సేవల శిబిరానికి తమ వంతు సహకారాన్ని అందించగా శ్రీచక్ర హాస్పటల్ వైద్య నిపుణులు డాక్టర్ పృధ్వీగణేష్ కొలసాని, డాక్టర్ మిధునేశ్వర్‌రెడ్డి, కమ్మెల హరీష్, ప్రియాంక తదితర వైద్య నిపుణులు వైద్య సేవలు అందించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, వైసిపి పట్టణ అధ్యక్షులు దేసు శ్రీనివాసరావు, జవ్వాజి వెంకట కృష్ణారావు, పూర్ణచంద్రరావు, ముప్వల శ్రీనివాసగుప్తా, తూనుగుంట్ల సుబ్బారావు, సి.వి.రమణ, ఉప్పల వరదరాజుల, గొడవర్తి సాయిహరేరామ్, కొత్త రామారావు, మాలేపాటి తిరుమలేశ్వరరావు, కంకిపాటి రమేష్, నూకల భాస్కర్, అచ్యుత సాంబశివరావు, పలువురు ఆర్యవైశ్య సంఘీయులు పాల్గొన్నారు.

# పేద వర్గాలకు అండగా వైకాపా



**కారంపూడి, జూలై 16 ప్రభాతవార్త:** పేద వర్గాలకు వైసీపీ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పేటసన్నిగండ్ల గ్రామం పోతురాజు గుట్ల కాలనీకి చెందిన 11 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే పీఆర్కే ఆధ్వర్యాన వైసీపీలో చేరారు. ముస్తఫా, వేముల మల్లికార్జునరావు, షేక్ సైదావలి, మహబూబ్, బాజీ, మల్లేశ్వరి, జాను, షేక్ సిద్ధావలి, లైటింగ్ బాజి, వెంకటేశ్వర్లు, నాగరాజులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి వైసీపీలో సముచితస్థానం ఉంటుందన్నారు. టీడీపీపై విరక్తి చెంది వైసీపీలోకి వలసలు వస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమం కోసం వైసీపీ కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, ఎంపీటీసీ గాడిపర్తి రమాదేవి, పూర్ణయ్య, మీరాహుస్సేన్, చోటా కరీమ్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చిపిచ్చిగా మాట్లాడడం తగదు



**మాచర్ల, జూలై 16 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని జగ్గూభాయి అని, నువ్వెవడివి అని, మతిపోయిందా అని పిచ్చిపిచ్చిగా మాట్లాడడం తగదని జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ తాడి వెంకటేశ్వర్లు హితవు చెప్పారు. ఆదివారం వారు పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో 151 సీట్లను కైవసం చేసుకోవడమే కాకుండా జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులలో 91 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా కూడా గెలవని, ఒక్కరిని కూడా గెలిపించుకోలేని నువ్వు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిన జగనన్న ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నారు. ఫ్యాన్స్ ఉన్నారు కదా అని పిచ్చిపిచ్చిగా మాట్లాడితే రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.

# ఆదామా కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం



**మాచర్ల, జూలై 16 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో ఆదివారం ఆదామా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యాన మిర్చి రైతులకు పురుగు, తెగుళ్ల మందులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పరుగు మందుల వాడకంపై రైతులకు వివరించారు. కంపెనీకి చెందిన మాస్టర్ కాప్, ట్రాసిడ్ అనే కొత్త మందుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదామా కంపెనీ ప్రతినిధులు, మాచర్ల నియోజకవర్గంలోని రైతులు పాల్గొన్నారు.

# భూపోరాట యోధుడు సీపీఐ ఆదినారాయణ వర్ధంతికి సన్నాహాలు



**కారంపూడి, జూలై 16 ప్రభాతవార్త:** భూపోరాట యోధుడు సీపీఐ ఆదినారాయణ వర్ధంతికి మండల కేంద్రమైన కారంపూడిలో సీపీఐ నేతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈనెల 18వ తేదీన కారంపూడిలోని సీపీఐ ఆదినారాయణ కాలనీలో 18వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. వైద్యునిగా, భూపోరాట యోధునిగా డాక్టర్ ఎం ఆదినారాయణ పేదల హృదయాల్లో ఇప్పటికీ చిరస్థాయిగా నిలిచారు. పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామంలో సామాన్య కుటుంబంలో జన్మించారు. కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎస్ఎల్‌సీ వరకు విద్యను అభ్యరించారు. ఆయుర్వేధ వైద్యశాలలో విద్యను పూర్తి చేసుకొని తన స్వగ్రామం గుత్తికొండలో ప్రజా వైద్యశాలను ఏర్పాటు చేసి వైద్య సేవలందించారు. కమ్యూనిష్టు బావాలతో ఉన్న ఆదినారాయణ సీపీఐ పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. పేద వర్గాలకు అండగా ఉంటూ అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అక్కడి నుంచి కారంపూడి వచ్చిన ఆయన వైద్యశాలను కొనసాగిస్తూ శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో కార్మికుల కోసం ఏఐటియూసీ యూనియన్‌ను స్థాపించి కార్మికులకు అండగా నిలిచారు. అడవులు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు గోశాలలో అటవీ శాఖాధికారులతో సంప్రదించి వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేసి కమిటి ఛైర్మన్లుగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారికి అప్పగించారు. దుర్గి మండలం అడిగొప్పుల, పిడుగురాళ్ల మండలం గుత్తికొండ, జూలకల్లు, కారంపూడి, బొల్లాపల్లి మండలాల ప్రజలకు వైద్య సేవలందిస్తూ వైద్యునిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు. వినుకొండ రోడ్డులోని చెన్నకేశవస్వామి మాన్యం భూమిని రెవెన్యూ, దేవాదాయ శాఖాధికారులతో సంప్రదించి దేవాదాయ భూమిని రెవెన్యూ శాఖ ద్వారా కొనుగోలు చేయించి 1995 సంవత్సరంలో 510 మంది నిరుపేదలకు నివేశన స్థలాలు కల్పించిన ఘనత ఆదినారాయణకే చెందుతుంది. 2006 సంవత్సరంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు రావడంతో గ్రామ ప్రథమ పౌరునిగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో గుండెపోటు కారణంగా జూలై 18, 2006వ తేదీన మృతిచెందారు. ఆయన మృతికి సంతాపంగా చెన్నకేశవ కాలనీని సీపీఐ ఆదినారాయణ కాలనీగా గ్రామ పంచాయతీలో తీర్మాణం చేశారు. ఆయన పేరుతో స్థూపాన్ని కూడా నిర్మించారు. ఆయన మృతిచెంది పద్దెనిమిది సంవత్సరాలు కావొస్తుండడంతో వైద్యునిగా, కార్మిక కర్షక నాయకునిగా పేద హృదయాల్లో ఇప్పటికీ నిలిచారు. వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు కుటుంబసభ్యులు, సీపీఐ నేతలు సన్నాహాలు చేస్తున్నారు.

# సన్న, చిన్నకారు రైతుల కోసం వైఎస్సార్ జలకళ



**కారంపూడి, జూలై 16 ప్రభాతవార్త:** సన్న, చిన్నకారు రైతుల కోసం ప్రభుత్వం వైఎస్ఆర్ జలకళ పథకం ప్రవేశపెట్టిందని ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చింతపల్లి గ్రామంలో జలకళ పథకం ద్వారా నూతనంగా ఏర్పాటు చేస్తున్న బోరు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ జలకళ పథకం కింద మొదటి విడత 70 బోర్లు మంజూరయ్యాయన్నారు. కారంపూడిలో 31, భట్టువారిపల్లెలో 12, ఒప్పిచర్లలో 6, గాదెవారిపల్లెలో 2, చినగార్లపాడులో 2, పెదకొదమగుండ్లలో 10, పేటసన్నిగండ్లలో 6, కాకానివారిపాలెంలో 2 చొప్పున బోర్లు మంజూరయ్యాయని, పేద రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకే వైఎస్ఆర్ జలకళ పథకం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. జలకళ ద్వారా బోరు వేయించి విద్యుత్ సౌకర్యంతోపాటు మోటారు అందించనున్నట్లు తెలిపారు. మండలంలో ఐదెకరాలలోపు రైతులు వైఎస్ఆర్ జలకళ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, చిన్ని, సూరె వెంకటేశ్వర్లు, ఆశం విజయభాస్కరరెడ్డి, పలిశెట్టి ఆంజనేయులు, శ్రీనివాసరావు, మర్రి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# రల్డ్ స్నేక్స్ డే



**విజయపురిసౌత్, జూలై 16 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ గ్రామంలో ఆదివారం న్యాచర్ బయోడైవర్శిటీ కన్సర్వేషన్ సొసైటీ ప్రెసిడెంట్ బి.మహేష్, సెక్రటరీ యు.మధు, అటవీశాఖ అసిస్టెంట్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వివిధ రకాలు అయినటువంటి పాములను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉరే మధు, మహేష్‌లు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా ఇళ్ళల్లోకి పాములు ప్రవేశిస్తే వారికి ఫోన్ చేస్తే వచ్చి పట్టుకుని వాటిని సురక్షితమైన ఆవాస ప్రాంతాలలో విడుదల చేస్తామని తెలియజేశారు. ప్రెసిడెంట్ బి.మహేష్ మాట్లాడుతూ మానవ పరిసర ప్రాంతాల్లో ఏ సమయంలో అయిన తమ ఇళ్ళల్లో కానీ చుట్టూ పరిసర ప్రాంతాలలో కానీ పాములు ప్రవేశిస్తే 7382125558, 9591472568 ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేస్తే వెంటనే వచ్చి పాములను సురక్షితంగా పట్టుకుంటామని తెలియజేశారు. అనంతరం వారు పట్టిన పలు రకాలైన సర్పాలను నాగులవారం పరిధిలోని బొయ్యారం పరిసర ప్రాంతాలలో అటవీశాఖ అసిస్టెంట్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సుమారుగా 25 పాములను వదలడం జరిగింది.

## శ్రీశైలం కమ్మసత్రం అధ్యక్ష, కోశాధికారులుగా ఎన్నికైన తేళ్ల సుబ్బారావు, ముత్తినేనిలకు ఘన సత్కారం

**చిలకలూరిపేట, జులై16, ప్రభాతవార్త:** చిలకలూరిపేట కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని రోటరి కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం సాయంత్రం ఏర్పాటుచేసిన కాకతీయ సేవాసమితి సర్వసభ్య సమావేశంలో శ్రీ శైలం కమ్మసత్రం నూతన అధ్యక్ష, కోశాధికారులుగా ఎన్నికైన తేళ్ల సుబ్బారావు, ముత్తినేని వెంకటేశ్వరు ్లకు ఘన సత్కారం చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటుచేసిన సభలో తేళ్ల సుబ్బారావు, ముత్తినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ శైలం కమ్మసత్రం ద్వారా ప్రతి సంవత్సరం పేద విద్యార్దులకు ఉభయ రాష్ట్రాలలో కోటి రూపాయిలతో ఉపకార వేతనాలను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఇస్తున్నామని వివరించారు. ఈ సందర్బంగా కమ్మసత్రం కోశాధికారి ముత్తినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిలకలూరిపేట కాకతీయ సేవాసమితి స్దలంలో విద్యార్దులకు ఉచితంగా హస్టల్ నిర్మించేదానికి హైదరాబాద్‌కు చెందిన కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో నిధులు సమకూరుస్తామని ఈ సందర్బంగా వివరించారు. త్వరలో వారి వద్దకు స్దానిక కాకతీయ సేవాసమితి సభ్యులు వస్తే వారితో సంప్రదించి తప్పనిసరిగా హస్టల్ నిర్మాణానికి తన సహకారం అందిస్తానని ముత్తినేని తెలిపారు. అనంతరం వారిద్దరిని కాకతీయ సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు పోట్రు పూర్ణచంద్రరావు, దండా గోపి, కాకతీయ సేవాసమితి కోటి రూపాయిలు విలువచేసే ఎకరం పొలం విరాళంగా ఇచ్చిన గుంటు మస్తానయ్య, రోటరి సెంటినరీ గవర్నర్ జాష్టి రంగారావు, రోటరి డైరక్టర్ కందిమళ్ల అంజిబాబు, కాకతీయ సేవాసమితి నాయకులు ఈదర వెంకట్రావు, గుంటు హరిబాబు, గోపాళం నాగేశ్వరరావు, అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణచంద్రరావు, కొడాలి నాగేశ్వరరావు, ముప్పసాని ఆదినారాయణ, గుంటు కోటేశ్వరరావు, సాదినేని కోటేశ్వరరావు, కక్కెర నాగేశ్వరరావు, ధూళిపాళ వెంకట్రావు, తొండెపు వెంకయ్య, వలేటి నాగేశ్వరరావు, నాగబైరు శ్యాం, ఆరె మల్లిఖార్జునరావు, రోటరిక్లబ్ అధ్యక్షులు కాపు వెంకట్రావు, డైరక్టర్లు దండా లక్ష్మి నారాయణ, తోటకూర వెంకటనారాయణ, తొట్టెంపూడి వెంకటేశ్వరరావు, పెంటేల అచ్చియ్య, కరణం వెంకటశివ తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు.



## రోటరి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, మందులు పంపిణీ

**చిలకలూరిపేట, జులై16, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యం లో పట్టణంలోని రోటరి కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం రోటరి 3150 జిల్లా అధికారిక కార్యక్రమం మాతా శిశు ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా పలువురు గర్భిణీ స్త్రీలకు స్దానిక గైనకాలజిస్ట్ కందిమళ్ల తేజస్విని చేతులమీదుగా పౌష్టికాహారం, ఐరన్, కాల్షియం టాబ్లెట్స్, టానిక్‌లను అందచేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారంతో పాటు పండ్లు, ఫలాలను చిలకలూరిపేట రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాపు వెంకట్రావు, ఆళ్ల వేమనరెడ్డిలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రోటరి డైరక్టర్లు తోటకూర వెంకటనారాయణ, కందిమళ్ల అంజిబాబు, పెంటేల అచ్చియ్య, తాళ్ల అంజిరెడ్డి, దండా లక్ష్మినారాయణ, కారుమంచి శివరావు, హరిదాసుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు, కార్మికులకు ఉచిత భోజన సదుపాయం

**చిలకలూరిపేట, జులై16, ప్రభాతవార్త:** నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భాష్యం ప్రవీణ్ ఆర్ధిక సహకారంతో పట్టణంలోని కళామందిర్ సెంటర్, రైతుబజార్ ఎదురుగా ఉన్న రెండు అన్న క్యాంటిన్లలో ఆదివారం పేదవారికి, కార్మికులకు, యాచకులకు ఉచితంగా భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి రామారావు, కాటా శ్రీధర్, కందిమళ్ల హరిబాబు, షేక్ బాజీవలి, షేక్ అబ్దుల్ మజీద్, సునీల్, పి శివశంకర్, గాలం కోటేశ్వరరావు, పొన్నం రామాంజనేయులు, కె కోటయ్య, డికోటేశ్వరరావు, కె సాయిక్రిష్ణ, డి గణేష్, చుండి సురేష్, కె వసంత్ తదితరులు పాల్గొన్నారు.



## యడవల్లిలో మా భూములను మేమే దున్నుకుంటాం

**రాష్ట్ర కౌలు రైతు సంఘం అధ్యక్షుడు వై రాధాకృష్ణ**

**చిలకలూరిపేట, జులై16, ప్రభాతవార్త:** మండలంలోని యడవల్లి గ్రామంలో భూములు కోల్పోయిన దళిత రైతులు తమకు ప్రత్యామ్నాయం లేకపోవడంతో పసు ్తులుండాల్సి న పరిస్దితులలో, పనికి ఆహార పధకం సక్రమంగా అమలుకావడంలేదని, ఉరిలో ప్రస్తుతానికి పనులు లేకపోవడంతో వలసలు పోవలసి వస్తుందని, అక ్కడకూడా సరిగా పనులు లేవని ఆ రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం తీసుకున్న మా దళిత భూములు బదులుగా భూములు ఇవ్వాలని, లేదా నష్టపరిహారం ఇవ్వాలని అంతవరకు మా భూములను మేమే దున్నుకుంటాం అనే కార్యక్రమాన్ని ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం కెవిటిఎస్, ఎంఆర్‌పిఎస్ నాయకుల మద్దతుతో పొలం దున్నే కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌలు రైతు సంఘం అధ్యక్షుడు వై రాధాకృష్ణ, కారి ్మక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయలపాటి శివనాగరాణి, కెవిపిఎస్ పల్నాడుజిల్లా ్ల కార్యదర్శి జి రవిబాబు, వ్యవసాయ కారి ్మక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి యం లక్ష్మీశ్వరరెడ్డి, సిఐటియు నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, ఎం విల్సన్, ఫైరోజ్, కాకాని రోశయ్య, ఎంఆర్‌పిఎస్ పల్నాడు జిల్లా కన్వీనర్ అద్దంకి బాబు, పట్ట ణ అధ్యక్షుడు కె కుమార్, దళిత నాయకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## సాతులూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

**నాదెండ్ల, జులై16, ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు గ్రామంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా కంటివైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 320 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నిర్వహించిన పరీక్షలలో సమస్యలున్నవారిని గుర్తించి వారందరికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ సభ్యులు ఈదర కోటయ్య స్వామి, కూరపాటి ఆంజనేయులు, షేక్ మస్తాన్‌వలి, యర్రం నేని వాసు, బంటుపల్లి వెంక ట్రావు, బోడా రాజ, తాతినేని రజిని పాల్గొన్నారు.



## కాపు జెసి పట్టణ అధ్యక్షురాలిగా ఏకాంబరం సునీత నియామకం

**చిలకలూరిపేటటౌన్, జులై16, ప్రభాతవార్త:** కాపు జెసి పట్టణ అధ్యక్షురాలిగా పట్టణంలోని రాగన్నపాలెంకు చెందిన ఏకాంబరం సునీతను నియమిస్తూ రాష్ట్ర కాపు జెసి కమిటి చైర్మన్ ఎ శ్రీనివాస నాయుడు ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.



## చెస్ క్రీడతో జ్ఞాపకశక్తి మెరుగుదల

**మాచర్ల, జూలై 16 ప్రభాతవార్త:** చెస్ క్రీడతో జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ అన్నారు. వాసవీక్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యాన ఆదివారం మాచర్ల పట్టణంలోని కోదండ రామాలయంలో మాచర్ల పట్టణంలోని పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన చైర్మన్ కిషోర్ ఈ పోటీలను ప్రారంబించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన జాషువా మాగ్నస్, రెండో బహుమతిని సెయింట్ ఆన్స్ స్కూల్‌కు చెందిన శాన్లీ మోజేస్, మూడో బహుమతిని ఆదర్శ్ స్కూల్‌కు చెందిన షేక్ అర్షక్‌లు సాధించారు. అనంతరం వీరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఒరుగంటి చెన్నకేశవరావు, మేడం నాగేశ్వరరావు, తిరువీధుల వెంకట నాగేశ్వరరావు, బ్రహ్మారావు, గంగిశెట్టి రాధాకృష్ణమూర్తి, బచ్చు రాజ్‌కుమార్, వెంకటలక్ష్మి, బాలబోయిన పాపారావు, ఉప్పలపాడు జాని, చెస్ మాస్టర్ కిరణ్ పాల్గొన్నారు.




# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**నరసరావుపేట, జూలై 16 ప్రభాతవార్త :** ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 24వ వార్డు పరిధిలో ఉన్న ప్రశాంతి నగర్ పరిధిలో ఉన్న సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జగనన్న సురక్షతో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. 24వ వార్డులో రూ.8.30 కోట్లతో సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందించామని తెలియజేశారు. అదే విధంగా రూ.2.51 కోట్లతో సి.సి.రోడ్లు, డ్రైయినేజీలు, కల్వర్టులు, మనబడి ద్వారా నాడు - నేడు పథకం, బిసి కమ్యూనిటీ హాలు తదితర అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష క్యాంప్‌లో ఆదాయ, కుల, జనన, మరణ తదితర 11 రకాల సర్టిఫికెట్లను పైగా ఖర్చు లేకుండా లబ్దిదారులకు అందజేస్తున్నామన్నారు. దరఖాస్తు చేసుకున్న అతి కొద్ది సమయంలోనే అర్జీలను పరిశీలించి ధృవీకరణ పత్రాలను అందజేస్తున్నామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్‌రావు, పార్టీ నాయకులు, పార్టీ ఇన్‌ఛార్జిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అన్ని రంగాలలో వైకాపా ప్రభుత్వం విఫలమైంది

**: నాగోతు శౌరయ్య**

**నకరికల్లు, జూలై 16 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని రంగాలలో వైకాపా ప్రభుత్వం విఫలమైందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. ఆదివారం ఆయన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. అభివృద్ధి పూర్తిగా కనిపించకుండా పోయిందన్నారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థలే గొప్ప ఘనకార్యమంటూ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు హయాంలో జరిగిన ఆయా రంగాల అభివృద్ధిని ప్రస్తుతం తన ప్రతిభగా చెప్పుకునేందుకు ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టిడ్కో ఇళ్ళను పేద ప్రజల కోసం తెలుగుదేశం నిర్మించిందని గుర్తు చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు గడుస్తున్నా ఎందుకు వాటిని లబ్దిదారులకు అందించలేదని ప్రశ్నించారు. అదే విధంగా రైతులకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. ఆర్‌బికేలు గొప్పగా చెప్పుకోవడానికి మాత్రమే ఉన్నాయన్నారు. రైతులకు వాటి వలన జరిగిన మేలు ఇసుమంతైనా లేదన్నారు. రెండు మూడు నెలల క్రితం అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ ఇంతవరకు విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాలకు సంబంధించి ప్రభుత్వం నుండి అన్నదాతలకు ఎటువంటి చేయూత, ప్రోత్సాహం లభించలేదన్నారు. పైగా నకిలీ విత్తనాలు పెద్ద ఎత్తున చలామణిలో ఉన్నా పట్టించుకునేవారు లేరని ఆయన విమర్శించారు. రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో పూర్తిగా ప్రైవేట్ వ్యాపారులపై రైతులు ఆధారపడే పరిస్థితి నెలకొందన్నారు. ఖనీసం రైతులకు సంబంధించి నీటి తీరువా చెల్లించేందుకు సైతం సరైన విధానాన్ని ప్రభుత్వం అమలు చేయని పరిస్థితి నెలకొందన్నారు. పల్నాడు జిల్లాలోని పలు పట్టణాలతో పాటు గ్రామాలలోనూ ఇప్పటికే నీటి ఎద్దడి ప్రారంభమైందని, అది తీవ్ర స్థాయికి చేరుతుందని, అయినా ప్రత్యామ్నాయ చర్యలను తీసుకునేవారే లేరని ఈ సందర్భంగా నాగోతు శౌరయ్య ఆందోళన వ్యక్తం చేశారు.



## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

**నకరికల్లు, జూలై 16 ప్రభాతవార్త :** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నకరికల్లులో ఆదివారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భగత్‌సింగ్ భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు మస్తాన్‌వలి, నవజ్యోతి, వై.వెంకటేశ్వరరావు, ఖలీల్, అహ్మద్, చిన్న, జాను, గోదా బాల, జిలానీ, మాణిక్యరావు, సైదా తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి పౌర స్మృతి ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. మతాలు, కులాల మధ్య బిజెపి చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనధర్మం అమలు చేయాలని పన్నారం పన్నుతున్నారని విమర్శించారు. సమానత్వ సమాజం కోసం అన్ని మతాల వారు దీనిని వ ్యతిరేకించాలన్నారు. ఈ కార ్యక్రమంలో నాయకులు కోట నాయక్, షేక్.సైదా, షేక్.హుస్సేన్ తదితరులు నాయకత్వం వహించారు.



## అరుణాచల గిరి ప్రదక్షిణకు సూపర్ లగ్జరీ బస్సు

**నరసరావుపేట, జూలై 16 ప్రభాతవార్త :**

మహా పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షిణకు నరసరావుపేట బస్టాండ్ నుండి సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి ఆదివారం తెలియజేశారు. ఆగస్టు 1వతేదీన మహా పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణకు సంబంధించి ప్రత్యేక బస్సు సర్వీసును భక్తులు వినియోగించుకోవాలన్నారు. బస్సు ఈ నెల 30వతేదీన రాత్రి 10 గంటలకు బయల్దేరి వెళ్తుందన్నారు. 31వ తేదీన శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శించుకొని 1వతేదీ ఉదయం అరుణాచలం వెళ్తుందని తెలియజేశారు. అరుణాచలేశ్వరుని దర్శనం అయిన తర్వాత గిరి ప్రదక్షిణ ముగించుకొని 2వతేదీ ఉదయం 5 గంటలకు నరసరావుపేటకు చేరుతుందన్నారు. ఒక్కొక్కరికి రూ.2750లుగా బస్సు టిక్కెట్ ధర నిర్ణయించినట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలియజేశారు.

## ఇస్సపాలెం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, జూలై 16 ప్రభాతవార్త :**

మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి ప్రత్యేక కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆషాడమాసం ఆఖరి ఆదివారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి శాకాంబరి ప్రత్యేక అలంకరణ చేశారు. అదే విధంగా విశేష అభిషేకాన్ని నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. భక్తులు అమ్మవారికి ఆషాడమాస సారె సమర్పించారు. అమ్మవారికి పొంగళ్ళు సమర్పించారు. ఆలయ ఆవరణలో చండీ హోమం నిర్వహించారు. 700 మందికి పైగా అన్న ప్రసాద వితరణకు హాజరైనట్లు ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి తెలియజేశారు.



## సాగర మాత ఆలయంలో భక్తుల సందడి

**విజయపురిసౌత్, జూలై 16 ప్రభాతవార్త :**

విజయపురిసౌత్ సాగరమాత ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు సాగర్‌మాత పుణ్యక్షేత్రానికి తరలివచ్చారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే సాగరమాత ఆలయంలో భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు.

ఉదయం భక్తులు కృష్ణా నదిలో స్నానమాచరించి ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యబలి పూజ కార ్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో తేరూ ప్రదక్షణ నిర్వహించారు. ఆ తరువాత జపమాల క్షేత్రంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఏపీ చర్మకార సేవా సంఘం సమావేశం

**శావల్యాపురం, జులై16, ప్రభాతవార్త:** మండలంలోని కారుమంచి గ్రామంలో ఏపీ చర్మకార సేవా సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు మల్లవరపు రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మంజూరైన నిధులతో చర్మకార, డప్పుకళాకారులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. యువకులకు లెదర్ గూడ్స్ తయారీ ఫుట్వేర్ తయారీలో శిక్షణ ఇప్పించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. లెదర్ పార్కులు నిర్మించి ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జుంజు యోహాను, దారా ఆశీర్వాదం, రమణమ్మ, విజయకుమారి, దేవి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినికి లాప్టాప్ పంపిణీ

**పెదకూరపాడు, జూలై 16 ప్రభాతవార్త :** పెదకూరపాడు గ్రామానికి చెందిన గోగులపాటి వెంకటేశ్వర్లు కుమార్తె షైనీ బిటెక్ విద్యాభ్యాసానికి లాప్టాప్ ఆవశ్యకతను గుర్తించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సూచన, సహకారంతో ప్రవాస భారతీయులు హుస్సేన్‌నగరం గ్రామస్తుడు మాగులూరి భానుప్రకాష్ ఆధ్వర్యంలో లాప్టాప్‌ను అందించారు. తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మండల టిడిపి అధ్యక్షులు అర్తిమళ్ల రమేష్, నరసరావుపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి గుడిపూడి చిన్నరాజు, నియోజకవర్గ తెలుగుయువత నాయకులు మేదరమెట్ల సౌమిత్, త్రిశక్తి పీఠం ఆలయ శాశ్వత ధర్మకర్త పొట్టి నాగమల్లేశ్వరావులు ఆదివారం లాప్టాప్‌ను సమకూర్చి ఫౌండేషన్ నిర్వాహకులు మాగులూరి కృష్ణారావు, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్ వడ్లమూడి అప్పారావు, ఉప సర్పంచ్ జాగర్లమూడి రఘు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెల్లలచెరువు సురేష్, పమిడాల వెంకటరావు, గుడిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్యస్వామి ఆశ్రమంలో మాస శివరాత్రి పూజలు

**పెదకూరపాడు, జూలై 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో ఆదివారం అవధూత అయోధ్యస్వామి ఆశ్రమంలో మాస శివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు చరణ్ శర్మా, ఆదిత్యా శర్మా పాల్గొని 6 గంటలకు గణపతి పూజతో ప్రారంభించి భక్తులచే శివలింగానికి, అయోధ్యస్వామి విగ్రహానికి భక్తులచే మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, స్వామివారికి అష్టోత్తర నామం, బిల్వ పూజ, పంచామృత అభిషేకాలు, వివిధ రకాల పూజలు నిర్వహించి భక్తులచే గురు చరిత్ర పారాయణం, లలితా సహస్రనామం అనంతరం భజన వలి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతోత పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కమిటీ నిర్వాహకులు తాటి రామకృష్ణ, కోటేశ్వరమ్మ, స్వతంత్ర భారతి సుబ్బారావు, వెంకయ్యస్వామి, సామ్రాజ్యం, సీతమ్మ, సాయి తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మండల బీసీ సెల్ కన్వీనర్‌గా మస్తాన్‌రావు

**పెదకూరపాడు, జూలై 16 ప్రభాతవార్త :** పెదకూరపాడు మండల వైకాపా పార్టీ బిసి సెల్ కన్వీనర్ గా మండల పరిధిలోని కంభంపాడు గ్రామానికి చెందిన యామర్తి మస్తాన్‌రావును నియమించినట్లు మండల వైకాపా కన్వీనర్ ఎస్.కె.మస్తాన్‌షరీఫ్ తెలిపారు. అనంతరం మస్తాన్‌రావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తనను కన్వీనర్‌గా నియమించడం పట్ల శంకరరావుకు అభినందనలు తెలిపారు. మండలంలోని 20 గ్రామాల్లో ఉన్న బీసీలను కలుపుకొని వైకాపా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మండలంలోని వైకాపా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## వైభవంగా రేణుక అంకమ్మ తల్లి వేడుకలు

**పెదకూరపాడు, జూలై 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బుచ్చిపాలెం గ్రామంలో ఆదివారం అనాది నుంచి వస్తున్న రేణుక అంకమ్మ తల్లి వార్షికోత్సవ పూజను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ డప్పు వాయిద్యాలతో ఉదయం 6 గంటలకు మహిళా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చండీ హోమం, కుంకుమ పూజ నిర్వహించి భక్తులచే లలితా సహస్రనామం, భజన వలి సంస్కృతి కార్యక్రమాలలో భాగంగా మొక్కపాటి బ్రహ్మం కోలాటం భజన భక్తులను ఆకట్టుకున్నారు. పరిసర ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని రేణుక అంకమ్మ కృపకు పాత్రులయ్యారు. ఈ కార ్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పరుచూరి నాగబాబు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు ఐదు వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శంకర కంటి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**అచ్చంపేట, జూలై 16 ప్రభాతవార్త :** పేదలకు ఉచితంగా నేత్ర వైద్యం అందించడం చాలా గొప్ప విషయమని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శంకర కంటి ఆసుపత్రి వారు ఏర్పాటు చేసిన మెగా కంటి శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం శంకర ఆసుపత్రి వారు చేస్తున్న సేవలు ఎంతో మందికి ఆదర్శమన్నారు. అసుపత్రులకు వెళ్లి ఖరీదైన చికిత్సలు చేయించుకోలేని వాళ్ళు శంకర ఆసుపత్రి వారి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. 25 సంవత్సరాలుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్న హనుమయ్యని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యం కోసం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టి వైద్యాన్ని కూడా ఇంటి ముందుకు తెచ్చిందన్నారు. గ్రామాల్లో హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. మనిషి శరీరంలో కళ్ళు చాలా ముఖ్యమైనవి. మన తదనంతరం నేత్రదానం చేయడం వల్ల మరొకరికి జీవితాన్ని ఇచ్చిన వాళ్లమవుతామన్నారు. శంకర కంటి ఆసుపత్రి వారు అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని నాణ్యమైన వైద్యం అందుకోవాలని సూచించారు.



## ఆహార నియంత్రణలోనే ఆరోగ్యం ఉంది

**గుంటూరు కల్చరల్, జూలై 16, ప్రభాతవార్త :** ఆహార నియంత్రణలోనే ఆరోగ్యం ఉందని మనం ఇష్టానుసారం ఆహారం తీసుకొని ఆరోగ్యగం బాగుండాలని భావిస్తే కుదరదని ప్రముఖ న్యూ ్యరాలజిస్టు డాక్టర్ ఎస్.కుమార్‌వేలు ఆరోగ్యసభలో అన్నారు. మనం పనిచేసే దాన్ని బట్టి ఆహారాని ్ని తీసుకోవాలని, పిల్లలు, బరువు పనులు చేసేవారు, గర్భిణీలు కొంచెం ఎక్కువగా ఆహారం తీసుకోవాలీ కానీ మిగిలిన వారు ఆహారం తగు మోతాదులో తీసుకోవాలని లేకుంటే శరీరంలో కొవ్వు పెరుగుతుందన్నారు. పీచుపదార్థం ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకుంటూ రెండవపూట పండ్లు తీసుకుంటే మంచిదన్నారు. బ్రెయిన్‌కు రక్త ప్రసరణ సరిగాలేకపోతే బ్రెయిన్ స్ట్రోక్ సమస్య ఉత్పన్నమవుతుందని మూతి వంకరపోవడం, చేతుల కాళ ్ళ చచ్చుపడటం లక్షణాలు కనబడిన వెంటనే 4.30గంటల్లోపు వైద్యం అందాలని ఆకాల వ్యవధిని గోల్డెన్ అవర్ అని అంటారని తెలిపారు. సభ్యులు అడిగిన సందేహాలు నివృత్తి చేశారు. సమావేశానికి ఎంవిఎస్ ప్రసాద్, టి.నారపరెడ్డి, సిహెచ్ అంజిరెడ్డి, ముఖ్యఅతిధులుగా విచ్చేయగా టి.వి.సాయిరామ్, ఆరోగ్యసభకు కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఆరోగ్యసభానంతరం డాక్టర్ కుమారవేలును సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# ప్రాజెక్ట్ కె టైటిల్, గ్లింప్స్

## అమెరికాలో జూలై 20న, ఇండియాలో జూలై 21న విడుదల

రెబల్ స్టార్ ప్రభాకర్, క్రియేటివ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్‌ల అత్యంత ప్రతిష్టాత్మక ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం, ప్రాజెక్ట్ కె అనేక ఆకర్షణలతో ఇప్పటికే దేశ వ్యాప్తంగా సందడి చేస్తోంది. ప్రాజెక్ట్ కె అత్యంత ఖరీదైన ఇండియన్ సినిమా, ఇండియన్ సూపర్‌స్టార్స్ ఈ చిత్రంలో అలరించనున్నారు. అమితాబ్‌బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటానీ, ప్రభాస్‌తో స్కీన్ స్పేస్‌ను పంచుకోనున్నారు. ప్రాజెక్ట్ కె శాన్ డియాగో కామిక్=కాన్ 2023లో లాంచ్ 2023లో లాంచ్ అవుతున్న మొట్టమొదటి భారతీయ చిత్రం. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ కె టైటిల్, గ్లింప్స్



అక్కడ జరిగే ఈవెంట్‌లో భారత ప్రామాణిక కాలమానం (ఐఎస్‌టి)ప్రకారం జూలై 20న అమెరికాలో, జూలై 21న ఇండియాలో విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ప్రభాస్, అమితాబ్ బచ్చన్‌లు పిడికిలి షేక్ చేయడం కనిపిస్తోంది. ఈ వేడుకకు ప్రభాస్, కమల్ హాసన్, దీపికా పదుకొనే, నాగ్ అశ్విన్, చిత్ర నిర్మాతలు హాజరు కానున్నారు. ప్రాజెక్ట్ కె వైజయంతీ మూవీస్ నిర్మిస్తున్న బహుభాషా సైన్స్ ఫిక్షన్ చిత్రం. ఈ చిత్రంతో సినిమా నిర్మాణ చరిత్రలో వైజయంతీ మూవీస్ సక్సెస్ ఫుల్‌గా యాభై ఏళ్ళు పూర్తి చేసుకుంటంఉది. చాలా మంది సూపర్‌స్టార్లు, అగ్రశేణి, సాంకేతిక నిపుణులు కలిసి పనిచేస్తున్న ఇంత పెద్ద ప్రాజెక్ట్‌ను దేశం ఎన్నడూ చూడలేదు. దర్శకుడు నాగ్ అశ్విన్ స్క్రిప్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రపంచ స్థాయి నిర్మాణ ప్రమాణాలతో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. టెక్నికల్‌గా ఈ సినిమా నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతోంది. జనవరి 12, 2024న సంక్రాంతి సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కీర్తి సురేష్, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ యాక్షన్ థ్రిల్లర్ పూజా కార్యక్రమం

ఒకే ఒక జీవితం, సుల్తాన్, ఖైదీ, ఖాకీ వంటి విలక్షణమైన, విజయవంతమైన చిత్రాలు అందించిన నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్‌పిక్చర్స్, కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో తెలుగు, తమిళ ద్విభాషా యాక్షన్ థ్రిల్లర్‌ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి నూతన దర్శకుడు గణేష్‌రాజ్ దర్శకత్వం వహిస్తు న్నారు. ఈ ఫిమేల్ ఒరియంటెడ్ కథ ఎక్సయిటింగ్ స్కీన్ ప్లే, ట్విస్ట్‌లు, టర్న్‌లు, అత్యుత్తమ సాంకేతికతతో ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స పీరియన్స్‌ని ఇవ్వనుంది. కీర్తి సురేష్



సరికొత్త పాత్రలో ప్రేక్షకులు, అభిమానులని అలరించనున్నారు. ఈ సినిమా పూజా కార్యక్రమాలు ఈ రోజు చెన్నైలో గ్రాండ్‌గా జరిగాయి. కీర్తి సురేష్, నిర్మాతలు ఎస్.ఆర్.ప్రకాష్‌బాబు, ఎన్.ఆర్. ప్రభు, దర్శకుడు గణేష్ రాజ్‌తో పాటు ఇతర సాంకేతిక నిపుణులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ చిత్రానికి మాధేష్ మాణికం, సినిమాటోగ్రాఫర్ కాగా, జె.వి.మణికంద, బాలాజీ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. ఆర్ట్స్ డైరెక్టర్ శక్తీ వెంకట్‌రాజ్, యాక్షన్ డైరెక్టర్‌గా పీసీ స్టంట్స్ పని చేస్తున్నారు. ఈ చిత్రం గురించి నిర్మాణ ఎస్.ఆర్.ప్రభు మాట్లాడుతూ ఈ చిత్రం థ్రిల్లింగ్ కథనం, అత్యుత్తమ సాంకేతికతతో సరికొత్త అనుభూతిని ఇస్తూ అందరినీ అలరిస్తుంది అన్నారు.

# విజయ్ దేవరకొండ, సమంత ఖుషి సినిమా షూట్ పూర్తి..

## శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు...సెప్టెంబర్ 1న వరల్డ్ వైడ్ రిలీజ్

విజయ్ దేవరకొండ, సమంత నటిస్తున్న చిత్రం ఖుషి, పాన్ ఇండియాగా రాబోతున్న ఈ మూవీ ని శివ నిర్వాణ తెరక్కిస్తున్నారు. ఈ సినిమా మీద ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాను సెప్టెంబర్ 1న రిలీజ్ చేయబోతున్నారు. షూటింగ్‌ను చకచకా చేస్తూ వచ్చిన చిత్రం ఇప్పుడు అప్డేట్ ఇచ్చింది. ఖుషి సినిమాకు సంబంధించిన షూటింగ్ పూర్తయింది. ఈ



మేరకు మేకర్లు అప్డేట్ ఇచ్చారు. అలానే పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా షూటింగ్‌కు సమాంతరంగా జరుపుతూ వచ్చారు. ఇప్పటికే 70శాతం పనులు పూర్తయ్యాయి. హిషామ్ అబ్దుల్ వాహబ్ అందించిన రెండు పాటలు సోషల్ మీడియాలో శ్రోతలను అలరిస్తున్నాయి. ప్రేమికులంతా కూడా పాడుకునేలా రొమాంటిక్, మెలోడీ పాటలను రిలీజ్ చేసిన చిత్రయూనిట్...వాటితో అందరినీ ఆకట్టుకుంది. సెప్టెంబర్ 1న ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళ్, మళయాల, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయబోతున్నారు.



# రెయిన్‌బో..తొలి షెడ్యూల్ పూర్తి

రష్మిక మందన ప్రధాన పాత్రలో రూపొందుతున్న తెలుగు తమిళ ద్విభాషా రోమాంటిక్ ఫాంటసీ ఎంటర్ టైనర్ రెయిన్‌బో. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాతలు ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్న ఈ చిత్రంలో దేవ్‌మోహన్ మరో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. నూతన దర్శకుడు శాంతరూబన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం తొలి షెడ్యూల్ షూటింగ్‌ని పూర్తి చేసుకుంది. కోడైకెనాల్‌లో తమిళనాడు పరిసర ప్రాంతాల్లో కీలక సన్నివేశాలన్ని చిత్రీకరించారు. ఇప్పుడు రెయిన్‌బో సెకండ్ షెడ్యూల్ షూటింగ్‌కి సిద్ధమౌతోంది. త్వరలోనే సెకండ్ షెడ్యూల్ ప్రారంభమౌతుంది.

# తెలంగాణ మంత్రి తలసానిచే నా..నీ ప్రేమకథ..ట్రైలర్ లాంచ్

శ్రీనివాస్ కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం నా..నీ ప్రేమ కథ కారుణ్య చౌదరి కథానాయిక. పోత్నాక్ శ్రవణ్‌కుమార్ ఎంటర్ టైన్‌మెంట్స్ పతాకంపై పోత్నాక్ శ్రవణ్‌కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా తెలంగాణ సినిమాటో గ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నా..నీ ప్రేమ



కథ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ట్రైలర్ అద్భుతంగా ఉంది. హీరోగా దర్శకునిగా అముద శ్రీనివాస్ మంచి ప్రతిభను కనబరిచారు. ఈ ట్రైలర్ చూస్తుంటే సినిమా ఖచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందని నమ్మకముంది. నటీనటులు అంతా మంచి ప్రతిభ కనబరిచారు అందరికీ శుభాభినందనాలు తెలిపారు.

## హీరో విశాల్, దర్శకుడు హరి కాంబినేషన్‌లో

# భారీ చిత్రం షూటింగ్ ప్రారంభం

తామిరభరణి, పూజై సూపర్ హిట్‌ల తర్వాత హీరో విశాల్, దర్శకుడు హరి కలసి చేస్తున్న భారీ చిత్రాన్ని స్టోన్‌బెంచ్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ సౌత్ సంయుక్తంగా నిర్మిస్తుంది. ఇన్వెనియో ఆరిజిన్ అలంకార్ పాండియన్ ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇంకా టైటిల్ పెట్టని ఈ సినిమా పూజా కార్యక్రమం ఈ రోజు గ్రాండ్‌గా జరిగింది. ఈ రోజు నుంచి



రెగ్యూలర్ షూటింగ్ ప్రారంభమైయింది. చెన్నై, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో చిత్రీకరణ జరుపుకోనుంది. ఈ చిత్రానికి స్టార్ కంపోజర్ దేవిశ్రీ ప్రసాద్, మ్యూజిక్ అందిస్తున్నారు. విశాల్‌కి ఇది 34వ సినిమా. స్టోన్‌బెంచ్ ఫిల్మ్స్, జీ స్టూడియో సౌత్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఇన్వెనియో ఆరిజన్ అలంకార్ పాండియన్ సహనిర్మాత. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ఇంకా టైటిల్ ఖరారు కాలేదు. ఇంట్రస్టింగ్ రేసీ స్కీన్‌ప్లే తో చిత్రాలను తీయడంలో నిపుణుడు దర్శకుడు హరి. యాక్షన్ ప్యాక్డ్ పాత్రలు చేయడంలో విశాల్ పేరుపొందారు. ఇంతకు ముందు వీరి కలయికలో పూజై తామిరభరణి, చిత్రాల బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. ఈ కత్త చిత్రానికి ప్రముఖ నటీనటులు సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

# కమర్షియల్ అంశాలున్న మూవీ అన్నపూర్ణ ఫోటో స్టూడియో

చైతన్య రావ్, లావణ్య జంటగా నటించిన సినిమా అన్నపూర్ణ ఫోటో స్టూడియో మిహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని బిగ్‌బెన్ సినిమాస్ పతాకంపై యష్ రంగినేని నిర్మించారు. చెందు ముద్దు దర్శకత్వం వహించారు. ఈనెల 21న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను తెలియజేశారు నిర్మాత యష్ రంగినేని. వర్ధన్ దేవరకొండ గారి ద్వారా నాకు చెందు పరిచయం. చెందు దగ్గర మంచి కథ ఉంది వినమని ఆయనే చెప్పారు. చెందు చెప్పిన కథ నాకు బాగా నచ్చింది. మూడేండ్ల కిందట ఇదంతా జరిగింది. చెందు చెప్పిన కథలోని పల్లెటూరి నేపథ్యం, టర్న్‌లు, ట్విస్ట్‌లు నచ్చాయి. చెందు చెప్పిన కథలోని పీరియాడిక్ నేపథ్యం, కోనసీమ పల్లెటూరి బ్యాక్ డ్రాప్ ఆకట్టుకుంది. మనం ఈ సినిమా చేస్తున్నాం అని అతనితో చెప్పాను. 2022ఆగస్టులో సినిమా షూటింగ్ ప్రారంభించాం. ఈ కథను సాధ్యమైనంత ఆసక్తికరంగా ఎలా చూపిద్దాం అని సినిమా ప్రారంభించేప్పుడు చెందుతో



**నిర్మాత యష్. రంగినేని**

డిస్కస్ చేశాను. ఆ వారం రిలీజయ్యే సినిమాల్లో మన సినిమాలో ఏదో ఒక కొత్తదనం ఉండాలి, అందుకు ఏం చేయాలో చర్చిం చాం. చెందు కథలోని స్కీన్ ప్లేను ఆసక్తికరంగా రాస్తారు. చెందు లాంటి దర్శకుడు దొరకడం మా లక్ అనుకోవాలి. ఎందుకంటే ఎంత బడ్జెట్‌లో సినిమా చేయాలని, వృధా ఖర్చు ఎలా తగ్గించాలి అనే విషయంలో అతనికి స్పష్టత ఉంది. చైతన్య రావ్ మంచి నటుడు, చూడ్డానికి బాగుంటాడు. ఈ సినిమాలో బాగా పర్మార్మ్ చేశాడు. గోదావరి యాసలో పర్ఫెక్ట్‌గా తన క్యారెక్టర్ చేశాడు. అలాగే లావణ్య కూడా బాగా నటించింది.

# ఇలాంటి వేడుకను నిర్వహించడం ఇదే మొదటి సారి

ప్రియదర్శి, కావ్య కళ్యాణ్‌రాజ్, సుధాకరప్రెడ్డి మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా బలగం. దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మించిన ఈ సినిమాకు వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి ప్రపంచ వ్యాప్తంగా వంద అంతర్జాతీయ అవార్డులు వచ్చాయి. ఈ సందర్భంగా విశ్వ విజయ శతకం ఈవెంట్‌ను నిర్వహించారు. దిల్‌రాజు మాట్లాడుతూ...నేను ఎన్నో వంద రోజుల ఫంక్షన్‌లు చూశాను...వంద కోట్ల పోస్టర్‌ను చూశాను. కానీ మొదటి సారి

**బలగం.. విశ్వవిజయ శతకం ఈవెంట్‌లో దిల్‌రాజు**

ఇలా వంద అవార్డుల పంక్షన్‌ను చూస్తున్నాం. ఈ కథను మా దగ్గరకు తీసుకొచ్చిన వేణుకి, వేణుని మా దగ్గరికి తీసుకొచ్చిన ఈస్ట్ డిస్ట్రిబ్యూటర్ శివరాంకు థ్యాంక్స్. వేణు వెళ్ళి శివరాంకు కథ ఎందుకు చెప్పాడో...ఆయన నా దగ్గరకు ఎందుకు తీసుకొచ్చాడో..బలగం ఈ రోజు ఇంత పెద్ద హిట్ అయిందంటే కారణం వాళ్ళే. వేణుతో పని చేసిన టీంకు థ్యాంక్స్. సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. చిన్న సినిమా అయినా కూడా మనసుకు హత్తుకుని పని చేశారు. వాళ్ళందరికీ థ్యాంక్స్. నటనటులందరికీ థ్యాంక్స్. వాళ్ళంతా నటించలేదు. జీవించారు. అందుకే ఇంత అద్భుతమైన విజయం వచ్చింది. అందుకే వంద అంతర్జాతీయ అవార్డులు వచ్చాయని అన్నారు. హన్షిత మాట్లాడుతూ...నేను, అన్న కలసి స్టార్ట్ చేసిన ప్రొడక్షన్‌లో చేసిన మొదటి సినిమా బలగం. ఇంత పెద్ద విజయం సాధిస్తుందని అనుకోలేదు అని అన్నారు. వేణు యెల్దండి మాట్లాడుతూ, మూ



లాల్లోంచి రాసుకున్న కథ, అంతే సహజంగా తీయాలని అనుకున్నాను. అందుకే ప్రపంచంలో ఉన్న సినిమాలన్నీ చూశాను. అవార్డులు వచ్చిన సినిమాలు చూశాను. కానీ నా సినిమాకే వంద అవార్డులు వచ్చాయి. బలగం సినిమాకు మొదటి హీరో దిల్‌రాజు. ఆయన నమ్మడం వల్లే ఈ సినిమా స్టార్ట్ అయింది. నా దృష్టిలో ఆయనే హీరో. చిన్న సినిమాను నమ్మి పెద్ద ఎత్తున తీసుకెళ్ళారు. కావ్యా కళ్యాణ్‌రామ్ మాట్లాడుతూ...వంద రోజులు సినిమాలు ఆడటం అనేది మరిచిపోయాం. కానీ ఓ సినిమాకు వంద అవార్డులు రావడం అంటే మామూలు విషయం కాదు అన్నారు. ప్రియదర్శి మాట్లాడుతూ...బలగం సినిమాతో అనుబంధం ఉన్న ప్రతీ ఒక్కరికీ థ్యాంక్స్. టీం వర్క్‌తోనే ఇలాంటి సక్సెస్ వస్తుందనేదానికి నిదర్శనం అన్నారు.

# మొబైల్ వ్యాన్‌లలో కిలో టమాటా రూ.80

## నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్‌ల ద్వారా సబ్సిడీ విక్రయాలు



**న్యూఢిల్లీ,జులై 16:**దేశవ్యాప్తంగా టమోటా ధరలు భారీస్థాయికి చేరుకోవడంతో కేంద్రం రంగంలోకి దిగింది. ఆదివారం నుంచి కిలో టామోటా ధరలు రూ.80గా రిటైల్‌ధరలను నిర్ణయించింది. ఇప్పటి వరకూ కిలో 90 రూపాయలకు తగ్గకుండా ధరలు అమలయ్యాయి. దేశరాజధాని ఢిల్లీలోను, నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లోను మొబైల్ వ్యాన్‌లద్వారా టమోటాలను రిటైల్‌ధరలకే విక్రయించాలని నిర్ణయించినట్లు తెలిపింది. మరిన్ని నగరాలకు కూడా ఈ మొబైల్ విక్రయ వ్యవస్థను విస్తరిస్తున్నట్లు తేలింది. దేశంలోని 500 కేంద్రాల్లో ప్రస్తుత ధరలపరిస్థితిని పరిశీలించిన తర్వాత ఆదివారం నుంచి కిలో 80 రూపాయలకు మించకుండా మాత్రమే టమోటాలు విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది. ఢిల్లీ, నోయిడా, లక్నో, కాన్పూర్, వారణాసి, పాట్నా, ముజఫరాపూర్, అర్రా కేంద్రాల్లో నాఫెడ్, ఎన్‌సిపిఎఫ్‌లద్వారా టమోటాలను విక్రయిస్తోంది. ఈ వ్యవస్థను మరికొన్ని నగరాలకు విస్తరించునున్నట్లు మార్కెటింగ్ వినియోగ వ్యవహారాలశాఖలు ప్రకటించాయి. టమాటా ధరల పెరుగుదలపై కేంద్రం రంగంలోకి దిగింది. పెరుగుతున్న ధరలను కట్టడిచేసేందుకు కిలో 90కి మించి విక్రయించకూడదనినిర్ణయించింది. అంతేకాకుండా మొబైల్ వ్యాన్ల ద్వారా టమోటాలను సబ్సిడీధరలకే విక్రయించడంతో కొంతమేరరేట్లు దిగివచ్చాయి. ప్రధాన నగరాల్లో ఇప్పటికీ కొన్నిచోట్ల కిలో 250కి అమ్ముతున్నారు. ప్రత్యేకించి హర్యానాలో కిలో 300 రూపాయలుచొప్పున ధరలు పలుకుతున్నాయి. దక్షిణాదిరాష్ట్రాలనుంచి భారీ ఎత్తున టమోటాలను కొనుగోలుచేసి ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువధరలకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలోనే ముందురోజు అదిలాబాద్‌జిల్లాసరిహద్దు వద్ద బోల్తాపడిన టమోటా లారీకి పెద్దఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసారంటే టమోటాలకున్న డిమాండ్ ఏస్థాయిలో ఉందో ఇట్టే తెలుస్తోంది. మెట్రో నగరాల్లో ఢిల్లీలో 178 రూపాయలు, ముంబయిలో 150, చెన్నైలో 132, హాపూర్‌లో కిలో 250 చొప్పున విక్రయిస్తున్నారు. టమోటాధరలు సహజంగా జులై ఆగస్టు, అక్టోబరు నవంబరు మధ్యకాలంలో భారీగా ధరలు పెరుగుతాయి. ఆకాలంలో పంట ఉత్పత్తి తగ్గుతుంది. ఈ ఏడాది భారీ ఎత్తున రుతుపవనాలు, ప్రకృతి వైపరీత్యాలతో పంటనష్టం ఏర్పడింది. అవసరాలకు తగినంతగా టమోటా సరఫరాలేదు. దీనితో డిమాండ్ భారీగా పెరగడంతో ధరలు ఒక్కసారిగా చుక్కలనంటే స్థాయికి ఎగబాకాయి.

# మూడు లక్షల టన్నుల బఫర్‌స్టాక్ ఉల్లి కొనుగోళ్లు

### కొరత లేకుండా ముందస్తు నిల్వలు



**న్యూఢిల్లీ,జులై 16:** మార్కెటింగ్ సీజన్‌లో ఉల్లికొరత ఎదురుకాకుండా కేంద్రం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది. గత ఏడాదికంటే 20శాతం అదనంగా మొత్తం మూడు లక్షల టన్నుల ఉల్లిని బఫర్ స్టాక్‌గా నిల్వ ఉంచేందుకు కొనుగోలుచేసింది. అంతేకాకుండా బాబా ఆటమిక్ రీసెర్చి కేంద్రం ఆధ్వర్యంలో వాటి జీవితకాలం పెంచేందుకు వీలుగా ఇరేడ్రియేషన్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు కేంద్ర వినియోగవ్యవహారాలశాఖ కార్యదర్శి రోహిత్‌కుమార్ సింగ్ చెప్పారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం 2.51 లక్షల టన్నుల ఉల్లిని బఫర్‌స్టాక్‌గాసిద్ధంచేసింది. ధరల స్థిరీకరణ నిధినుంచి ఈ బఫర్‌స్టాక్‌ను కొనుగోలుచేసింది. ఎలాంటి అత్యవసరపరిస్థితుల్లో అయినా కొరత లేకుండా ఉల్లిని మార్కెటింగ్‌చేసేందుకు ఈ స్టాక్ ఉంచినట్లు కేంద్రం ప్రకటించింది. పండుగల సీజన్‌లో ఉల్లి వినియోగం ఎక్కువ ఉంటుంది. అందువల్లనే బఫర్ స్టాక్‌ను మూడు లక్షల టన్నులకు పెంచినట్లు ఆర్‌కెసింగ్ చెప్పారు. ఇపుడు ఉల్లిపరంగా ఎలాంటి కొరత సమస్య ఎదురుకాబోదని ఆయన చెప్పారు. ఇప్పటికే పూర్తి అయిన రబీసీజన్‌పంటనుంచి ఉల్లిని కొనుగోలుచేసామని, ఖరీఫ్ ఉల్లి సాగు ప్రస్తుతం కొనసాగుతోందని, అక్టోబరునాటికి మార్కెట్లకు వస్తుందని ఆయన అన్నారు. రిటైల్ మార్కెట్లలో రిటైల్‌ధరలు కొత్త పంట వచ్చేంతవరకూ పెరుగుతుంటాయని, 20 రోజులపాటు ధరల ఒత్తిడి ఉంటుందన్నారు. ఖరీఫ్ కొత్తపంట మార్కెట్లకు వచ్చినవెంటనే ధరలు తగ్గుతాయని, అందువల్ల ఎలాంటి సమస్యలుండవన్నారు. దీనికితోడు వినియోగవ్యవహారాల మంత్రిత్వశాఖ కూడా ఉల్లిని నిల్వచేసేందుకు కొత్త టెక్నాలజీ అమలుచేస్తోంది. బార్క్‌తో కలిసి కొత్త వ్యవస్థను అమలుచేస్తున్నట్లు ఆర్‌కె సింగ్ తెలిపారు. పైలట్ పద్ధతిలో ముందు 150 టన్నులను గామ్మా రేడియేషన్ పద్ధతిలో నిల్వచేస్తామన్నారు. దీనివల్ల ఉల్లి మరికొంతకాలం తాజాగా ఉంటుందని అన్నారు. అక్టోబరు, నవంబరులో మార్కెట్లకు ఖరీఫ్ ఉల్లి వచ్చేంత వరకూ ఇపుడున్న బఫర్‌స్టాక్ సరిపోతుందని, ఏప్రిల్, మేనెలలో రబీ పంట సాగుతుందని, ఈ మొత్తం 65శాతం భారత్‌లోని ఉల్లి అవసరాలను తీరుస్తుందని చెప్పారు. ఓపెన్ మార్కెట్ షేల్స్ విధానంలో బఫర్‌స్టాక్స్ కొనుగోలు చేస్తామని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతోపాటు ప్రభుత్వ అధీకృత ఏజెన్సీలు రిటైల్ ఔట్‌లెట్‌లద్వారా విక్రయిస్తాయి. సరఫరా కొరత ఉన్న కాలంలో ఈ ఏజెన్సీలు సరఫరాచేస్తాయన్నారు. అఖిలభారత స్థాయిలో ఉల్లి రిటైల్‌ధరలు కిలో ఒక్కంటికి 26.79గా నడుస్తున్నాయి. గరిష్టంగా రూ.65 రూపాయలుచొప్పున కూడా విక్రయించారు. కనిష్టంగా కెజి 10 రూపాయలకు సైతం అమ్ముడుపోయాయి.

# రైతులే దేశానికి కొండంత బలం

## వారి సమస్యలు అర్థం చేసుకుంటే పరిష్కారాలు లభ్యం: రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, జులై 16:** మనం రైతులు చెప్పే వాటిని వింటే, వారి కర్షకుల సాధకబాధకాలను వారి దృష్టి కోణంలో అర్థం చేసుకున్నట్టయితే దేశంలోని చాలా సమస్యలను పరిష్కారం అవుతాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదివారం అన్నారు. రైతులే ఈ దేశం బలం అని ఆయన అన్నారు. హర్యానా రాష్ట్రంలో సోనెపట్‌లోని మదీనాలో ఈ నెల 8న వరి పొలాలను సందర్శించి, అక్కడి రైతులతో గడిపిన ఓ విడియోను రాహుల్‌గాంధీ సోషల్ మీడియాలో షేర్ చేశారు. దాదాపు 12 నిమిషాల నిడివి ఉన్న ఈ విడియోలో రైతులు, వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. అంతకుముందే తాను కూడా ట్రాక్టర్‌తో పొలం దున్నాడు. అక్కడ వరి నాట్లు వేస్తున్న మహిళా కూలీలతో మాట్లాడారు. అలాగే తాను కూడా వరి నాట్లు వేశారు. ఓ రైతు కుటుంబం ఇంటికి వెళ్లి ఆరుబయట నులకమంచంపై కూర్చుని వారిచ్చిన రొట్టెలు తిన్నారు. ఈ విడియోను ఆయన సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు. దాంతో పాటు రైతులే ఈ దేశానికి బలం అని హిందీలో ట్వీట్ చేశారు. హర్యానాలోని సోనెపట్‌లో తాను సంజయ్ మాలిక్, తస్బీర్ కుమార్ అనే ఇద్దరు రైతులు కలిశారు. వారిద్దరు కూడా చిన్ననాటి స్నేహితులే అని వారు చాలా సంవత్సరాలుగా కలిసే వ్యవసాయం చేస్తున్నారంటూ మరో చిన్న విడియో క్లిప్పింగ్ కూడా రాహుల్‌గాంధీ షేర్ చేశారు. తాను వారిలో కలిసి వరి పొలానికి వెళ్లానని, వారు నడుపుతున్న ట్రాక్టర్ నడుపుతూ వారితో చాలా విషయాన్ని మాట్లాడానన్నారు. అలాగే పొలంలోకి దిగి వరి నాట్లు వేశానన్నారు. మహిళా రైతులు తమ ప్రేమాభిమానాలు పంచడమే కాకుండా వారు తనను వారి స్వంత కుటుంబ సభ్యులుగా భావిం చారన్నారు. అలాగే తాము స్వయంగా తయారుచేసిన భోజనం తెచ్చి తనకు పెట్టారని ట్వీట్ చేశారు. దేశంలోని రైతులు నిజాయితీపరులే కాకుండా మంచి తెలివైన వారని రాహుల్‌గాంధీ అన్నారు. రైతులు వారు ఎంతగా కష్టపడతారో, వారి హక్కులేమిటో కూడా బాగా తెలుసన్నారు. అవసరమైతే.. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేయగలరు. కనీసమద్దతు ధర కోసం రైతు బీమా కోసం వారు గొంతెత్తగలరని రాహుల్‌గాంధీ అన్నారు. మనం వారు చెప్పేది శ్రద్ధగా వింటే, వారి కష్టాన్ని సరిగా అర్థం చేసుకుంటే దేశంలోని చాలా సమస్యలకు పరిష్కారాలు లభ్యమవుతాయని ఆయన అన్నారు. రైతుల పండించే ప్రతి గింజ మనకు చేరకపోతే మన కంచం ఎలా నిండుతుందన్నారు. వారు అహరహరం కష్టపడుతున్నా వారి కష్టానికి తగిన ఫలితం, గౌరవం దక్కడం లేదని రాహుల్‌గాంధీ అన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేశ్ రాహుల్‌గాంధీ విడియోను షేర్ చేస్తూ.. రైతులను, వ్యవసాయ కూలీలను కలుసుకోవడం ద్వారా భారత్ జోడో యాత్రను మరింత ముందుకు తీసుకెళ్లారని అన్నారు. రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను రాహుల గాంధీకి ఏకరువు పెట్టారని, ఎప్పుడు లేనంతగా వ్యవసాయం చేయడం అనేది ఓ సవాల్‌గా తయారైందని అన్నారని జైరామ్ రమేష్ అన్నారు. తాము కష్టపడుతున్నది తమ పిల్లల చదువు కోసమని, వారికి నాణ్యమైన విద్య అందాలని కోరుకున్నారని ఆయన అన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం నుంచి వారికి ఎటువంటి సహాయం అందడం లేదన్నారు.



# రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు పాలించే అర్హతలేదు

## ఎన్నికల ప్రచారం షురూ చేసిన బిజెపి అధ్యక్షుడు నడ్డా

**జైపూర్, జులై 16:** ఎన్నికలకు వస్తున్న రాజస్థాన్‌లో బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. యుపిఎ అంటేనే అణిచివేత, పక్షపాతం, అత్యాచారాలని అర్థమని ఎద్దేవా చేసారు. రాజస్థాన్‌లో ఒక్క క్షణం కూడా అధికారంలో కొనసాగేందుకు అర్హతలేదని కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. బిజెపి ఆధ్వర్యంలో నహీ సహేగా రాజస్థాన్ పేరిట నిర్వహిస్తున్న ప్రచారాన్ని ప్రారంభించిన బిజెపి అధ్యక్షుడు ర్యాలీలో యుపిఎపై ధ్వజమెత్తారు. యుపిఎ అంటేనే అణిచివేత పక్షపాతం, అత్యాచారం అని అర్థమని, అదే ఎన్‌డిఎ అంటే సబ్‌కాసాత్,సబ్‌కా వికాస్, సబ్‌కా విస్వాస్,సబ్‌కా ప్రయాస్ అని అర్థమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ పాలనను అంతమొందించేందుకు బిజెపి కేడర్ సమాయత్తం కావాలని పేర్కొన్నారు. నహీసహేగా రాజస్థాన్ పేరిట నిర్వహిస్తున్న ర్యాలీతోనే రాజస్థాన్‌లో కాంగ్రెస్ పాలన అంతం అవుతుందని అన్నారు. రాష్ట్రం మొత్తం ఈ ప్రచారజాతా నడుస్తుందని ఆయన చెప్పారు. నడ్డా తన ప్రసంగంలో మహిళలపై నేరాలుపెరిగిపోతున్నాయని, ఉదయ్‌పూర్‌లో కన్హయ్యలాల్ హత్య, మతపరమైన హత్యలు హింసాకాండ వంటి వాటిని ప్రస్తావించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలపై ఆయన ఒక ప్రగతికార్డును విడుదల చేసారు.

ప్రజలను దోపిడీచేసి, హింసకు గురి చేస్తోందని, దళితులు, గిరిజన మహిళలు, చిన్నా రులు, నిరుపేదలపై దాడులు పెచ్చుమీరాయని ఆయన పేర్కొన్నారు. ఇకపై ఎంతమాత్రం పాలన సాగించే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పాకిస్థాన్ నుంచి వచ్చిన శరణార్థుల ఇళ్లను ఇక్కడిప్రభుత్వం బుల్‌డోజర్లతో కూల్చివేస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలు నడుపుతోందని నడ్డా ధ్వజమెత్తారు.

# లోక్‌సభ ఎన్నికలకు ఎన్డీయేలోకి జెడిఎస్: మాజీ సిఎం బసవరాజ్ బొమ్మై




**హుబ్బలి, జులై 16:** కర్ణాటకలో మాజీ ప్రధాని దేవెగౌడ నేతృత్వంలోని జనతాదళ్ సెక్యులర్‌పార్టీ వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఎన్డీయేతో కలిసి పని చేస్తుందని రాష్ట్ర మాజీ సిఎం బసవరాజ్ బొమ్మై తెలిపారు. రాజకీయంగా ఇప్పటివరకూ వివిధ దశల్లో చర్చలు కూడా పూర్తయ్యాయని అన్నారు. జెడిఎస్ అధ్యక్షుడు హెచ్‌డి దేవెగౌడ నిర్ణయం కోసం వేచి ఉన్నామని మాజీ సిఎం స్పష్టం చేసారు. జెడిఎస్ నేత హెచ్‌డికుమారస్వామి మాట్లాడుతూ ఎన్డీయేతో కలిసి పనిచేసేదిశగానే చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. తమ నిర్ణయాలు చర్చల సారాంశాన్ని బట్టి ఉంటాయన్నారు. ఇటీవలే బిజెపి, జెడిఎస్ రెండుపార్టీల నాయకులు కూడా లోక్‌సభ ఎన్నికలకు ఒక నిర్ణయానికి వచ్చినట్లు కొందరు నేతలు కూడా చెప్పారు. బిజెపి వృద్ధనేత బిఎస్ యెడియూరప్ప మాట్లాడుతూ తమ పార్టీ జెడిఎస్‌లు సంయుక్తంగా కాంగ్రెస్ పార్టీని గద్దెదించేందుకు కృషిచేస్తాయని చెప్పారు. పరిస్థితులు సానుకూలిస్తే లోక్‌సభ ఎన్నికలకు కలిసి పనిచేసే అవకావం కూడా లేకపోలేదని కుమారస్వామి తెలిపారు. మొత్తం 28 స్థానాలకుగాను లోక్‌సభ ఎన్నికల్లో 25 స్థానాలు గెలిచింది. బిజెపి సమర్థించిన స్వతంత్రుడు కూడా గెలిచాడు. కాంగ్రెస్, జెడిఎస్‌లు కేవలం ఒక్కో స్థానం మాత్రమే గెలిచాయి. ఇక శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నేత నియామకంపై జరుగుతున్న జాప్యంపై బొమ్మై స్పందిస్తూ జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, ఈనెల 18వ తేదీ తర్వాత ప్రకటన ఉంటుందని అన్నారు. శాసనసభ సమావేశాలు ప్రారంభించి రెండువారాలయినా ప్రతిపక్షనేతను ఏర్పాటు చేసుకోలేక పోయిందని అధికార పక్షం విమర్శలు లేవనెత్తిన సంగతి తెలిసిందే. గృహలక్ష్మి పథకం ప్రారంభించేందుకు సోనియా గాంధీ కర్ణాటకకు వస్తున్నారన్న అంశంపై బొమ్మై స్పందిస్తూ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రతి మహిళకు 2వేల రూపాయలు ఇస్తామని కుటుంబ పెద్దకు ఈమొత్తం చేరుతుందని ప్రకటించిందని, సోనియా వస్తే మంచిదేనని, ఈస్కీంను విధిగా అమలుచేయాలని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల్లో ఇప్ప టికీ స్పష్టతలేదన్నారు. గృహలక్ష్మిని పూర్తిస్థాయిలో అమలుచేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదని బొమ్మై చెప్పారు. భారీ వ్యయం అవుతున్నందున కావాలనే పదేపదే వాయిదాలు వస్తూ వస్తోందని, కేవలం కొద్దిమంది లబ్దిదారులకు మాత్రమే ఈ పథకం అమలు చేసే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆరోపించారు.

# ఎన్డీయేలోకి ఎస్‌బిఎస్‌పి అధినేత రాజ్‌భర్

## లోక్‌సభ ఎన్నికలకు ఎన్డీయేతో కలిసి నడుస్తాం



**న్యూఢిల్లీ,జులై 16:** ఉత్తరప్రదేశ్‌లో తనకంటూ ప్రత్యేకపార్టీ స్థాపించుకన్న రాజ్‌భర్ నేడు ఎన్‌డిఎలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఓంప్రకాష్ రాజ్‌భర్‌గా యుపి ప్రజలకు చిరపరిచితుడయిన సుహేల్‌దేవ్ భారతీయ సమాజ్‌పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ మిత్రపక్షంగా కలిసి పనిచేస్తుందని రాజ్‌భర్ ప్రకటించారు. ఆదివారం న్యూఢిల్లీలో హోంమంత్రి అమిత్‌షాను కలిసి చర్చలుజరిపిన రాజ్‌భర్ రానున్నసార్వత్రిక ఎన్నికలకు ప్రధాని మోడీ అధ్యక్షతన ఉన్న ఎన్‌డిఎతో కలిసి కొనసాగుతామని ప్రకటించారు. రాజ్‌భర్ చేరికపై అమిత్‌షా స్వాగతించారు. రాజ్‌భర్ ఎన్డీయేలోకి రావడంద్వారా ఉత్తరప్రదేశ్‌లో తమ కూటమి మరింత శక్తివంతం అవుతుందని, దళిత, బిసి, మైనార్టీ వర్గాలు మరింత సమిష్టిగా ఎన్నికలకోసం పనిచేసే అవకాశాలు మరింతపెరుగుతాయని అమిత్‌షా ట్వీట్‌చేసారు. దళిత, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అకుంఠిత దీక్షతోపనిచేసిన నాయకుడు రాజ్‌భర్ అని అమిత్‌షా కొనియాడారు. ఆయన నిర్దేశించుకున్నలక్ష్యాలు నెరవేరేందుకు ఎన్డీయేతో కలిసి పనిచేయడమే మంచిదని నిర్ణయించుకున్నారని, అందుకే ఆయన్ను సాదరంగా ఎన్డీయేలోనికి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు.

# కేబినెట్ మంత్రులతో వచ్చి పవార్‌ను కలిసిన అజిత్

**ముంబయి,జులై 16:** తిరుగుబాటు ప్రకటించి షిండే బిజెపి ప్రభుత్వంలో కలిసి వెళ్లిన అజిత్ పవార్‌కేబినెట్ విస్తరణ తర్వాత రెండోసారి తమ పార్టీ అధినేత, గురువు శరద్‌పవార్‌ను కలిసారు. పవార్‌తోపాటు కేబినెట్ పదవులు పొందిన మంత్రులు సైతం ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌ను ఆయన నివాసంలో కలిసారు. తొలిసారి పవార్ సతీమణి ప్రతిభా పవార్‌కు శస్త్రచికిత్స జరగడంతో చిన్నమ్మను పరామర్శించేందుకు అజిత్‌పవార్ వచ్చి వెళ్లారు. ఈ సంఘటనకు అంతగా రాజకీయ ప్రాధాన్యం సంతరించుకోలేదు. 2019లో తొలిసారి తిరుగుబాటు బావుటా ఎగురవేసిన అజిత్ పవార్‌ను వెనక్కి రప్పించడంలో చిన్నమ్మ ప్రతిభా పవార్ కీలకంగా వ్యవహరించారు. ఎందుకంటే చిన్నమ్మ అంటే అజిత్‌పవార్‌కు ఎంతో ప్రేమ గౌరవం ఉందని అందరికీ తెలుసు. ఆమె పిలుపుతోనే అజిత్ మళ్లీ సొంతగూటికి వచ్చారు. కానీ రెండోసారి ఏకంగా 29 మంది ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లి మరీ తిరుగుబాటు ప్రకటించారు.

అంతేకాకుండా ఈసారి లక్ష్యం దెబ్బతిన్నకుండా తనకు డిప్యూటి సిఎంతోపాటు ఎనిమిది మందికి మంత్రిపదవులు కూడా సాధించుకున్నారు. అలాగే కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌కు కూడా కేంద్రమంత్రి పదవి ఇస్తామన్న హామీని కూడా పొందినట్లు సమాచా రం. ఇదిలా ఉంటే మొదటిసారి చిన్నమ్మను కలి సినా శరద్‌పవార్‌ను కలవలేదని తెలుస్తోంది. అం దువల్లనే ఇపుడు రెండోసారి కేబినెట్‌మంత్రులతో సహా వచ్చి కలిసి పవార్ ఆశీస్సులు తీసుకున్నా రన్న వార్తలు బయటికి వచ్చాయి. జులై రెండోతేదీ 29మంది ఎమ్మెల్యేలతో కలిసి బాబాయిపై తిరుగు బాటుచేసి ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో కలిసారు. అజిత్‌తో



పాటు ఎన్సీపీ మంత్రులు హసన్ ముష్రీఫ్, చగన్‌భుజబల్, అదితి తత్కారే, దిలీప్ వాల్సే పాటిల్‌లు శరద్‌పవార్‌ను వైబి చవాన్ కేంద్రంలో కలిసారు. సచివాలయానికి సమీపం లోనే ఈ కేంద్రం ఉంది. శరద్‌పవార్ వర్గంలో కొనసాగుతున్న ఎన్‌సిపి రాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్, పార్టీ నేత జితేంద్ర అవధ్‌లు కూడా వైబి చవాన్ కేంద్రానికి వెళ్లారు.

# పెచ్చుమీరుతున్న బెంగాల్ ఎన్నికల హింస

## ఇప్పటి వరకు40 మందిపైగా మృతి

**కోల్‌కత్తా, జులై 16:** పశ్చిమబెంగాల్‌లో పంచాయితీ ఎన్నికలు ముగిసిన నెలరోజుల తర్వాత కూడా ఎన్నికల హింస కొనసాగుతూనే ఉంది. నెలరోజులనుంచి కొనసాగుతున్న హింసాకాండలో ఇప్పటివరకూ 40 మందికిపైగా హతులయ్యారు. జూన్ 8వ తేదీ రాష్ట్రంలోని అన్ని పంచాయితీలకు ఒకేరోజు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలు పూర్తిఅయినా కూడా హింస కొనసాగుతూనే ఉంది. తాజాగా కొన్ని ప్రాంతాల్లో పెట్రోలు బాంబులు స్వాధీనంచేసుకున్నారు. ఇప్పటికీ గ్రామాల్లో ప్రత్యర్థులపై దాడులు పెరిగిపోతున్నాయన్న ఆందోళన పెరిగింది. ఇద్దరు టిఎంసి కార్యకర్తలు హత్యకు గురికాగా, మరో ఇద్దరు చిన్నారులు కూడా పెట్రోలు బాంబు పేలడంతో చనిపోయినట్లు అధికారులు తెలిపారు. భారీ ఎత్తున కేంద్ర బలగాలను ఏర్పాటుచేసిన హింసాకాండను కట్టడిచేయలేకపోయాయన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో హింసకు ప్రధాన ప్రతిపక్షం బిజెపియే కారణమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో టిఎంసి ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని, న్యాయవిచారణ జరిపిం చాలంటూ ప్రధానప్రతిపక్షంగా ఉన్న బిజెపి ప్రత్యారోపణలు చేస్తోంది. 24దక్షిణపరగణాల జిల్లా,ముర్షిదాబాద్ వంటి జిల్లాల్లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం, ఆస్తులు విధ్వంసానికి పాల్పడటం వంటి చర్యలు యధేచ్ఛగా కొనసాగాయి. రాష్ట్ర గవర్నర్‌కూడా హింసాత్మక ప్రాంతాల్లో పర్యటించారు. కేంద్ర బలగాలకు సిఫారసులుచేసారు. ఎన్నికలు పూర్తయ్యాయి. మూడింట రెండొంతులుఅధికారంలో ఉన్నటిఎంసికే సీట్లు దక్కాయి. దీనితో హింసాకాండ మరింతగా ప్రజ్వరిల్లింది.




# అలాస్కాలో తీవ్రస్థాయి భూకంపం

**వాషింగ్టన్,జులై 16:** అమెరికాలోని అలాస్కా సమీపంలో భారీ స్థాయిలో భూమి కంపించింది. రిక్టర్‌స్కేలుపై తీవ్రత 7.2గా నమోదయినట్లు అమెరికా భూగర్భ సర్వే శాఖ వెల్లడించింది. అధికారులు సునామి హెచ్చరికలు కూడా జారీ చేసారు. అలాస్కాలోని శాండ్‌పాయింట్‌కు 98 కిలోమీటర్లదూరంలో 32.6 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. అలాస్కా ద్వీపకల్పం, ఆలూటియన్ దీవులు, కుక్ ఇన్‌లెట్ ప్రాంతాల్లో ఈభూమి కంపించినట్లు అలాస్కా భూకంప కేంద్రం ప్రకటించింది. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగలేదు. 1964 మార్చిలో అలాస్కాలో 9.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఉత్తర అమెరికాలో ఇప్పటివరకూ సంభవించిన భూకంపాల్లో ఇదే అత్యంత తీవ్రమైనదిగా చెపుతారు. ఆనాటి భూకంపం సునామీ సృష్టించిన విలయానికి 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇపుడు తాజాగా రాత్రి 10.48 గంటలకు భూమి తీవ్రంగా కంపించిందని శాంట్‌పాయింట్ అనే చిన్న పట్టణానికి నైరుతి దిశగా 55 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందనివివరించింది. భూకంప తీవ్రత దృష్ట్యా అమెరికాలోని ఇతర తీరప్రాంతాలు, కెనడా పసిఫిక్ తీరప్రాంతాలకు సునామి హెచ్చరికలు కూడా జారీ అయ్యాయి. అలాస్కా అమెరికాలో అత్యంత శీతల ప్రాంతం.

# జార్జియాలో కాల్పులు, నలుగురు మృతి

**జార్జియా, జులై 16:** అమెరికాలో మరోమారు కాల్పుల కలకలం రేగింది. జార్జియా రాష్ట్రంలోని హాంప్టన్ నగరంలో ఒక వ్యక్తి శనివారం ఉదయం విచక్షణారహితంగాకాల్పులకు తెగబడటంతో ముగ్గురు పురుషులు, ఒక మహిళ దుర్మరణం పాలయ్యారు. నిందితుడిని ఆండ్రే లాంగ్‌మోర్‌గా పోలీసులు గుర్తించారు. పరారీలో ఉన్న ఆతడి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. నిందితుడి ఆచూకీ తెలిపినవారికి పదివేల డాలర్ల రివార్డును హాంప్టన్ పోలీస్ అధికారిప్రకటించారు. నిందితుడు అత్యంత ప్రమాదకారి అని ఆతడివద్ద ఆయుధం ఉందని పోలీసులు హెచ్చరించారు. నువ్వు ఏమూల దాక్కున్నా వెంటాడి అరెస్ట్‌చేస్తాం అంటూ హెచ్చరికలు జారీచేసారు. దక్షిణ అమెరికాకు 65 కిలో మీటర్ల దూరంలో ఈ హాంప్టన్ సబ్‌డివిజన్‌లోని హెన్రీకౌంటీలో ఈ కాల్పులు జరిగినట్లు పోలీసులు తెలిపారు. అమెరికాలో ఈ సంవత్సరం ఇలాంటి కాల్పుల ఘటన జరగడం వరుసగా 31వ సారి. ఇప్పటివరకూ అక్కడ 153 మంది తూటాలకు బలైపోయారు. 8500 మంది జనాభా ఉన్న హాంప్టన్ నగరం నాస్కార్‌ఈవెంట్స్ అంటే కారురేసులకు పేరుపొందింది.





ధృవీకరణ పత్రంతో బత్తుల బలరామకృష్ణ

## జనసేన రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బత్తుల

**సీతానగరం,జూలై 16 ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్‌గా బత్తుల బలరామక్రిష్ణ నియమితులైనారు. నియోజకవర్గంలో జనసేన పార్టీకి మరింతగా పుంజుకునేందుకు చేపట్టిన చర్యల్లో బాగంగా అదిష్టానం తీసుకున చర్యల్లో బాగంగా బత్తుల బలరామక్రిష్ణనను ఇన్‌చార్జ్‌గా నియమించింది. సుమారుగా ఎడాదికాలంలో పార్టీలోనూ, పార్టీ ద్వారా అనేక సేవాకార్యక్రమాలను చేపట్టిన బత్తుల బలరామక్రిష్ణ రాష్ట్రంలో సుమారుగా 27వేల600ల మంది జనసేన సభ్యత్వాల ద్వారా రాష్ట్రంలో సభ్యత్వాల నమోదులో మొదటి స్థానం సంపాదించారు. పార్టీ తరపున మూడు మండలాల్లో మూడు అంబులెన్సులు పెట్టడం, కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించటం వంటి కార్యక్రమాలతో అతి తక్కువ కాలంలో ఎక్కువ ప్రజాదరణ పోందటం ఇన్‌చార్జ్‌గా నియమించబడ టానికి కారణం కాగా ఇప్పటికే అయన శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన నా సేన నావంతు కోర్డినేటర్‌గా కొనసాగుతున్నారు. బత్తుల బలరామక్రిష్ణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాజానగరం నియోజకవర్గంలో జనసేన జెండా ఎగురవేస్తామని అందులో ఎవిదమైన సందేహం లేదని అన్నారు.

ఇన్‌చార్జ్‌గా నియమించడం ద్వారా తన మీద పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టి రాజానగరం సీటు అద్యక్షులు పవన్‌కళ్యాణ్‌కి అప్పజెప్పుతానని అన్నారు. ఉదయం పార్టీ కార్యాలయం నుంచీ వచ్చిన ఫోన్ కాల్‌లో హుటాహుటీన గుంటూరు వెళ్లి నియామక పత్రాన్ని అందుకుని తిరిగి వస్తున్న సందర్భంలో జనసేన కార్యకర్తలు భారీ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు.

## చెక్‌పోస్టు వద్ద అన్ని రకాల పన్నులు వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు

**జగ్గయ్యపేట, జూలై 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాహనాల యజమానులు రవాణా శాఖకు సంబంధించిన సరిహద్దు చెక్‌పోస్టు వద్ద చెల్లించాల్సిన అన్ని రకాలపన్నులను వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చుననని ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ ఉప రవాణా కమిషనర్ తెలిపారు. జగ్గయ్యపేటలో ఆయనొక ప్రకటన విడుదలచేస్తూ రవాణా శాఖకు సంబంధించి జగ్గయ్యపేట మండలంలోని రాష్ట్ర సరిహద్దు గరికపాడు చెక్‌పోస్టు వద్ద చెల్లించాల్సిన బోర్డర్‌ట్యాక్స్, టెంపరరీ పర్మిట్ ఫీజు, వాలంటరీ ట్యాక్స్, అపరాధ రుసుము తదితర చెల్లింపులను హెచ్‌టిటిపిఎస్://ఏపిఆర్‌టిఏసిఐటిజెడ్‌ఇఎన్. ఇపిఆర్‌ఏజిలటిహెచ్‌ఐ. ఓఆర్‌జి లేదా క్యూర్ ఆర్ స్కానర్ ద్వారా రవాణాశాఖకు పూర్తిగా నగదు రహిత విధానంలో చెల్లించాలని సూచించారు.

## సంక్షేమ పథకాల నిలిపివేతకు చంద్రబాబు, పవన్ కుట్ర

### ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూలై 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఆపేయాలని పెద్దఎత్తున కుట్రజరుగుతుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన స్వగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ పనిగట్టుకుని దుష్ప్రచారాలు చేస్తున్నారని, వాలంటీర్ వ్యవస్థపై బురదజల్లుతున్నారని ధ్వజమెత్తారు. పేద కుటుంబాలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగితే తమకు రాజకీయంగా పుట్టగతులు ఉండవని తప్పుడు ప్రచారాలకు ఒడిగడుతున్నారన్నారు. 2014 నుండి 2019 వరకు జన్మభూమి కమిటీలు కేవలం తెలుగుదేశంపార్టీ వారికి మాత్రమే



మీడియాతో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

ఇచ్చినప్పుడు పవన్‌కళ్యాణ్ నిద్రపోయారా అని ప్రశ్నించారు. ఎన్నికుట్రలు పన్నినా ఈ ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చే సంక్షేమాన్ని ఆపే ప్రసక్తేలేదని, ఉత్సాహంగా ఇంకా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్పష్టంచేశారు.



అమ్మవారికి సారె సమర్పిస్తున్న భవానీ దీక్ష వ్యవస్థాపక పీఠం బృందం

## భవానీ దీక్ష వ్యవస్థాపక పీఠం నుండి ఆషాడం సారె

### దుర్గమ్మ సేవలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మంత్రి

**ఇంద్రకీలాద్రి, జులై 16, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలోని దుర్గమ్మకు ఆషాడం పవిత్రసారె సమర్పించు కొనుటకు ఆంధ్రప్రదేశ్ భవానీ దీక్షా వ్యవస్థాపక పీఠం ఈది ఎల్లారావు బృందం 700 మంది, మొగల్రాజపురం నుండి కళావతి బృందం 50, పోన్నూరు నుండి ఎం అరుణ బృందం 50మంది మరియు ఇతర బృందాలుమొత్తం 1600మంది పైగా భక్తులు 6వ అంతస్తులోని అమ్మవారికి సారె సమర్పించుకుని, పూజలు నిర్వహించుకొని, ఆశీర్వచనములు, ప్రసాదములు అందుకున్నారు. ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఉపఈవో పి.గురుప్రసాద్, ట్రస్టుబోర్డు సభ్యులు కట్టాసత్తయ్య, దేవిశెట్టి బాల కృష్ణ, కేసరినాగమణి,బచ్చుమాధవీకృష్ణ పాల్గొన్నారు.

**అమ్మవారి సేవలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన దుర్గమ్మకు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ తరగతుల అభివృద్ధి, మైనార్టీ సంక్షేమ మరియు వృద్ధ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారి దర్శనార్ధం రాగా వారిని ఆలయ ట్రస్టు బోర్డు కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిధ్యముల నడుమ స్వాగతించి, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటము అందచేశారు.

**లోక సంక్షేమానికి సూర్యోపాసన :** దుర్గమ్మ ఆలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే సూర్యోపాసన వేదోక్తంగా అర్చకస్వాములు నిర్వహించారు. సూర్యనమస్కారాలు, సౌర, అరుణ పారాయణ, ఆదిత్య హృదయం పఠించిన వేదపండితులు సూర్యునికి ప్రీతిపాత్రమైన ఎర్రని పూలు, గోదుమ నూక పాయసం, అన్నపాయసం నైవేద్యాలు సమర్పించి ధూప, దీప అర్చనలు నిర్వహించి, పెద్ద ఎత్తునపాల్గొన్న భక్తులకు ప్రసాదంగా అందచేశారు.

**నిత్యాన్నదానానికి విరాళం :** దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్ మాదాపూర్ శిల్పివ్యాలీకి చెందిన మునుకుంట్ల సతీష్ కుమార్, దీప్తి రు.1,00,000/-ల విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. వారికి అమ్మవారి దర్శనం కల్పించి, దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



తెలంగాణ రాష్ట్రమంత్రికొప్పుల ఈశ్వర్‌కు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ ఈవో, వైదిక సిబ్బంది

## నందిగామ మున్సిపాలిటీ వైఎస్ చైర్మన్ నాగరత్నమ్మ ఆకస్మిక మృతి

**నందిగామ(విజయవాడ),జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపాలిటీ వైఎస్ చైర్మన్,సీనియర్ వైకాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాడుగుల నాగరత్నమ్మ(అక్క) ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు.అక్క మృతి నందిగామ నియోజకవర్గ వైకాంగ్రెస్ పార్టీకి అనుకొని విషాదాన్ని మిగిల్చింది.ఆమె ఆకస్మిక మరణం పట్ల ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహన రావు (జగన్), ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసారు. మూడు దశాబ్దాలు నందిగామ పట్టణ,నియోజ కవర్గ స్థాయిలో క్రియాశీలక రాజకీయాల్లో నాగరత్నం పాల్గొంటున్నారు.ప్రభుత్వాస్ప త్రి మహిళ కార్మిక సంఘ నాయకురాలిగా ఆమె రాజకీయజీవితం ప్రారంభమైంది.తొలుత కాంగ్రెస్‌వాదిగా ఉన్న మాడుగుల నాగరత్నం వైకాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తరువాత ఆ పార్టీలో చేరారు.నియోజకవర్గంలో పార్టీకి క్రియాశీలకంగా రాకమునుపే ఆమె పట్టణంలో వైకాంగ్రెస్ కార్యకలాపాల్లో చురుగ్గా వ్యవహరించారు.దాదాపు 20దశాబ్దాల పాటు నందిగామ గ్రామ పంచాయతీ వార్డు మెంబరుగా పని



మాడుగుల నాగరత్నమ్మ (ఫైల్)

చేసారు.నగరపంచాయతీ కౌన్సిలరుగాపని చేసారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన ఎన్నికల్లో నందిగామ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలరుగా ఎన్నికయ్యారు.తరువాత మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.మున్సిపాలిటీ చైర్మన్ అస్వస్థతకు గురికావడంతో కొంత కాలం తాత్కాలిక చైర్మన్‌గా వ్యవహరించి, నందిగామ మున్సిపాలిటీ తొలి దళితచైర్మన్‌గా గుర్తింపులోకి వచ్చారు.తరువాత ఆమె వైస్ చైర్మన్‌గా కొనసాగారు. నందిగామ ఎస్సీ కాలనీ అభివృద్ధిలో ఆమె ఎంతో క్రియాశీలకంగా పనిచేసారు.ఆమె మరణాన్ని స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేని పరిస్థితి.ఆమె తమ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసారో,ఇతర పార్టీల నాయకులతోను మంచి స్నేహసంబంధాలు కలిగిఉండేవారు.ఎఎంసీ చైర్మన్ ఎండీ మస్తాన్,మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జయరామ్,ప్రభుత్వాస్పత్రి చైర్మన్ గుడివాడ సాంబశివరావు,ఆ ఆస్పత్రి సిబ్బంది,మున్సిపాలిటీ చైర్మన్ మండవ శ్రీలక్ష్మి,దళిత చైతన్యవేదిక నాయకులు కన్నెకంటి సజ్జనరావు,పెసరమిల్లి శేఖరరావు,ఏపీ మేధావుల పోరం అధ్యక్షుడు జి.విజయకుమార్, ఎన్‌సీసీ నాయకలు డాక్టర్ బొక్కా జార్జిముల్లర్,మట్టా ప్రసాద్,మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య,టీడీపీ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడరు శాఖమూరి స్వర్ణలతా,సీపిఎం నాయకులు కటారపు గోపాల్, చనుమోలు సైదులు,సీపీఐ నాయకులు చుండూరి సుబ్బారావు తదితరులు తీవ్ర విచారణ వ్యక్తం చేసారు.

## నేడు ఎస్కేయు స్నాతకోత్సవం

**అనంతపురం, జులై 16 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ స్నాతకోత్సవం సోమవారం జరగనుంది. ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ హాజరు కానున్నారు. 9150 మంది విద్యార్థులకు పట్టాలు, అలాగే 57 బంగారు పతకాలు, 71 పిహెచ్‌డి పట్టాలు బహూకరించనున్నారు. ఆదివారం భువన విజయం ఆడిటోరియంలో సన్నాహక స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విసి రామకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్‌కృష్ణమకుమారి, డీన్స్ ప్రొఫెసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**400 మందితో బందోబస్తు :** స్నాతకోత్సవానికి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి 400 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. ఇప్పటికే 400 పోలీసులు ఎస్కేయూ చేరుకున్నారు. వారికి విధుల నిర్వహణ గురించి డిఎస్పీ వెంకట శివారెడ్డి, సిఐ నరేందర్‌రెడ్డి, సిఐ దేవానంద్ పోలీసులకు నిర్వహించాల్సిన విధుల గురించి తెలిపారు.

**సన్నాహక స్నాతకోత్సవం :** శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముస్తాబైంది. ఆదివారం సన్నాహక స్నాతకోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ లక్ష్మయ్య, డీన్స్, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# మెండుగా కరెంటు, నిండుగా పంటలు

### బిఆర్ఎస్ హయాంలో అన్నపూర్ణగా మారిన తెలంగాణం

### కాంగ్రెస్ హయాంలో ఎప్పుడైనా కరెంటు బాగుందని అన్నారా?

**ఉచిత విద్యుత్‌పై ఎంత చర్చ జరిగితే బిఆర్ఎస్‌కు అంత మేలు: తెలంగాణ మంత్రి హరీష్‌రావు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై16:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని బిఆర్ఎస్ నేత,మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం హరీశ్‌రావు సమక్షంలో జహీరాబాద్,సంగారెడ్డి జిల్లా లకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేతలు బిఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవ న్‌లో చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ సంఘం నేతలు బిఆర్ఎస్‌లో చేరడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎకరానికి 3 గంటలు కరెంట్ చాలంటున్నారని, వ్యవసాయం దం డుగ అన్న చంద్రబాబు నాయుడికి రేవంత్‌రెడ్డి అసలైన వారసుడిగా మారారని ఆరోపించారు. రేవంత్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఉచిత కరెంట్ ఉత్త కరెంట్ అని అనలేదా? ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో కరెట్ లేదని, ఎవరైనా చనిపోతే స్నానాలు చేద్దామంటే కూడా నీళ్లు ఉండటం లేదని ఎమ్మెల్యేగా ఉండి రేవంత్ మాట్లాడారని పేర్కొన్నారు. ఆయన పార్టీ మారంగానే మాట మార్చిండని దుయ్యబట్టారు. గత పదేళ్ల కాంగ్రెస్ పాలనలో కరెంట్ బాగుందా? 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో కరెంట్ బాగుందా? చూసి ప్రజల్ని ఓటు వేయాలని అడుగు దామన్నారు.కాంగ్రెస్ పాలనఅంటే కాలిపోయేమోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మ ర్లు, కరెంట్ కోసం నాడు కళ్లల వత్తులు పెట్టుకుని చూడాల్సిన పరిస్థితి ఉండేనని తెలిపారు. గీతారెడ్డి మంత్రిగా ఉన్న జహీరాబాద్ ప్రాంతంలో కరెంట్ కోతలు, కెసిఆర్ పాలనలో నిండైన కరెంట్, నిండైన పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు. మా 9 ఏళ్ల పాలనలో ఎన్నడైనా కరెంట్ వస్తలేదని అసెంబ్లీ లో మాట్లాడారా? కరెంట్ ఫుల్లు కాబట్టి మాట్లాడలేదన్నారు. గతంలో కాంగ్రెస్ వాళ్లు అధికారంలో ఉంటే తెలుగుదేశం వాళ్లు, తెలుగుదేశం వాళ్లు అధికారంలో ఉంటే కాంగ్రెస్ వాళ్లు కందెనలు పట్టుకొని అసెంబ్లీకి వచ్చేవారని గుర్తు చేశారు. కాలి కుండలతో ఎండిపోయిన పంటలతో అసెంబ్లీకి వచ్చేవారని, పేర్కొన్నారు. 9 ఏండ్లలో ఎన్నడైనా ప్రతిపక్షాలు మాట్లాడాయా మీ పరిస్థితి కుడిదల పడ్డ ఎలుక లెక్క అయ్యిందని తెలిపారు. మూడు గంటల చాలని దొరికిపోయావని, నాలుక కొరుక్కున్నవు దాన్ని బుకాయించడానికి అడ్డం పొడుగు మాట్లాడుతున్నవు అని రేవంత్‌ను తప్పుపట్టారు. కెసిఆర్ పాలనలో అద్బుతమైన పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు 3 గంటలు కరెం ట్ కావాలో... 24 గంటలు కావాలో తెలియదా? అని ప్రశ్నించారు. రోజుకింత అభాసు పాలవుతున్నవు, కరెంటు మీద ఎంత చర్చ జరిగితే బిఆర్ఎస్‌కు



అంత మేలు అని పేర్కొన్నారు. పొన్నాల లక్ష్మయ్య విద్యుత్ మంత్రిగా ఉండే, ఆయన సొంత ఊరు కిలాసపూర్,కరెంట్ లేక పంటలు ఎండిపోతున్నయ్ అంటే, తాము 7,8 మంది ఎమ్మెల్యేలం పోయామని తెలిపారు. 3 గంటలు కూడా కరెంట్ వస్తలేదు,గంట గంటకు ట్రిప్ అవుతున్నదని నాడు రైతులు గగ్గోలు పెట్టారని, స్వయంగా విద్యుత్ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఊళ్లనే విద్యుత్‌కు దిక్కులేదని అని రైతులు ఏడ్చారన్నారు. అలాంటి పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఉన్నాయా నాటి లెక్క, గోస పడ్డ తెలంగాణ మాకు వద్దని రైతులు ఆలోచిస్తున్నరని పేర్కొన్నారు. నిండైన కరెంట్‌తో మెండైన పంటలు పండే బిఆర్ఎస్ పాలన అనుకుంటున్నారని తెలిపారు. కర్ణాటక,చత్తీస్‌గఢ్, రాజస్తాన్ తదితర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 24 గంటల కరెంట్ ఇస్తున్నారా? అక్కడ 6,7 గంటల కరెంట్ కూడా రావడం లేదన్నారు.

## కాంగ్రెస్ 'కొల్లాపూర్' బహిరంగ సభ వాయిదా

### తెలంగాణ పర్యటనపై స్పష్టత ఇవ్వని ప్రియాంక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 16:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కాంగ్రెస్ సభవాయిదా పడింది. ఈనెల 20న జరగాల్సిన సభను మరొక రోజు నిర్వహించ నున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జూపల్లి కృష్ణారావుతో పాటు పలువురు ఇతర పార్టీ నాయకులు ప్రియాంకగాంధీ సమక్షంలో హస్తంపార్టీలో చేరేందుకు పాలమూరు ప్రజా భేరి పేరున సభ నిర్వహించాలని పిసిసి నిర్ణయించింది.

అయితే పాలమూరు సభకు ఆహ్వానిస్తూ... కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ ఈనెల మొదటి వారంలోనే లేఖ రాసింది. కానీ ఇప్పటి వరకు ప్రియాంకగాంధీ షెడ్యూల్ ఖరారు కాలేదు. దీంతో సభను వాయిదా వేసుకోవాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే 20వ సభ నిర్వహించేందుకు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంటగ్ మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలోని ఓ కమిటీని పీసీసీ వేసింది.

# రాహుల్‌కి ఎడ్లు, వడ్లు తెలుసా?

### రైతాంగాన్ని దగా చేసిన కాంగ్రెస్ పార్టీ, కరెంటు,ఎరువుల కోసం రోడ్డెక్కిన రైతులు

**రేవంత్‌రెడ్డి ఆర్ఎస్ఎస్ ఏజెంట్, రైతు వేదికల వద్ద కాంగ్రెస్ వ్యతిరేక తీర్మానాలు చేయాలి: తెలంగాణ మంత్రి కెటిఆర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతాంగాన్ని దగా చేస్తూ,5 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ రైతులను అరిగోసా పెట్టిందని ఏనాడు రైతుల సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ మరోసారి రైతులను ముంచేందుకు రేవంత్‌రెడ్డి మూడు గంటల విద్యుత్ చాలు అనడం సరికాదని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటీ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు.ఆదివారం ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరైన మంత్రి కెటిఆర్ అనంతరం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ నివాసంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ మూడు పంటలు కావాలా మూడు గంటల కరెంటు కావాలా అని మంత్రి కెటిఆర్ అన్నారు.టిపిసిసి రేవంత్‌రెడ్డి మాటలే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అని ప్రశ్నించారు.ఐదు దశాబ్దాలు కాంగ్రెస్ పార్టీ రైతులను రాచిరంపాన పెట్టిందని,రాహుల్‌గాంధీకి ఎడ్లు,వడ్లు తెలువదని, పబ్బులు క్లబ్‌లే తెలుసని,రాహుల్‌గాంధీ లీడర్ కాదు,రీడర్ అని అన్నారు.80 వేల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి,శ్రీధర్‌బాబు,ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు సమాధానం చెప్పాలన్నారు.రానున్న పదిరోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు క్షమాపణ చెప్పేలా తీర్మానాలు చేస్తామన్నారు.టిఆర్ఎస్ విధానం మూడు పంటలని,కాంగ్రెస్ పార్టీ విధానం మూడు గంటల కరెంటని ఏద్దేవా చేశారు.ఉచిత కరెంటుపై ప్రజా క్షేత్రంలో చర్చకు సిద్ధమని,ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పాలన,9 ఏండ్ల సిఎం కెసిఆర్ పాలనపై చర్చించుకుందామన్నారు.ఎస్సారెస్పీ నుండి నీరు రాకపోయినా కాళేశ్వ రం ప్రాజెక్టు నుండి అనేక పంపౌజులు నిర్మించాలని వాటితోనే భూగర్భ జలాలు పెరిగి వ్యవసయానికి నీరు అందుతుందన్నారు. 2014 ముందు రైతులకు వ్యవసాయాన్నికి విద్యుత్ లేక సమయానికి ఎరువులు లేక విత్తనాలు లేక రోడ్లు ఎక్కి దర్నాలు



జగిత్యాలలో ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

చేశారని 2014 తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఎరువులు,విత్తనాలు సకాలంలో అందజే స్తూ రైతాంగాన్ని ఆదుకుంటున్నామన్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉచిత విద్యుత్తుతో పాటు 24 గంటల వ్యవసాయానికి విద్యుత్ అందజేశారు. తెలుపాలన్నారు రేవంత్‌రెడ్డి ఆర్ఎస్ఎస్ ఎజెంట్ అని తెలంగాణలో చంద్రబాబు కాంగ్రెస్ పార్టీ రెండు ఒకటేనా అని పేర్కొన్నారు.సిఎం కెసిఆర్ పరిపాలనలో గ్రామాల అభివృద్ధితో పాటు రైతాంగ సంక్షేమం మహిళల సంక్షేమం ఎంతో కృషి చేస్తున్నామని రేవంత్‌రెడ్డి చెప్పే మాటలు ఎవరు వినే పరిస్థితిలో లేదని పేర్కొన్నారు.

టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రతిగ్రామంలో రైతు వేదికల వద్దరైతులతో కలిసి కాంగ్రెస్ వ్యతి రేకంగా తీర్మాణాలు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసం తసురేశ్,పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనో హర్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పేరుతో రాజకీయమా?

### 'వేదిక'లో ప్రభుత్వం తీరును ఎండగట్టండి, రుణమాఫీ ఇక హుళక్కి!, రైతులకు టిపిసిసి చీఫ్ రేవంత్ బహిరంగ లేఖ

**హైదరాబాద్ జులై 16 ప్రభాతవార్త:** రైతు వేదికలపై రాజకీయాలు చేసేందుకు సిద్దమైన బిఆర్ఎస్ సర్కార్‌ను నిలదీయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రుణమాఫి అమలు కాలేదని, ధాన్యం అమ్మిన డబ్బుల బకాయిలు చెల్లించలేదని ఆయన ఆరోపించారు. పోడు భూ ముల పట్టాల వంటి రైతు సమస్యలు పరిష్కరించుడో..! బిఆర్ఎస్ బొందపె ట్టుడో తేల్చుకొందాం...అంటూ ఆయన రైతులకు ఆదివారంనాడు బహిరంగ లేఖ రాశారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులు ఎక్కడికక్కడ ప్రశ్నించాలని, రాబోయే ఎన్నికకలలో గద్దె దింపాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు ఈ మేరకు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాస్తూ రుణమాఫీ, కెసిఆర్ రైతు వ్యతిరేక విధానాలపై పోరా టాల కార్యాచరణకు పిలుపునిచ్చారు. రైతు రుణమాఫీ కోసం ఇన్నాళూ కళ్ళుకా యలు కాసేలా ఎదురు చూశాం. చివరి బడ్జెట్ ప్రవేశపెట్టడం అయిపోయింది. ఇక రుణమాఫి చేయబోదన్న విషయం స్పష్టత వచ్చేసింది. రైతులనుమోసం చేసే విషయంలో కెసిఆర్ ది ఆల్‌టైం రికార్డు. రాష్ట్రంలో రుణమాఫికి అర్హులైన రైతుల సంఖ్య 31 లక్షలు ఉండగా వారికి 20వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫి చేయాల్సివుంది. అయితే గత నాలుగున్నర ఏళ్ళుగా నిలువునా రైతు లను మోసం చేసిందని ఆయన ఆరోపించారు.కెసిఆర్ మాటలకు మోసపోయి అప్పుల ఊబిలో చిక్కిన మన సహచరులు దిక్కు తోచని స్థితిలో ఆత్మహత్యలకు ఒడిగడుతున్నారని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని జారీ చేసిన ఆదేశాలు కాగితాలకు మాత్రమే పరిమితమైనాయని రేవంత్ రెడ్డి ఎత్తి చూపారు. జూన్ 15నాటికి ధాన్యం సేకరణ బకాయిలు రూ 6,800 కోట్లు వున్నాయని రైతులకు గుర్తు చేశారు. గత తొమ్మిది ఏళ్ళుగా అసైన్డ్‌భూములు లక్షల ఎకరాలను ప్రభుత్వం లాక్కొందన కానీ దళిత,గిరిజనులకు భూములు పంచలేదని ఆయన తీవ్ర ఆగ్రహం లేఖలో వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో పోడు భూములకు పట్టాలపై కెసిఆర్ ప్రభుత్వం హడావిడి మొదలు పెట్టిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 11.50లక్షల ఆదివాసిలు పోడుభూములు పొందటానికి అర్హులు కాగా నాలుగు లక్షల మందికి పట్టాలు ఇచ్చినట్లు చేసి చేతులు దులుపుకుందని ఆయన పేర్కొన్నారు. రైతులకు ఎరువులు ఫ్రీగా ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన లేఖలో పేర్కొన్నారు. 24 గంటల ఉచితం అని 10గంటలు కూడా కరెంటు ఇవ్వడంలేదని ఆరోపించారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లలో లాగ్ బుక్ లే దీనికి సాక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ఈ ఆధారాలనఉ బయటపెట్టడంతో ప్రభుత్వం ఉలికిపడిందని రేవంత్ తెలిపారు. ధాన్యం కొనుగోలు పై కేంద్రం,రాష్ట్రప్రభుత్వం దొంగాట ఆడుతున్నారని మండిపడ్డారు. రైతులను మోసం చేయడంలో కెసిఆర్ ది ఆల్ టైం రికార్డు అని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రైతు వేదికల సాక్షిగా రాజకీయానికి బిఆర్ఎస్ నేతలు వస్తున్నారని ఆ రైతు ద్రోహులకు బుద్ది చెప్పడానికి ఇదొక సదవకాశమని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో సమస్యలపై



నిలదీసేందుకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు.రైతు రుణమాఫీ ఎపుడో ప్రశ్నించాలని కోరారు. ధాన్యం డబ్బులు ఎపుడు జమచేస్తారని నిలదీయాలని ఆయన రైతులను కోరారు. పోడు పట్టాలు ఎపుడు ఇస్తారని గళం విప్పాలని ఆయన లేఖలో రైతులను కోరారు.

# 21వ లా కమీషన్ సిఫారసుపై మోడీ వైఖరేంటి

పొన్నూరు, జూలై 16, ప్రభాతవార్త: 21వ లా కమిషన్ సిఫారసుల మీద ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం వైఖరిని తెలియజేయాలని, అప్పుడు ప్రజలు తమ వైఖరేంటో తెలియజేస్తారని ఉమ్మడి పౌరస్మృతిపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. యూనిఫాం సివిల్ కోడ్ మీద దేశవ్యాప్తంగా చర్చజరగాలని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రకటించారన్నారు. ఇందు కోసం 22వ లా కమిషన్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించారన్నారు. యుసిసి సమర్ధించేవారంతా ఒక ప్రక్క ఉన్నట్లు, యుసిసిని వ్యతిరేకించేవారంతా మరో పక్క వున్నట్లు వాళ్ళంతా దేశాభివృద్ధిని, ఐక్యతను అడ్డుకుంటున్నట్లు చిత్రీకరించాలనేది మోడి అభిప్రాయమని, అందులో ఏ మాత్రం సందేహం లేదన్నారు. ఇదే మోడి ప్రభుత్వం గతంలో మొదటిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత యుసిసి మీద 21వ లా కమిషన్‌ను నియమించిందన్నారు. ఆ లా కమీషన్ 201లో నివేదిక ఇచ్చింది. ఆ లా నివేదిక చాలా స్పష్టంగా ఇప్పుడున్న పరిస్థితులలో యుసిసి విషయంలో ముందుకెళ్ళడం అనవసరమని స్పష్టంగా చెప్పిందన్నారు. ఏ కమ్యూనిటికీ ఆ కమ్యూనిటీ, ఏ మతానికి ఆ మతం, కొన్ని కులాలలో ఏ కులానికి ఆ కులం, కొన్ని తెగల్లో ఏ తెగకు ఆ తెగ అందులో వున్న వివక్షత, అందులో వున్నటువంటి అసమానతలు, అందులో వున్న లోపాలు మందుదు సంస్కరించుకోవడం లేదా ప్రాధాన్యతగాని ఇవ్వాలని లా కమిషన్ చెప్పిందిన్నారు. మహిళల మీద దాదాపు అన్ని మతాలలో ఉన్న వివక్షత మీద దృష్టిపెట్టి అది పోయేలా సవరించి దాన్ని ఉమ్మడి చట్టాల పరిధిలోకి వాటన్నింటిని తీసుకురావాలని చెప్పిందన్నారు. ఆ నివేదిక సిఫారసు ఏమి చెప్పిందో ఆ సిఫారసు మీద మోడి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమిటి? దానిని మోడి ప్రభుత్వం ఆమోదించిందా..? తిరస్కరించిదా? ఆమోదిస్తే ఈ ఐదు సంవత్సరాల కాలంలో అమలు చేయడానికి ప్రయత్నాలేమిటి? తరిస్కరిస్తే ఎందుకు తిరస్కరించారు? ఈ ప్రశ్నలకు దేనికీ సమాధానం చెప్పకుండా, మళ్లీ కొత్తగా లా కమిషన్ నియమించారు ఎందుకు? అంటే ఐదు సంవత్సరాలు అయిపోయింది కాబట్టి నియమించా, ఐదు సంవత్సరాలు ఎందుకు అయిపోయింది? మీరు ఏమి చేయకుండా ఆనివేదికను పక్కనపడేసి నాటకమాడితే ఐదేళ్ళు అయిపోయాయన్నారు. ఎందుకు 2018లో మోడి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోలేదు. దానికి సమాధానం చెప్పకుండా దేశ ప్రజలందరి ముందు ఉమ్మడి పౌర స్మృతి ఉండాలా వద్దా? ఏమిటి చర్చ? పోనీ ఉమ్మడి పౌరస్మృతిలో ఫలానా ఫలాలా అంశాలు నేను కలపాలనుకొంటున్నాను దీని మీద మీ అభిప్రాయం ఏమిటి అని చర్చకు పెట్టారా..? లా కమిషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారా? ఏమీ లేదు. దీనిని బట్టి క్లియర్గా అర్థమవుతున్నదేమిటంటే ఈయనకు ఉమ్మడి పౌరస్మృతి అక్కర్లేదు. మొత్తం ఆయా మతాలలో ఉన్న వివక్షతను రూపుమాపే ఆలోచనాలేదు ఈ పేరుతో 2024 ఎన్నికల దాకా విద్వేషాలు రెచ్చగొంట్టే రాజకీయాలు నడపడమొక్కటే ఈయనకున్న అసలు సందేహం. ఆ ఉచ్చులో మన ప్రజలు పడకుండా




ముందు 21వ లా కమిషన్ సిఫారసులపై మోడి ప్రభుత్వ వైఖరి తెలియజేయాలని, అప్పుడు ప్రజల వైఖరిని తెలియజేస్తారన్నారు. సమావేశంలో ఎపిసిఎల్‌సి నాయకుడు డాక్టర్ తుమాటి రాజారావు, మాట మహానాడు రాష్ట్ర నాయకుడు మల్లెల వెంకట్రావు, ప్రముఖ న్యాయవాది షేక్ బాజిసాహెబ్, బిఎస్‌పి నాయకుడు యాతాటి కిషోర్, వైకాపా నాయకుడు గేరా సుబ్బయ్య, కెఎన్‌పిఎస్ నాయకుడుల తోడేటి శ్రీనివాస్, ఆంధ్ర ముస్లింలీగ్ పార్టీ నాయకులు అల్తాప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకుడు దేవరకొండ కోటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది మగ్బుల్‌బేగ్, విశ్రాంత ఉపాధ్యాయులు షేక్ బద్రుద్దీన్, సొంగా జాకబ్, గుడిసెవాసుల సంఘం నాయకుడు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రజా నాట్యమండలి కన్వీనర్ ఆరేటి రామారావు అధ్యక్షత వహించారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్‌గా ప్రముఖ న్యాయవాది షేక్ బాజిసాహెబ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

# క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు అక్షయపాత్ర కిచెన్ సందర్శన

మంగళగిరి, జూలై 16, ప్రభాతవార్త :
మంగళగిరి నగర పరిధిలోని ఆత్మకూరు అక్షయపాత్ర ఫౌండేషన్ యొక్క సెంట్రలైజ్డ్ కిచెన్ (కేంద్రీకృత వంటశాల)ను ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు సందర్శించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకమైన జగనన్న



గోరుముద్ద పథకం ద్వారా 30,000మంది పిల్లలకు ఇక్కడి నుండి ద్వారా దాదాపు 25వాహనాలతో ఇన్సులేటెడ్ కంటైనర్లలో ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ అనేది లాభాపేక్ష లేని సంస్థ, ఇది భారతదేశంలో మధ్యాహ్న భోజనం ద్వారా పిల్లల పోషకాహార లోపాన్ని పరిష్కరించడానికి కృషిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా అక్షయపాత్ర మంగళగిరి ప్రెసిడెంట్ వంశీధార దాస మాట్లాడుతూ, ఆచార్యులు జగద్గురు శ్రీల ప్రభుపాదుల ఆశయాలతో 1500మందితో ప్రారంభమైన మధ్యాహ్న భోజన కార్యక్రమం ద్వారా అక్షయపాత్ర ఈరోజు దేశవ్యాప్తంగా 13రాష్ట్రాలు మరియు 2కేంద్ర పాలిత ప్రాంతంలోని దాదాపు 20,000పైగా పాఠశాలలు 22లక్షలకు పైగా పిల్లలకు ప్రతిరోజు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తుందని చెప్పారు. క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు అక్షయపాత్రకు వచ్చి మమ్ములను ప్రోత్సహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విలాస విగ్రహ దాస, అక్షయపాత్ర సిబ్బంది తదితరులు

# చేతి రాతపై విద్యార్థులకు అవగాహన

గుంటూరు కల్చరల్, జూలై 16, ప్రభాతవార్త :
విజ్ఞానందా బాలకుటీర్ ఆధ్వర్యంలో విజ్ఞానందా బాల కుటీర్ చైతన్యపురిలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు మరియు హైస్కూల్ విద్యార్థిని విద్యార్థుల కొరకు చేతిరాతపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ సిహెచ్ సంపూర్ణ ప్రసూన తెలిపారు. కార్యక్రమానికి ప్రముఖ చేతిరాత నిపుణులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉప్పాల రామ్మోహన్‌రావు పాల్గొని మాట్లాడుతూ 10వేల మంది ఉపాధ్యాయులు, లక్ష మంది విద్యార్థుల చేతిరాతను మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అందులో భాగంగా గత రెండేళ్ళలో 2000మంది ఉపాధ్యాయులు, 25వేల మంది విద్యార్థుల చేతిరాతను మార్చినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బి.వి.నాగేశ్వరరావు ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ చేతిరాత బాగున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, విజయం వైపు దారి తీసుతుందని మెరుగైన చేతిరాతతో చదువుపై ఏకాగ్రతతో ముందుకు వెళతారని కనుక ఉపాధ్యాయులు, విద్యార్థులకు చేతిరాతలోని నైపుణ్యాలు, మెళకువలు పెంపొందించేందుకు కృషిచేయాలని తెలిపారు. చేతిరాత నిపుణులు ఉప్పాల రామ్మోహనరావును దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో 100మంది ఉపాధ్యాయులు, ట్రస్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ రమేష్, శావల్యాపురం మండల ఏంఈఓ-2 లలితకుమారి, శావల్యాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.విజయలక్ష్మి, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం గంగవరకు వెంకాయమ్మ, విజ్ఞానంద బాలకుటీర్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ చిన్నం, సాంబశివరావు, ప్రసూన చేతిరాత నిపుణులు కెఎస్ ప్రసాద్, సాయి విశ్వనాథ్, పి.రాధాకృష్ణమూర్తి, పి.పద్మ, బురాన్, నాగమణి, పి.శ్రీనివాసరావు, టి.శ్రీనివాసరావు, ప్రసాదు, పి.పద్మ, ఎస్.సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

గుంటూరు కల్చరల్, జూలై 16, ప్రభాతవార్త :
దూదేకుల, నూర్ భాషా ముస్లీం కొరకు వైఎస్సార్ షాదీ తోఫా పథకం కింద లక్ష రూపాయలు ప్రకటిస్తూ జీవో జారీచేసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కి హర్షం వ్యక్తంచేస్తూ ఆదివారం జగన్మోహనరెడ్డి చిత్రపటానికి నూర్‌భాషా, దూదేక ముస్లీం సంఘ పెద్దలు, గుంటూరు జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్‌ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టార్ మస్తాన్ మాట్లాడుతూ సీఎం జగన్మోహనరెడ్డి వైఎస్సార్ షాదీ తోఫాను ముస్లీం సోదరులతోపాటు నూర్‌భాషా, దూదేకుల ముస్లీం లకు వైఎస్సార్ షాదీ తోఫా అమలయ్యేందుకు కృషిచేసిన డిప్యూటీ సిఎం, ఎమ్మెల్సీ ప్రభుత్వ సలహాదారులైన సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు మైనార్టీ ప్రిన్సిపల్ సెక్రటరీ కమీషనర్ ఇంతియాజ్ కు ప్రత్యేక అభినందనలు నూర్‌భాషా సోదరులతోపాటు, గుంటూరు జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్ తెలపడం జరిగింది. గత టిడిపి ప్రభుత్వంలో నూర్‌భాషా దూదేకుల ముస్లీంలకు దుల్హన్ పథకం కింద రూ.50వేలు ఇస్తే వైసీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్సార్ షాదీ తోఫా కింద ముస్లీం సోదరులతో పాటు నూర్‌భాషా ముస్లీం సోదరులకు రూ.1లక్ష ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. గతంలో టిడిపి ప్రభుత్వం నూర్‌భాషా సోదరులను ఓటు బ్యాంకుగానే వాడుకున్నారే గానీ వారి అభివృద్ధికి ఎటువంటి కృషిచేయలేదు, కానీ ఈ ప్రభుత్వంలో ముస్లీం సోదరులతోపాటు నూర్‌భాషా దూదేకులకు ముస్లీంలకు సోదరులతో సమానంగా మున్సిపల్ చైర్మన్లతో అనేక నామినెట్ పదవులు అవకాశం కల్పించి వారి అభివృద్ధికి ఎంతగానో కృషిచేశారు. నూర్ భాషా, ముస్లీం సోదరులకు వక్ఫ్‌బోర్డు కమిటీలో అవకాశం కల్పిస్తున్న ఘనత ఒక్క జగన్మోహనరెడ్డి కే దక్కుతుంది. నాకు వక్ఫ్‌బోర్డులో వైస్ ప్రెసిడెంట్ కల్పించడమే...అదేవిధంగా రానున్న ఎన్నికల్లో జగనోమ్హనరెడ్డి పిలుపుమేరకు 2024ఎన్నికల్లో 175కు 175 సీట్లు గెలిపించి జగనోమ్హనరెడ్డి ని మరల సీఎం చేసేందుకు దూదేకుల, నూర్‌భాషా ముస్లీం సోదరులందరూ కలసికట్టుగా కృషిచేయాలన్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో ముస్లీం సోదరులతో పాటు మా జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సీట్లు అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాకాని మస్తాన్, చుట్టుగుంట బాజీ, ఆశీఫ్, నుదురుపాడు మస్తాన్‌వలీ, నల్లపాడు బాజీ, ఫారెస్టు మీరావలి, మార్కెట్ ఖాశీం, నూర్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే-30పై ప్రమాదాల నివారణకు ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు

ఎ కొండూరు, జులై 16, ప్రభాత'వార్త' : విజయవాడ తిరువూరు జాతీయ రహదారి-30పై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం, అందులో అనేక మంది వాహన చోదకులు మృత్యువాత పడుతుండడంతో ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు సిఐ రుద్రరాజు భీమరాజు ఈ జాతీయరహదారి సర్కిల్ పరిధిలో ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు నడుము బిగించడంతో ఈ ప్రాంత ప్రజలు, పలువురు వాహన చోదకులు సిఐ భీమరాజును అభినందిస్తున్నారు. ఈ జాతీయ రహదారిపై ఈ సర్కిల్ పరిధిలో ఎక్కువగా ప్రమాదకర మలుపులు ఉండడంతో ఎన్‌హెచ్-30 విజయవాడ ఉన్నతాధికారులు ఎటువంటి ప్రమాదకర సూచికల బోర్డులను ఏర్పాటు చేయకపోవడం శోచనీయం, ఈ దశలో తిరువూరు సిఐ, ఎ కొండూరు ఎస్సై ఆర్.అంకారావు, సిబ్బంది ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయించడంతో వాహనదారులు కొంత మేర మలుపుల్లో అతివేగాన్ని నియంత్రించుకొని, నిదానంగా వెళుతుండడంతో ప్రమాదాలు కొంతవరకు నివారించినట్లుగా ఉంది. ఈ జాతీయ రహదారిపై మండల కేంద్రమైన ఎ కొండూరు పోలీస్‌స్టేషన్ కూతవేటు దూరంలో ఉన్న యాదవ బజార్ రోడ్డు క్రాసింగ్ వద్ద పొలాలు, చేలల్లో వెళ్లే రైతులు, రైతు కూలీలను వాహనాలు ఢీకొని రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నారు. అందువల్ల ఈ యాదవ బజార్ టర్నింగ్ రోడ్డు క్రాస్ రోడ్డు వద్ద ర్యాంపులు ఏర్పాటు చేసి హైవే స్పీడ్ బ్రేకర్లు నెలకొల్పాలని, తద్వారా ఈ క్రాస్ రోడ్డు టర్నింగ్ నుండి గ్యాస్ కంపెనీ, ప్రైవేట్ కాన్వెంట్, ప్రైవైట్ హాస్పిటల్, మస్జీద్, చర్జీలకు వెళ్లే ప్రజలకు ప్రాణరక్షణ ఉంటుంది. వెంటనే ఈ యాదవ బజార్ క్రాస్ రోడ్డుకు ర్యాంప్‌లు, హైవే స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రాంత మండల ప్రాంత ప్రజలు, వాహన చోదకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉపాధ్యాయుల హాజరుపై ప్రభుత్వం నజర్

## ప్రతినెలా 5 లోపు డీఈవోలు ఉపాధ్యాయుల హాజరును ఆర్‌జేడీలకు పంపించాలి

## పర్మిషన్ లేకుండా గైర్హాజరు అయిన వారిపై చర్యలు

హైదరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:
రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల హాజరుపై పాఠశాల విద్య శాఖ నజర్ పెట్టింది. ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకుండానే ఉపాధ్యాయులు పాఠశాలలకు డుమ్మా కొడుతున్నారని పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారుల దృష్టికి రావడం తో.. ఉపాధ్యాయుల హాజరుపై దృష్టి పెట్టింది. రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన జిల్లా విద్యాధికారులు(డీఈవో) జిల్లాలోని ఉపాధ్యాయుల హాజరునున ప్రతినెలా 5 లోపు ఆర్‌జేడీలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య డైరక్టర్ డీఈవోలను ఆదేశించారు. ఉపాధ్యాయుల అటెండెన్స్‌ను పెంచడమే కాకుండా.. పర్మిషన్ లేకుండా గైర్హాజరయ్యే ఉపాధ్యాయులను కట్టడి చేయడంతోపాటు వారిపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులు సిద్ధమయ్యారు.

# ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

## టమాటా రేట్ల పెరుగుదలే ప్రత్యక్ష ఉదాహరణ

## ఎన్నికల్లో లబ్ది కోసమే యూసీసీపై చర్చ

## మణిపూర్‌లో సంఘ్‌పరివార్ వల్లే మంటలు

## సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త: దేశంలో ధరలను నియంత్రించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు విమర్శించారు. అందుకు టమాట రేట్లు పెరగడమే నిదర్శనమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రాబల్యం రోజు రోజుకి తగ్గుతోందన్నారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు శనివారం, ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరిగాయి. సమావేశంలో బీవీ రాఘవులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే ద్రవోల్బణం 4.8 శాతానికి చేరిందన్నారు. ధరల స్థిరీకరణ కోసం రాష్ట్రాలకు డబ్బు కేటాయించి, సబ్సిడీపై నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని సూచించారు. టోకు వ్యాపారులకు కనక వర్షం కురిపించడం కోసమే మోడీ సర్కార్ ధరల నియంత్రణ చర్యలు చేపట్టట్లేదని వివరించారు. తనపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధి పొందే ఉద్దేశంతోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లా కమిషన్ ముందు పెట్టిన ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) అంశంపై చర్చను లేవదీసిందని విశ్లేషించారు. దీనికి ప్రధాని నరేంద్రమోడీనే స్వయంగా సారధ్యం వహిస్తున్నారని తెలిపారు. ఈ చర్యను సమర్ధించుకునేలా బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, సంఘ్‌పరివార్ దుర్మార్గమైన ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయని వాటికి ప్రజాక్షేత్రంలోనే అడ్డుకట్ట వేయాల్సి ఉందని స్పష్టం చేశారు. యూసీసీపై ఇప్పటి వరకు కేంద్రం ఒక నివేదికను రూపొందించి చర్చకు పెట్టలేదనీ, కేవలం ఊహాగానాలతోనే ప్రజల మధ్య చర్చను జరుపుతున్నదని అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం మెజారిటీ మతస్తుల ఓట్లను రాబట్టుకోవాలనేదే బీజేపీ తాపత్రయమని బీవీ రాఘవులు విమర్శించారు. మణిపూర్‌లో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి, విధ్వంసాన్ని సృష్టించడంలో సంఘ్‌పరివార్ పాత్ర ప్రధానమైందని విమర్శించారు. అక్కడి మైతీ, కుకి తెగల మధ్య మతం ప్రాతిపదికన విద్వేష బీజాలను సంఘ్‌పరివార్ శక్తులు చాలా కాలం నుంచి నాటుతున్నాయని తెలిపారు. ఆ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్ సమస్యను సక్రమంగా పరిష్కరించ కుండా.. వివాదస్పదం చేసి, ఘర్షణ వాతావరణం తలెత్తడానికి కారణమైందని వివరించారు.

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వివిధ కోర్సులకు ప్రవేశ పరీక్షలు

హైదరాబాద్ (నాంపల్లి), జూలై 16 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికిగాను వివిధ కోర్సులకు సంబంధించిన విద్యార్థులకు ఈ నెల జూలై 27, 28వ తేదీల్లో నిర్వహించనున్న ఆయా ప్రవేశ పరీక్షల వివరాలను విశ్వవిద్యాలయం సెంట్రల్ అడ్మిషన్ కమిటీ డైరెక్టర్ డా. బి.రాధ మీడియాకు తెలిపారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరీక్షా కేంద్రంలో నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షలు 27 గురువారం ఉదయం 10.30 నుండి 1.00గంటల వరకు ఎం.ఎ మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజంలో; మధ్యాహ్నం 2.00 నుండి 3.30గంటల వరకు ఎం.ఎ జ్యోతిషంలో; సాయంత్రం 4.00 నుండి 5.00గంటల వరకు బి.ఎఫ్.ఎ.లో; 28 శుక్రవారం ఉదయం 10.30 నుండి 1.00గంటల వరకు ఎం.ఎ తెలుగు; మధ్యాహ్నం 2.00 నుండి 3.30గంటల వరకు ఎం.ఎ హిస్టరీ, కల్చర్ అండ్ టూరిజంలో; సాయంత్రం 4.00 నుండి 5.00గంటల వరకు బి.ఎల్ఐ.ఎస్‌సి కోర్సుల్లో జరుగుతాయని వివరించారు. బి.ఎఫ్.ఎ అభ్యర్థులకు 27 గురువారం ఉదయం 11గంటల నుండి ప్రాయోగిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 25 మంగళవారం నుండి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవలసిందిగా తెలియజేశారు. ముఖ్యగమనిక : ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకునే వారు తేదీ: 22-07-2023 శనివారం వరకు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచు కోవచ్చునని ఆమె పేర్కొన్నారు.

# హైదరాబాద్ నుంచి నేరుగా అమెరికాకు విమాన సర్వీసు ఏర్పాటు చేయాలి

హైదరాబాద్, జూలై 16 ప్రభాతవార్త: హైదరాబాద్ నుంచి నేరుగా అమెరికాకు విమాన సర్వీసుల ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని యుఎస్ ఎన్నారైలు కోరారు. ఈమేరకు కేంద్ర మంత్రికి ఒక వినతిపత్రాన్ని అందించారు. అమెరికారలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలుగు ఎన్నారైలు కలిసి తమ విజ్ఞప్తిని లేఖ రూపంలో అందించారు. ఢిల్లీ, ముంబై వంటి అనేక ఇతర భారతీయ నగరాలు ఇప్పటికే యుఎస్‌ఎలోని ప్రధాన నగరాలతో నేరుగా విమాన కనెక్షన్‌లను కలిగి ఉన్నాయని, యుఎస్‌యు నుంచి హైదరాబాద్‌కు నేరుగా విమానాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఇతర పెద్ద పట్టణాలకు సమాంతర అభివృద్ధి సాధ్యమౌతుందని వివరించారు. వాణిజ్యం, పెట్టుబడులు, పర్యాటకం కోసం ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్ ఆకర్షణను పెంచుతుందన్నారు. యుఎస్‌ఎ నుంచి హైదరాబాద్‌కు నేరుగా విమాన మార్గాన్ని ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలను సాంస్కృతిక మంత్రిత్వశాఖ, పర్యాటక శాఖ పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఎయిర్ ఇండియా కొత్త ఫ్లైట్‌లను ఆర్డర్ చేయడంతో పాటు కొత్త రూట్లలో విమాన సర్వీసులను తెచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. కేంద్ర అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా ప్రవాసులు కోరిన నెరవేరేలా చూస్తామని కిషన్‌రెడ్డి హామి ఇచ్చారు. కేంద్రమంత్రికి వినతి పత్రం ఇచ్చిన వారిలో విలాస్ జంబుల, లక్ష్మణ్, సంతోష్, శ్రీకాంత్, ప్రదీప్, వంశీ, మధుకర్‌రెడ్డి, రామ్ వేముల, రఘువీర్‌రెడ్డి, శ్రీనివాస్ దార్గులలు ఉన్నారు.

### కిషన్‌రెడ్డితో టిడిఎఫ్ నేతల సమావేశం

తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన కిషన్‌రెడ్డితో అమెరికాలో ఉన్న ప్రవాస తెలంగాణ వాదులు, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం నేతలు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైనందుకు శుభాకాం క్షలు తెలిపారు. టిడిఎఫ్ మాజీ అధ్యక్షులు మురళీ చింతలపాని, లక్ష్మణ్, ఇతర కార్యవర్గ సభ్యులతో కిషన్‌రెడ్డి భేటి అయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాధనంలో ప్రవాస తెలంగాణ వాసులు, ముఖ్యంగా టిడిఎఫ్ పోషించిన పాత్రను ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి ప్రస్తావించారు.


# గ్యాస్ లీకేజీ ఘటనలో మరో బాలుడు మృతి

## ఆరుకు చేరిన మృతుల సంఖ్య

హైదరాబాద్ (ధర్నాచౌక్), జూలై 16, ప్రభాతవార్త: ఈనెల 11వ తేదీ దోమలగూడలోని రోజ్ కాలనీలో జరిగిన గ్యాస్ లీకేజి ఘటనలో తీవ్ర గాయాల పాలయ్యి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో బాలుడు నిహాన్ (4) ఆదివారం మరణించాడు. బోనాల పండుగ సందర్భంగా పుట్టింటికి వచ్చిన ధనలక్ష్మి, ఆమె పిల్లలు ముగ్గురుతో పాటు ఆమె తల్లి పద్మ (55), పద్మ చెల్లి నాగమణి (40) గ్యాస్ లీకేజీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, గాంధీలో చికిత్స పొందుతూ మృతిచెందటంతో రోజ్ కాలనీలో విషాధఛాయలు అలుముకు న్నాయి. ప్రస్తుతం నాగమణి భర్త ఆనంద్ గాంధీ ఆసుత్రిలో చికిత్స పొందుతు న్నాడు. అతని పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు సమాచారం.

# రైతు సంక్షేమ అభివృద్ధి వైపే సిఎం చూపు

విజయపురిసౌత్, జూలై 16 ప్రభాతవార్త : మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలంలోని చింతళతాండ గ్రామంలో వైఎస్సార్ జలకళ పథకం ద్వారా రైతు పొలాల్లోని బోర్లకు ప్రభుత్వ



విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి ఛైర్మన్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడ్డ పల్నాడు ప్రాంతంలో వైఎస్సార్ జలకళ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకి ఉచిత సాగునీరు, బోరు, విద్యుత్, మోటారు పంపిణీ చేస్తారని తెలియజేశారు. వైఎస్సార్ జలకళ ద్వారా 2.50 ఎకరాల నుంచి 5 ఎకరాల లోపు రైతులు ఈ పథకానికి వరిస్తారని, రైతు సంక్షేమ అభివృద్ధి వైపే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలియజేశారు. వైఎస్సార్ జలకళ పథకం నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి, ఎంపీపీ తనయుడు బూడిద శ్రీనివాసరావు, మండల సచివాలయాల కన్వీనర్ శౌరెడ్డి వీరారెడ్డి, సర్పంచ్ శ్రీనునాయక్, ఉప సర్పంచ్ లచ్చునాయక్, ఎంపిటిసి సీతబుజ్జినాయక్, సక్రు, మనక్, హము, హనుమంతు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు

# ప్రభుత్వం అన్నిరంగాల్లో పూర్తిగా విఫలం

## రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి

కొల్లిపర, జూలై 16 ప్రభాతవార్త:
ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని అన్నవరం లంకలో టీడీపీ నాయకులు



భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని రెండవరోజు నిర్వహించి ఇంటింటికీ తిరుగుతూ చంద్రబాబు తీసుకొచ్చిన మెనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం సంక్షేమం మాటున దోపిడికి పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల పేదలకు సామాజికంగా..ఆర్థికంగా న్యాయం చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నిత్యావసర సరుకుల దరలు ఆకాన్నంటాయని..దీంతో పేద ప్రజలు బ్రతకలేని పరిస్థితి ఏర్పండిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి, తాతా ఆంజనేయులు, ఎం.రవిబాబు, గురివిందపల్లి సారధి, తోడేటి దాసు, అద్దెపల్లి రమేష్, కనపాల రవీంద్ర, దావులూరు చినబాబు, కన్నెగంటి కోటేశ్వరరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# దళిత గిరిజన చైతన్య సదస్సులకు తరలిరండి

గుంటూరు కల్చరల్, జూలై 16, ప్రభాతవార్త :
కారంచేడు సంఘటన రోజు నుండి ఆగస్టు 6చుండూరు మృతవీరుల సంస్మరణ సభ వరకు దళిత గిరిజనులకు ఐక్యత చైతన్య సదస్సులను గ్రామ గ్రామానా జరుపుటకు భీమ్ భారత్ రాష్ట్ర వ్యాప్త ప్రచారంలో భాగంగా ఆదివారం పెద్దకాకాని గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కారంచేడు చుండూరు మృతవీరుల సంస్మరణ సభల కరపత్రాన్ని స్థానిక నాయకులతో కలసి ఆవిష్కరించడం జరిగింది. భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత బహుజనులు ఎదుర్కొంటున్న సంఘటనపై అనేక విషయాలను చర్చించుకొనుటకు వచ్చేనెల 6వ తేదిన గుంటూరులో అంబేడ్కర్ భవన్‌లో సభా కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి దళిత గిరిజన ప్రజాసంఘాల ప్రతినిధులు ప్రముఖన్యాయవాదులు పాల్గొంటారని గత కొంతకాలంగా దళిత బహుజనులపై జరుగుతున్న



అత్యాచారాలు అణచివేత పై ప్రభుత్వం నిలుపుదల చేసిన 27ఎస్సీ, ఎస్టీ, ప్రభుత్వ పథకాలను, 4ఏళ్ళుగా ఎసీస్, ఎస్టీ, సబ్‌ప్లాన్ నిధులను తిరిగి ఎసీస్, ఎస్టీ ప్రజలకు ఖర్చు పెట్టేవిధంగా సుదీర్ఘంగా చర్చించి అన్ని పార్టీ ప్రతినిధులకు సభలో చర్చించిన విషయాలను సభలో ఎసీస్ ఎస్టీ అట్రాసిటి చట్టం పనితీరుపై తీర్మానాలు ఉంటాయని పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. భీమ్ భారత్ రాష్ట్ర ఎసీస్, ఎస్టీ, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అంకం శ్యామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎసీస్, ఎస్టీ ఉద్యోగులు ప్రభుత్వ పరంగా అణచివేతకు అవమానాలకు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలపై మన సమస్యలను మనమే పరిష్కరించుకునే దానికి మన ప్రజలను మనమే చైతన్య పరచుకోవాలని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ఎసీస్ డిపార్ట్‌మెంట్ నాయకులు ఎలమంద మాట్లాడుతూ అన్ని పార్టీలు రాజకీయంగా ఆర్థికంగా దళిత బహుజనులను అన్ని విధాలుగా అణచివేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కరపత్రం ఆవిష్కరించిన వారిలో భీమ్ భారత్ జిల్లా నాయకులు నేలం ఆనంద్, తాటిగిరి రాజు, సుబ్బారావు. తదితరులు పాల్గొన్నారు.

# పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ అథ్లెట్

## లాంగ్‌జంప్‌లో రజతం సాధించిన మురళి




**న్యూఢిల్లీ:** బ్యాంకాక్ వేదికగా జరుగుతున్న ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్లు పలు పతకాలుసాధించారు. భారత స్టార్ లాంగ్‌జంపర్ మురళి శ్రీశంకర్‌కు ఈపోటీల్లో రజతం దక్కింది. తనఅద్భుతమైన ప్రదర్శనతో పతకంతోపాటు 2024 ప్యారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకు బెర్త్ ఖరారుచేసుకున్నాడు. ఇలా ఖరారుచేసుకున్న తొలి భారత ట్రాక్ అండ్‌ఫీల్డ్ అథ్లెట్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో భారత అథ్లెట్లు ఒక స్వర్ణం, మూడు రజతాలు, ఒక కాంశ్యంతో కలిపి ఐదు పతకాలు సాధించారు. పురుషుల లాంగ్‌జంప్‌లో యు టాంగ్ లిన్ చైనీస్ తైపీ 89.40 మీటర్లు దూకి స్వర్ణం సాధిస్తే 24 ఏళ్ల మురళి 8.37 మీటర్లు దూకి రెండోస్థానంలోనిలిచాడు. ప్యారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలంటే 8.27 మీటర్లు జంప్‌చేయాలి. దాన్ని మురళి దాటేయడంతో ఆతనికి ఒలింపిక్స్ బెర్త్ ఖరారయింది. ఇక 4-400 మిక్స్‌డ్ రిలేలో రాజేశ్ ఐశ్వర్య, జాకోబ్, వెంకటేశన్‌తోకూడిన భారత బృందం అద్భుత ప్రదర్శనచేసింది. ఈరేసును కేవలం మూడు నిమిషాల 14.70 సెకన్లలోపూర్తిచేసి ఈ బృందం స్వర్ణం సాధించింది. అలాగే పురుషుల హైజంప్‌లో సర్వేష్ అనిల్ రజతంతో ఆకట్టుకున్నాడు. హెప్టాథ్లాన్‌లో స్వప్న బర్మన్ రజతం సాధించింది. పురుషుల 400 మీటర్ల హర్డిల్స్‌లో మూడోస్థానంలోనిలిచిన సంతోష్ కాంస్యపతకం సాధించాడు. 100 మీటర్ల హర్డిల్స్‌లో తెలుగు అథ్లెట్ యర్రా జిజ్యోతి స్వర్ణం సాధించింది. అదేజోరులో 200 మీటర్ల రేసులోకూడా ఫైనల్స్ చేరింది.

## పాక్‌జట్టుకు భారత్‌ముస్లింలు సైతం మద్దతు

### మాజీ క్రికెటర్ నవీద్ ఉల్ హసన్

**కరాచి:** భారత్ వేదికగాజరిగే వన్డే వరల్డ్‌కప్‌లో దాయాదులమధ్యపోరుపై ఉత్కంఠ పెరుగుతోంది. ఎవరు సత్తా చూపిస్తారు ఎవరు గెలుస్తారన్న అంచనాలు ఇప్పటికే బెట్టింగ్‌లోకి మారాయి. వన్డే వరల్డ్‌కప్‌లో ఇప్పటివరకూ భారత్ పాక్‌లు ఏడుసార్లు పోటీపడి అన్నింటా మెన్‌ఇన్‌బ్లూ విజయం సాధించింది. ఈసారి కూడా అదేరికార్డుకోసం చూస్తోంది. అక్టోబరు 15న అహ్మదాబాద్ మోదీ స్టేడియంలోజరిగే మ్యాచ్‌లో రసవత్తర పోటీ ఉంటుంది. అయితే ఈసందర్భంగా మాజీ క్రికెటర్‌రాణా నవీద్ ఉల్ హసన్ మాట్లాడుతూ భారత్‌లో మ్యాచ్‌జరిగితే అక్కడి ముస్లింలు మాకే మద్దతిస్తారని వ్యాఖ్యలుచేసాడు.

ఇండియాలో మ్యాచ్‌జరిగితే కచ్చితంగా టీమిండియానే ఫేవరేట్ అవుతుందనడంలో సందేహంలతేదు. అయితే పాకిస్థాన్ జట్టుకూడా బలంగా ఉంది. టీమిండియాకి అక్కడప్రేక్షకుల సపోర్టు ఉండొచ్చు కానీ భారత్‌లోని ముస్లింలు మొత్తం తమ జట్టుకే మద్దతిస్తారని అనానడు. భారతముస్లింలు పాకిస్థాన్‌కు గతంలో కూడా చాలాసార్లు మద్దతిచ్చారు. నేను అక్కడ రెండు సిరీస్‌లు ఆడాను. హైదరాబాద్, అహ్మదాబాద్‌లో చాలామంది ముస్లింలు పాకిస్థాన్‌కు మద్దతిస్తారని 45 ఏళ్ల నవీద్ ఉల్ హసన్ అనడం వివాదాస్పదం అయింది. ఏడేళ్లపాటు పాక్‌జట్టులో ఉన్న హసన్ టీమిండియాతో 18 మ్యాచ్‌లు ఆడాడు.

## బంగ్లాచేతిలో భారత్ ఉమన్ ధమాల్

### తొలిమ్యాచ్‌లో 40 పరుగుల తేడాతో బంగ్లా గెలుపు




**మీర్పూర్:** టి20 సిరీస్ గెలిచి జోరుమీదున్న టీమిండియా మహిళా జట్టుకు షాక్ తగిలింది. మూడు వన్డేల సిరీస్‌లో బంగ్లాదేశ్ చేతిలో తొలి ఓటమి ఎదురయింది. ఢాకా వేదికగాజరిగిన మొదటి వన్డేలో భారత్‌పై బంగ్లాదేశ్ 40 పరుగుల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా 44 ఓవర్లకు కుదించిన మ్యాచ్ డక్‌వర్త్ లూయిస్ పద్దతిలో జరిగింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లాదేశ్ 152 పరుగులకు ఆలౌట్ అయింద. ఇకెప్టెన్‌నిగర్ సుల్తానా 39, ఫర్గానా హక్ 27 పరుగులతో పర్వాలేదనిపించారు. భారత బౌఐలర్లు అమన్‌జోత్‌కౌర్‌నాలుగు, దేవికా వైద్య రెండు దీప్తిశర్మ ఒక వికెట్‌తీసారు.

153 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన టీమిండియాకు ఆదిలోనే దెబ్బతగిలింది. ఓపెనర్ స్మృతి మంధాన 11 పరుగులతో వేగంగా ఆడతామనియత్నించి పెవియన్‌కు పోయింది. కెప్టెన్ హర్మన్ ఐదు పరుగులకే విఫలం అయింది. ఇక దీప్తిశర్మ 20 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. చివరికి భారత్ 35.5 ఓవర్లలోనే 113 పరుగులకే ఆలౌట్ అయింది. బంగ్లా బౌలర్ మరుపా అక్తర్ 4/29, రెబయాఖన్ 3/30తో వికెట్లు తీసారు. భారత్ పతనానికి కీలకంగా పనిచేసారు. నహీదా అక్తర్, సుల్తానాలు చెరో వికెట్‌తీసారు. దీనితో మూడు వన్డేల సిరీస్‌లో బంగ్లా 1-0 ఆధిక్యంలోకి దూసుకువెళ్లింది. రెండో వన్డే మ్యాచ్ జులై 19న ఢాకా వేదికగాజరుగుతున్నది.

## నువ్వు హ్యాపీనా నాన్నా!

### సెంచరీ తర్వాత తండ్రికి యశస్విజైస్వాల్ ఫోన్

**రోసేరు(డొమినికా):** వెస్టిండీస్ తొలిటెస్టులో సెంచరీచేసి ఆతర్వాత కూడా అరంగేట్రంలోనే 171 పరుగులతో ఆకట్టుకున్న యువ బ్యాటర్ యశస్విజైస్వాల్ జట్టు విజయంలో కీలకంగా నిలిచాడు. నిరుపేద కుటుంబంనుంచి వచ్చిన జైస్వాల్ ఈ ఘనతసాధిస్తే ఆ కుటుంబం ఎంత సంతోషిస్తుంటేప్రత్యేకించి చెప్పనవసరంలేదు.



టెస్టు అరంగేట్రంలో సెంచరీచేసిన 17వ భారత్‌క్రికెటర్‌గా నిలిచాడు. ఆతడి తండ్రి భూపేంద్ర స్పందిస్తూ ఉద్వేగభరితం అయ్యాడు. సెంచరీచేసిన ఉదయమే తనకు కాల్‌చేసాడని, ఇద్దరం కూడా ఏం మాట్లాడలేక కన్నీటిపర్యంతం అయ్యామని అన్నాడు. విండీస్‌లో మ్యాచ్‌ముగిసే సమయానికి భారత్‌లో టైమ్ తెల్లవారు ఝామున 2.30 గంటలు అవుతుంది. సెంచరీరోజున నాకు ఫోన్‌చేసాడు. కనీళ్లు ఆగేలుద. నేనుకూడా ఏడ్చేసాను చాలాసేపు జైస్వాల్ ఏమీ మాట్లాడలేకపోయాడు. చివరకు నువ్వు హ్యాపీనా నాన్నా అని అడిగాడని భూపేంద్ర చెప్పాడు. ఐపిఎల్‌తో గుర్తింపు తెచ్చుకున్న జైస్వాల్ ఈ ఏడాది సూపర్‌ఫామ్‌తో టీమిండియాలోకి దూసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డుకూడా అందుకున్నాడు.



## మళ్లీ వస్తా.. వింబుల్డన్ సాధిస్తా

### కన్నీటితో గ్రీట్‌చేసిన రన్నరప్ జ్యాబెర్

**వింబుల్డన్:** టెన్నిస్‌క్రీడలో వింబుల్డన్ చరిత్రలో 60 ఏళ్ల తర్వాత ఛాంపియన్‌గా నిలుసూనంత అన్‌సీడెడ్ ప్లేయర్ 24 ఏళ్ల మార్కెటా వొండ్రుసోవా సరికొత్త రికార్డుసాధించింది. రన్నరప్‌గా నిలిచిన ట్యూనీషియా టెన్నిస్‌స్టార్ జ్యాబెర్ గత ఏడాదికూడా రెండోస్థానంలోనే నిలిచింది. తీవ్ర నిరాశచెందిన జాబెర్ మ్యాచ్ తర్వాత కోర్టులోనే తీవ్రంగా విలపించింది. గత ఏడాది వింబుల్డన్ ఫైనల్స్, తర్వాత జరిగిన యుఎస్ ఓపెన్ ఫైనల్‌లో జాబెర్ పరాజయం పాలయింది. ఈసారి వింబుల్డన్ సింగిల్స్‌టైటిల్‌ను సాధించాలన్న జ్యాబెర్ కల కలగానే మిగిలిపోవడంతో ఆమె కన్నీరుమున్నీరయింది. మ్యాచ్ తర్వాత ఆమె మాట్లాడుతూ ఎప్పటికైనా వింబుల్డన్ టైటిల్ సాధిస్తా. మరింత ఆత్మవిశ్వాసంతో మరోసారి వస్తా. ఎట్టిపరిస్థితుల్లోను వెనుకంజవేయనని మీకు వాగ్దానంచేస్తున్నా అంటూ కళ్లల్లోనుంచి వస్తున్న కన్నీటిని తుడుచుకుంటూ చెప్పింది. ఛాంపియన్‌గా నిలిచిన వొండ్రుసోవాకు అభినందనలు తెలిపింది. టైటిల్‌కు చేరువగా వచ్చిన జ్యాబెర్‌కు ప్రేక్షకులు అండగా నిలిచారు. ఫైనల్‌లో జాబెర్ చూపించిన పోరాటానికి ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు. దీనితో జ్యాబెర్ మరింతగా ఉద్వేగానికి లోనయింది.

## పాక్ శ్రీలంకసిరీస్‌లో చెలరేగిన ఏంజెల్లో మాథ్యూస్

**కొలంబో:** గాలే వేదికగా ఆదివారం ప్రారంభం అయిన శ్రీలంక పాకిస్థాన్ సిరీస్‌లో ఏంజెల్లో మాథ్యూస్, ధనంజయ డిసిల్వలు రికార్డుసాధించారు. 2మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కోసం శ్రీలంకలో పర్యటిస్తున్న పాకిస్థాన్ గాలే వేదికగా జరిగిన తొలిటెస్టులో ఒక మోస్తరుప్రదర్శన చేసింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక తొలిరోజు ఆటముగిసేసమయానికి ఆరువికెట్ల నష్టానికి 242 పరుగులుచేసింది. వెటరన్ ఆల్‌రౌండర్ ఏంజెల్లో మాథ్యూస్ 64, ధనంజయ డిసిల్వ 94 పరుగులుచేసి నాటౌట్ అర్ధశతకాలతో రాణించారు. లంక ఇన్నింగ్స్‌లో నిషాన్ మధుష్క నాలుగు, కుశాల్ మెండిస్ 12, దినేశ్ చండీమాల్ ఒకే ఒక్కపరుగుతో విఫలం అయ్యారు. దిముత్ కరుణరత్నే 29, సధీర సమరవిక్రమ 36, ఓమోస్తరు స్కోర్లుచేసారు. పాక్ బౌఐలర్లలో షాహీన్ ఆఫ్రిది మూడు వికెట్లు




తీయగా నసీంషా అగ్రార్ అహ్మద్, అఘా సల్మాన్ తలో వికెట్‌తీసారు. వర్షం కారణంగా తొలిరోజు కేవలం 65.4 ఓవర్ల ఆటమాత్రమే సాధ్యం అయింది. తొలిరోజు ఆటలో మూడు వికెట్లు తీసిన షాహీన్ ఆఫ్రిది టెస్టుల్లో 100 వికెట్ల క్లబ్‌లో చేరాడు. 23 ఏళ్ల ఆఫ్రిది 26 టెస్టుల్లో 102 వికెట్లుతీసాడు. ఇక లంక ఆల్‌రైండర్ ఏంజెల్లో మాథ్యూస్ దిగ్గజ క్రికెటర్ల జాబితాలోచేరాడు. పాక్ శ్రీలంకమధ్య టెస్టుల్లో అత్యధిక పరుగులుచేసిన ఐదో ఆటగాడిగానిలిచాడు. కుమార సంగక్కర 2911, యూనిస్‌ఖాన్ 2286, జయవర్ధనే 1687, ఇంజమామ్ ఉల్‌హక్ 1559 వరుసగా నాలుగుస్థానాల్లో ఉన్నాడు. వీరి తర్వాత మాథ్యూస్ 1522పరుగులతో ఐదోస్థానంలోనిలిచాడు.

# ఉత్కర్ష్ బ్యాంకు ఐపిఒకు భారీ డిమాండ్..

**ముంబై, జులై 16:** ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) భారీగా డిమాండ్ వచ్చింది. చివరి రోజు భారీ సంఖ్యలో ఐపిఒకు దరఖాస్తు చేసుకున్నారు. ఉత్కర్ష్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 101.91 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఉత్కర్ష్ ఎస్‌ఎఫ్‌బి ఈ సంవత్సరం 100 రెట్ల




కంటే ఎక్కువ సబ్‌స్క్రిప్షన్‌ను పొందిన రెండో ఐపిఒగా నిలిచింది. దీనికి ముందు ఐడియా ఫోర్జ్ టెక్నాలజీ గత నెలలో 106.06 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. తదనంతరం ఈ స్టాక్ 94శాతం ప్రీమియంలో లిస్ట్ అయింది. గ్రే మార్కెట్లో ఉత్కర్ష్ ఎస్‌ఎఫ్‌బి షేర్లు దాని ఇష్యూ ధర రూ.25 ప్రీమియంతో ట్రేడవుతోంది. ఈ స్టాక్ జులై 24న లిస్ట్ అయ్యే అవకాశం ఉంది. 12,05,43,477 షేర్ల ఇష్యూ పరిమాణంతో పోలిస్తే ఉత్కర్ష్ ఎస్‌ఎఫ్‌బి 12,28,46,22,600 బిడ్‌లను అందుకుంది. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల 124.85 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ (ఎన్‌ఐఐలు) 81.64 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం రిజర్వ్ చేసిన వాటా 72.10 రెట్లు బుక్ అయింది. ఉద్యోగులకు రిజర్వ్ చేసిన వాటా 16.58 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది.

అరిహంత్ కేపిటల్ మార్కెట్స్ 'లాంగ్ టర్మ్ కోసం సబ్‌స్క్రైబ్' రేటింగ్‌ను కేటాయించింది. కంపెనీ 2023లో అసాధారణమైన పనితీరును ప్రదర్శించింది. 'ఈ ఇష్యూ 1.12 రెట్లు అందుబాటులో ఉంది. దీర్ఘకాలిక దృక్పథంతో పాటు ఆరోగ్య కరమైన లిస్టింగ్ లాభాలతో ఇష్యూకి 'సభ్యత్వం వహించాలని' మేము ఇన్వెస్టర్లను సిఫార్సు చేస్తున్నాము. ఆశావాద మార్కెట్ సెంటిమెంట్‌లతో, పెట్టుబడిదారులు 25 శాతం కంటే ఎక్కువ లిస్టింగ్ లాభాలను పొందినట్లయితే, పేర్కొన్న రోజు లాభాలను బుక్ చేసుకోవాలని మేము సిఫార్సు చేస్తున్నామన్నారు.

## సెన్‌కో గోల్డ్ లిస్టింగ్ ఇన్వెస్టర్లకు బూస్ట్

**ముంబై, జులై 16:** ఇటీవల స్టాక్ మార్కెట్లోకి అడుగుపెడుతున్న అనేక ఐపిఒలు దుమ్ము రేపుతున్నాయి. ఇన్వెస్టర్లకు తొలిరోజు నుంచే ఊహించని లాభాలను అందిస్తున్నాయి. శుక్రవారం మార్కెట్లో లిస్ట్ అయిన సెన్‌కో గోల్డ్ లిమిటెడ్ కంపెనీ షేర్లు సంచలనాలు సృష్టిస్తున్నాయి. బిఎస్‌ఇలో కంపెనీ షేర్లు ఏకంగా 35.96 శాతం ప్రీమియంతో అంటే రూ.41 వద్ద జరిగింది. ఐపిఒలో షేర్లు ఎలాట్ అయిన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.114 లాభం వచ్చింది. దీనికి ముందు మార్కెట్లోకి వచ్చిన ఐడియా ఫోర్జ్, సైయంట్ కంపెనీల ఐపిఒలు కూడా ఇన్వెస్టర్లకు మంచి లాభాలను తెచ్చిపెట్టాయి. సెన్‌కో గోల్డ్ ఐపిఒ 41.96 శాతం ప్రీమియంతో ట్రేడయింది. ఈ ఐపిఒ జులై 4న ప్రారంభమైంది. పెట్టుబడిదారులకు జులై 6, 2023 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంది. సెన్‌కో గోల్డ్ ఐపిఒ ధరను ఒక్కో షేరుకు రూ.301 నుంచి రూ.317గా కంపెనీ నిర్ణయించింది. సెన్‌కో గోల్డ్ ఐపిఒ లాట్ పరిమాణం 47 షేర్లుగా ఉంది. అందువల్ల ఒక లాట్ షేర్ల కోసం అప్లై చేయడానికి రిటైల్ ఇన్వెస్టర్లు రూ.14,899 ఇన్వెస్ట్ చేశారు. సెన్‌కోగోల్డ్ ఐపిఒకు ప్రారంభ రోజు ఇన్వెస్టర్ల నుంచి పెద్దగా స్పందన రాలేదు. అయితే మరుసటి రోజు కొనుగోలు చేసేందుకు డిమాండ్ భారీగా కనిపించింది. ప్రారంభ రెండు రోజుల్లో సబ్‌స్క్రిప్షన్ వరుసగా 0.75రెట్లు, 2.85 రెట్లుగా నమోదైంది. ముఖ్యంగా సెన్‌కో గోల్డ్ ఐపిఒ చివరి రోజున 77.25 రెట్లు సబ్ స్క్రైబ్ చేయబడింది.




## విప్రో టెక్కీల జీతాల పెంపు వాయిదా

**ముంబై, జులై 16:** దేశంలోని టాప్ ఐటి కంపెనీ లు వరుసగా తమ తొలి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేస్తున్నాయి. ఈ క్రమంలో ఉద్యోగులు కంపెనీ ప్రకటించే హైక్స్ గురించి ఎదురుచూస్తున్నారు. అయితే కంపెనీ తీసుకున్న తాజా నిర్ణయం టెక్కీలను నిరాశకు గురి చేస్తోంది. విప్రో తన ఉద్యోగుల జీతాల పెంపు నిర్ణయాన్ని 3వ త్రైమాసికానికి వాయిదా వేసినట్లు ప్రకటించింది. అంటే గతేడాది సెప్టెంబర్‌లో ఇచ్చిన జీతాల పెంపును ఈ యేడాది అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. విప్రో ఇప్పటికే సెప్టెంబర్‌లో డెలివరీని ఆలస్యం చేసింది. కానీ ఇప్పుడు దానిని డిసెంబర్ త్రైమాసికానికి వాయిదా వేసింది. విప్రో మేనేజ్‌మెంట్ తన లాభాల మార్జిన్ స్థాయిలను మెరుగు పరచడానికి, ఉద్యోగుల జీతాల ఖర్చులను తగ్గించడానికి ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదటి త్రైమాసికానికి ఉద్యోగులకు వారి వేరియబుల్ వేతనంలో 80శాతం పొందుతారని సీనియర్ హెచ్‌ఆర్ హెడ్ వెల్లడించారు. ఇది వివిధ టీమ్స్‌కి మారుతుంటుందని తెలుస్తోంది. విప్రో మొత్తం ఉద్యోగుల సంఖ్య మార్చి త్రైమాసికంతో పోలిస్తే జూన్ త్రైమాసికంలో దాదాపు 8,812 మందిని జోడించింది. దీంతో మొత్తం కంపెనీ ఉద్యోగుల సంఖ్య 2,49,758కి చేరుకుంది. త్రైమాసిక కాలంలో విప్రో అట్రిషన్ రేటు 19.4 శాతం నుంచి 17.3 శాతానికి తగ్గింది. మార్కెట్లోకి ఇతర టెక్ దిగ్గజాలైన హెచ్‌సి ఎల్, ఇన్ఫోసిస్ కూడా జీతం పెంపు, వేరియబుల్ పే అమౌంట్ పై కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. జులై మొదటి వారంలో జీతాల పెంపుదల గురించి ఇన్ఫోసిస్ ఇంకా ప్రకటించలేదు.




## స్విగ్గీ చేతికి లింక్ లాజిస్టిక్స్..

**ముంబై, జులై 16:** ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థగా ఉన్న స్విగ్గీ, తాజాగా మరో రిటైల్ లాజిస్టిక్స్ కంపెనీని కూడా కొనుగోలు చేసింది. దేశంలోని భారీ రిటైల్ మార్కెట్లోకి ఫుడ్ అగ్రిగేటర్ స్విగ్గీ ప్రవేశించనుంది. ఇందుకోసం రిటైల్ లాజిస్టిక్స్ కంపెనీ లింక్ లాజిస్టిక్స్ లిమిటెడ్‌ను కైవసం చేసుకుంది. అయితే ఎంత మొత్తానికి కొనుగోలుచేసిందో మాత్రం వెల్లడించ లేదు. సహ వ్యవస్థాపకులు, సిఇఒ శేఖర్ భేండే నేతృత్వంలోని లింక్ స్వతంత్ర కంపెనీగానే కొనసాగుతుందని స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది. బ్రాండ్-ఫస్ట్, టెక్-లీడ్ ఆపరేటింగ్ మోడల్‌తో రిటైల్ లాజిస్టిక్స్ విభాగంలో లింక్ ప్రత్యేక స్థానం సాధించింది. పలు ఎఫ్‌ఎంసిజి బ్రాండ్‌లతో విజయ వంతంగా దూసుకుపోతోంది' అని సిగ్గీ సిఇఒ శ్రీహర్ష మెజెటీ వెల్లడించారు. సప్లైచైన్, లాజిస్టిక్స్‌లో మా అనుభవంతో లింక్ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తద్వారా రిటైల్ కస్టమర్లు కూడా మెరుగైన సేవలు అందుకునే అవకాశం లభిస్తుందన్నారు.




## వాణిజ్యం

## క్షీణించిన ముడి చమురు ధరలు

**ముంబై, జులై 16:** అంతర్జాతీయ మార్కెట్లో శనివారం ముడి చమురు ధరలు కొంతమేరకు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడాయిల్, డబ్ల్యుటిఐ క్రూడాయిల్ రెండూ రెడ్ మార్క్‌లో ట్రేడవుతున్నాయి. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 1.91 శాతం భారీ క్షీణతతో 75.42 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అదే సమయంలో బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 1.83 శాతం క్షీణతతో 79.87 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. కొన్ని నగరాల్లో మాత్రమే ధరల్లో మార్పులున్నాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో పెట్రో డీజిల్ ధరలు తెలుసుకుందాం. చెన్నైలో పెట్రోల్ డీజిల్ ధర తగ్గింపు కనిపిస్తోంది. శనివారం పెట్రోల్‌పై 11 పైసలు, డీజిల్‌పై 9 పైసలు మేర తగ్గింది. పెట్రోల్ రూ.102.63, డీజిల్ ధర రూ.94.24చొప్పున లభిస్తున్నాయి. ఇది కాకుండా, దేశ రాజధాని ధరల్లో ఎలాంటి మార్పులు లేవు. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా నమోదయ్యాయి. ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.106.31, డీజిల్ ధర రూ.94.27గా ఉంది. కోల్‌కతాలో కూడా ఇంధన ధరలు స్థిరంగా ఉన్నాయి. ఇక్కడ పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76గా ఉన్నాయి. ఇక హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82గా ఉంది.




## 22% క్షీణించిన భారత్ ఎగుమతులు!

**న్యూఢిల్లీ, జులై 16:** ఈ యేడాది జూన్ నెలకు సంబంధించి భారత్ సరుకుల ఎగుమతులు 22శాతం పడిపోయి రూ.2.71 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇది వరుసగా ఐదో నెలలో క్షీణత కావడం విశేషం. అలాగే దిగుమతులు 17.48శాతం తగ్గి రూ.4.36 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణాంకాలను విడుదల చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, సమీక్షించిన నెలలో సరుకుల వాణిజ్య లోటు స్వల్పంగా తగ్గి రూ.1.81 లక్షల కోట్ల నుంచి రూ.1.65 లక్షల కోట్లకు తగ్గింది. అంతకుముందు నెలలో సరుకుల ఎగుమతులు రూ.2.87 లక్షల కోట్లుగానూ, దిగుమతులు 4.69 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ప్రధాన మార్కెట్లలో డిమాండ్ మందగించడం, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో అధిక ద్రవ్యోల్బణం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల దేశ ఎగుమతులపై ప్రభావం కనబడిందని వాణిజ్య కార్యదర్శి తెలిపారు. ఇక గత నెలలో సేవల ఎగుమతులు రూ.2.22 లక్షల కోట్లు, దిగుమతులు 1.30లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయని గణాంకాలు పేర్కొన్నాయి.




## 39% పెరిగిన వంటనూనె దిగుమతులు!

**న్యూఢిల్లీ, జులై 16:** ఆర్థిక డిమాండ్ కారణంగా భారత వంటనూనెల దిగుమతి జూన్‌లో 39.31 శాతం పెరిగి 13.11 లక్షల టన్నులకు చేరుకుందని పరిశ్రమ సమాఖ్య సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోయేసియేషన్ (ఎస్‌ఇఎ) వెల్లడించింది. గతేడాది జూన్‌లో 9.41 లక్షల టన్నుల వంటనూనె దిగుమతులు జరిగాయి. దేశవ్యాప్తంగా వంటనూనె ధరలు గణనీయంగా తగ్గడంతో గిరాకీ తిరిగి పెరిగిందని, స్థానికంగా మెరుగైన లభ్యత ఉన్నప్పటికీ దిగుమతులు పెరిగాయని ఎస్‌ఇఎ తెలిపింది. సమీక్షించిన నెలలో ముడి పామాయిల్ దిగుమతులు 3.48 లక్షల టన్నుల నుంచి 4.66 లక్షల టన్నులకు చేరుకుంది. పామాయిల్‌లో ఆర్‌బిడి పామోలిన్ దిగుమతులు 85 వేల టన్నుల నుంచి 2.17 లక్షల టన్నులకు పెరిగాయి. అయితే పొద్దుతిరుగుడు నూనె దిగుమతులు 2.95 లక్షల టన్నుల నుంచి 1.90 లక్షల టన్నులకు తగ్గాయి. ఇక ఇండోనేషియా నుంచి పామాయిల్ దిగుమతులు 4.76 లక్షల టన్నులు పెరిగాయని, మలేషియా వాటా 1.54 లక్షల టన్నులుగా ఉందని ఎస్‌ఇఎ పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14